ఈనాడు
వికారాబాద్

ఆదివారం 31 డిసెంబరు 2017 — 16 పేజీలు



వివరాలు సమర్పిస్తున్న వృద్ధులు

- పురపాలక సంఘాల్లో పింఛన్ల సర్వే
- వివరాలు సమర్పించని కొందరు లబ్ధిదారులు
- పరిశీలనకు ఇంటింటికీ వెళ్లనున్న బృందం

వారేరి.. రారేమీ!

ఈనాడు డిజిటల్, వికారాబాద్

హైదరాబాద్ నగరంలో పింఛన్ల గోల్‌మాల్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యే వారిలో ఎంత మంది అర్హులు. ఆసరా సొమ్మును ఎవరైనా దుర్వినియోగం చేస్తున్నారా? అనే కోణంలో విచారణ చేపట్టింది. ఈ క్రమంలో జిల్లాలోని రెండు పురపాలక సంఘాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సర్వే చేపట్టింది. ఇందులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. అయితే వీటిని నిర్ధారించాల్సి ఉంది.

జిల్లాలో వికారాబాద్, తాండూరు పురపాలక సంఘాల పరిధిలో మొత్తం 10,154 మందికి చెందిన ఆసరా పింఛన్లను నేరుగా సంబంధిత లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నారు. ఇలా వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలో మొత్తం 3,764 మంది, తాండూరు పరిధిలో 6,390 మంది లబ్ధిదారులు ఉన్నారు. ఈ నెల 16 నుంచి ప్రారంభమైన పింఛనుదారుల వివరాల తనిఖీ కేంద్రాలకు ఇప్పటి వరకు తాండూరులో మొత్తం 5,305 మంది వివరాలు నమోదు చేసుకున్నారు. ఇందులో 445 మంది రెండు సార్లు తమ వివరాలను సమర్పించడంతో వీటిని తొలగించారు. మొత్తం 4,860 మంది లబ్ధిదారుల వివరాలు సేకరించగలిగారు. అంటే సుమారుగా 76 శాతం మంది. ఇవి పోను మిగిలిన 1,530 మంది పింఛనుదారుల నుంచి ఎటువంటి సమాచారం అందలేదని తేల్చారు. ఇక వికారాబాద్ పురపాలక సంఘంలో మొత్తం 3,764 మంది పింఛను పొందుతుండగా 2,942 మంది తమ వివరాలు నమోదు చేసుకోగా అందులో 440 మంది రెండు సార్లు తమ వివరాలు నమోదు చేశారు. వీటిని తొలగించగా, మొత్తం 2,562 మంది లబ్ధిదారులు తమ పింఛన్లను ధ్రువీకరించుకున్నారు. అంటే 66 శాతం పరిశీలన పూర్తయినట్లుగా తేల్చారు. ఇందుకోసం ప్రత్యేకంగా వికారాబాద్‌లో 8 బృందాలు, తాండూరులో మరో 8 బృందాలను ఏర్పాటు చేశారు. వీరి సమక్షంలో లబ్ధిదారులు

..మిగతా 7లో

బోగస్ అని గుర్తిస్తే తొలగిస్తాం

– జాన్సన్, డీఆర్‌డీఓ

బ్యాంకు ఖాతాల్లో పింఛను జమ అవుతున్న వారి వివరాల సేకరణ కార్యక్రమం పూర్తయ్యింది. ఇప్పటికీ వివరాలు అందని వారున్నారు. ఏదైనా పరిస్థితుల వల్ల రాలేని వారు ఉండొచ్చు. అటువంటి వారికి నష్టం కలగరాదని ఇంటింటికి సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంలో వారి వివరాలు అందిస్తే సరిపోతుంది. లేదా బోగస్ అని గుర్తిస్తే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పింఛను లబ్ధిదారుల జాబితా నుంచి తొలగిస్తాం.

ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితేనే ప్రగతి



కుట్టుశిక్షణ పూర్తి చేసుకున్న మహిళకు ధ్రువీకరణ పత్రాన్ని అందిస్తున్న జిల్లా పోలీసు అధికారిణి అన్నపూర్ణ

పరిగి, న్యూస్‌టుడే: మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితేనే ప్రగతి సాధ్యమని జిల్లా పోలీసు అధికారిణి అన్నపూర్ణ అన్నారు. పట్టణంలోని సాయి ధ్యాన మందిరంలో గత 45 రోజులుగా బైరెడ్ సౌజన్యంతో స్థానిక సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన కుట్టు శిక్షణ ముగింపు సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని అభ్యర్థులకు ధ్రువ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంటికి దీపం ఇల్లాలని కుటుంబం బాగుపడితే మండలం, జిల్లా, రాష్ట్రం, దేశం బాగుపడుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరికీ ఒక వ్యాపకం ఉంటే అందరూ చెడుకు దూరంగా ఉంటారని పేర్కొన్నారు. 154 మంది విద్యార్థులకు దుస్తులు కుట్టేందుకు అవకాశం కల్పిస్తామని దీనిని సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు సూచించారు. ఒక జతకు రూ.250 అందజేస్తామని అవకాశాలను

..మిగతా 7లో

పుస్తక పఠనం.. సాంకేతిక వినియోగం!



- గిరిజన పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు
- జిల్లాలో 3,500 మంది విద్యార్థులకు లబ్ధి

న్యూస్‌టుడే, వికారాబాద్ కలెక్టరేట్


విద్యతోనే అభివృద్ధి సాధ్యమని భావించిన తల్లిదండ్రులు తమ పిల్లలను గిరిజన పాఠశాలల్లో చదివించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీనికి అనుగుణంగా వసతి గృహాలు, పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించేందుకు ఆ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. దీంతో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందనుంది. తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చేయాలని, వారికి కావాల్సిన వసతులను కల్పించేందుకు కార్యాచరణ చేపట్టారు. జిల్లాలో వసతి గృహాలు, కళాశాలలు, పాఠశాలలు మొత్తం 13 ఉన్నాయి. ఇందులో 3,500 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. గిరిజన విద్యార్థులకు అవసరమైన దుప్పట్లు, కార్పెట్లు, మంచాలు, పరుపులు అందించారు. దీంతో పాటు విద్యలో రాణించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు.

గ్రంథాలయం ఏర్పాటు

గిరిజన పాఠశాల్లో చదివే విద్యార్థులకు గ్రంథాలయం చూసే అవకాశం ఉండదు. వారంతా వసతి గృహాల్లో ఉంటూ చదువు పూర్తి చేస్తారు. దీంతో ఇతర పుస్తకాలను చదివేందుకు అవకాశం లభించదు. ఇలాంటి సమస్యను పరిష్కరించేందుకు ఎస్టీ సంక్షేమ అభివృద్ధి శాఖ విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు,

..మిగతా 7లో

పంచాయతీరాజ్ చట్టంలో సమూల మార్పుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంతో పాటు నిర్ణీత వ్యవధిలోగా నిర్వహించడం, ఎన్నికల్లో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేసే చట్టానికి మరింత పదను పెట్టనుంది. ముఖ్యంగా ధన ప్రవాహానికి కళ్లెం పడితే పరిస్థితులు చాలా వరకు చక్కబడతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.



ఎన్నికల వ్యయం పారదర్శకం..!

ఖర్చుపై పరిశీలనతో అక్రమాలకు కళ్లెం

న్యూస్‌టుడే, పరిగి, వికారాబాద్ టౌన్

గ్రామస్థాయిలో జరిగే ఎన్నికలకు విపరీతమైన పోటీ ఉంటుంది. అంతేగాకుండా ఎక్కువగా వ్యక్తి వ్యక్తిత్వానికే ఎక్కువ ఓట్లు పడతాయి. రాజకీయాల్లో రాణించేందుకు సర్పంచి పదవి ఓ పునాదిగా నిలుస్తుంది. దీంతో ఎంత ఖర్చైనా సరేనంటూ అనేక మంది పోటీ పడుతుంటారు. దీంతో గెలుపు ఓటములు వాటిని ప్రభావితం చేయడంతో ఫలితాలు తారుమారవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో సజావుగా సాగేందుకు చట్టంలో తీసుకువస్తున్న కొత్త విధానాలు ఎంతో ఉపకరిస్తాయన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఇప్పటి వరకు అభ్యర్థులు ఎంత ఖర్చు చేసినా ప్రత్యర్థి చూసే అవకాశం లేకుండా పోయింది. దీంతో రూ.లక్షలకు లక్షలు ఖర్చు చేసి నామమాత్రపు లెక్కలతో సరిపుచ్చేవారు. దీంతో ఇరువురు అభ్యర్థులు అలాగే చేసేవారు. ఇకపై ఖర్చు చెప్పకుంటే పదవి నుంచి తొలగించే చట్టం రాబోతోంది. వచ్చే ఏడాది ఆగస్టులో నిర్వహించే పంచాయతీ ఎన్నికల నుంచి అమలుకు తెలంగాణ ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తుండటంతో ప్రజాస్వామ్య వాదులు హర్షిస్తున్నారు. అధికారుల కంటే ప్రత్యర్థులు ఖర్చును ఇట్టే పసిగట్టనుండటంతో ఖర్చులకు అడ్డుకట్ట పడనుందని ఆశిస్తున్నారు. ఫలితాలు ప్రకటించిన 45రోజుల్లోగా ఎన్నికల వ్యయంపై పూర్తి వివరాలు సమర్పించని విజేతలు కుర్చీ దిగిపోవలసిందేననే నిబంధనను అమల్లోకి తేబోతోంది.



ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళలు (పాతచిత్రం)

మార్పు మంచిదే

ఎన్నికల నిర్వహణలో సర్కారు తీసుకుంటున్న నిర్ణయాలపై ఆనందం వ్యక్తమవుతోంది. వికారాబాద్ జిల్లాలోని తాండూరు, పరిగి, కొడంగల్, వికారాబాద్ నియోజకవర్గాల పరిధిలో 369 పంచాయతీలు ఉన్నాయి. వీటన్నింటికీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం ఇప్పటి నుంచే ఆశావహుల సంఖ్య పెరుగుతోంది. ఎన్నికల సంఘం తీసుకునే చర్యలు కొందరికి గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డ చందంగా మారుతోంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కసరత్తులపై సర్కారు దృష్టి సారించింది. ఎన్నికల్లో చోటు చేసుకుంటున్న మార్పులు మంచివేనని అంటున్నారు. ఇప్పటివరకు ఉన్న పంచాయతీలతో పాటు

..మిగతా 7లో

నిర్మించాలంటారు.. బిల్లుల మాట ఎత్తరు!

లక్ష్యం చేరని వ్యక్తిగత శౌచాలయాల నిర్మాణం

న్యూస్‌టుడే, దోమ

★ పరిగి డివిజన్‌లోని బొంపల్లికి చెందిన లక్ష్మి శౌచాలయం నిర్మించుకుని రెండేళ్లు అవుతుంది. ఇంకా రూ. 4600 బిల్లులు నేటికీ అందలేదు. ఇలా గ్రామంలో 5 మందికి బిల్లులు అందక కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. ఇటీవల నూతనంగా నిర్మించుకునేందుకు 30 మందిని గుర్తించారు. అందని బిల్లులతో అవస్థలు పడుతున్న లక్ష్మికి రాలేదు. ఇక మా పరిస్థితి ఏంటని నిర్మించుకునేందుకు వారు ముందుకు రావడంలేదు.

★ కొడంగల్ డివిజన్‌లోని ఏర్పుమళ్లకు చెందిన నర్సిములు మరుగుదొడ్డి నిర్మించుకుని ఏడాదవుతోంది. నేటికి ఒక్క రూపాయ కూడా రాలేదు. వడ్డీకి తెచ్చిన డబ్బులు చెలించలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఇలా ఈ ఒక్క గ్రామంలోనే 20 మందికి పైగా పూర్తి చేసుకున్న వారికి అందని బిల్లులతో ఇబ్బందులు పడుతున్నారు.

★ దోమ మండలం కొత్తపల్లిలో నిర్మించుకున్న వ్యక్తిగత శౌచాలయాలకు ఒక్క బిల్లుకూడా రాలేదని ఆ గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాకీ తెచ్చిన డబ్బులు చెల్లించలేక మాటపోతుందని వాపోతున్నారు. - వ్యక్తిగత శౌచాలయాల నిర్మాణాల విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులకు ఇవి చిన్న ఉదాహరణలు మాత్రమే. జిల్లాలో నెలకొన్న ఇలాంటి పరిస్థితులపై న్యూస్‌టుడే కథనం.

స్వచ్ఛభారత్ పేరుతో...

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శౌచాలయాలు నిర్మించుకుని పరిశుభ్రతకు కృషి చేయాలని అధికారులు ప్రచారం చేశారు. నిధుల కొరత లేదని నిర్మించుకున్నదే


కొత్తపల్లిలో పరిశీలిస్తున్న సర్పంచి, కార్యదర్శి ఇతరులు


పూర్తయిన శౌచాలయం


బిల్లు అందలేదని పత్రాలు చూపుతున్న లబ్ధిదారులు

తడవు బిల్లులు చెల్లిస్తామంటూ లబ్ధిదారులకు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో రూ. 12వేలు ఆర్థిక సహాయం అందించేందుకు దండిగా నిధులు విడుదల చేసిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని సహకరించాలని కోరారు. ఇందులో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం క్షేత్ర, సాంకేతిక సహాయకులకు నిర్మించుకునే బాధ్యతను ఇచ్చి లక్ష్యం పూర్తి చేయాలని సూచించారు. వారు ఇంటింటా అవగాహన కల్పించారు. నిర్మించుకునేందుకు ప్రోత్సహించారు. తీరా నిర్మించుకున్నాక బిల్లులు అందక లబ్ధిదారులతో నేరుగా మాట్లాడలేక క్షేత్ర సహాయకులు ముఖం చాటేస్తున్నారు. గడువులోగ నిర్మించుకోవాలని షరతు విధించడంతో ఇతరుల వద్ద అప్పు తెచ్చి నిర్మించాం. తీరా బిల్లులు అడిగితే ఉలుకు పలుకు లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందని బిల్లులతో తీసుకున్న బాకీ తిరిగి చెల్లించక మాటపోతుందని వాపోతున్నారు.

★ జిల్లా వ్యాప్తంగా 18 మండలాల్లోని 367 గ్రామ పంచాయతీల్లో 2780 మందికి పైగా రూ. 1.66 కోట్ల బిల్లులు అందాల్సి ఉంది. ఈ డబ్బులు అందితే కానీ నూతనంగా నిర్మించుకునేందుకు మిగతా వారు ముందుకు వచ్చే పరిస్థితి కనిపించడంలేదు.

లబ్ధిదారులను గుర్తిస్తున్నారు

శౌచాలయాలు నిర్మించుకోలేని వారు ఇంకెందరున్నారో క్షేత్రస్థాయిలో గుర్తించేందుకు జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది ఆయాగ్రామాల్లో బేస్‌లైన్ సర్వే చేసి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు.

★ 2017-18 సంవత్సరానికి గాను పరిగి డివిజన్‌లోని ఒక్కదాదాపూర్‌లోనే 800 మంది లబ్ధిదారులు ఉన్నట్లు సర్వేలో తేలింది.

★ ఈ లెక్కన జిల్లాలో 11220 మందికి పైగా శౌచాలయాలు నిర్మించుకునేందుకు అర్హులైన వారు ఉంటారని అంచనా వేస్తున్నారు. ఇంకా సర్వే పూర్తి అవుతే సమగ్ర వివరాలు తెలుస్తాయని అధికారులు తెలిపారు. వీరంతా శౌచాలయాలు తప్పని సరిగా నిర్మించుకోవాలని ప్రభుత్వం, అధికారులు సూచిస్తున్నారు. కానీ అందని సొమ్ముతో అవస్థలు ఎవరు పడతారని గ్రామీణ ప్రాంత పేదలు ముందుకు రావడం లేదు. ఆసక్తి ఉన్నా బిల్లులు అందకుంటే ఆర్థిక ఇబ్బందులు తప్పవని పేర్కొంటున్నారు.

ప్రభుత్వం నుంచి రావలసి ఉంది

– నర్సిములు, ఏపీఓ, దోమ

శౌచాలయాలకు సంబంధించిన బిల్లులు ప్రభుత్వం నుంచి రావలసి ఉంది. వచ్చిన వెంటనే చెల్లిస్తాం. లబ్ధిదారులకు అందాల్సిన బిల్లుల నివేదిక ఉన్నతాధికారులకు పంపించాం. త్వరలోనే వచ్చే అవకాశం ఉంది.

అక్కరకు రాదు.. ఇక్కట్లు తప్పవు!

ఆసరా పింఛను పంపిణీకి సాంకేతిక సమస్య..

న్యూస్‌టుడే, దౌల్తాబాద్: ఆసరా పింఛన్ల పంపిణీకి సాంకేతిక సమస్య ఏర్పడడంతో సర్వర్ తెరుచుకోక లబ్ధిదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సర్వర్ కనెక్షన్ కోసం పొలాల గట్లు, ఎత్తయిన ప్రదేశాలకు వెళ్లి పింఛను అందించే పరిస్థితి మండలంలో చోటు చేసుకుంది. ప్రతి నెలా పదో తేదీన ఆసరా పింఛన్‌లను తపాలా కార్యాలయాల్లో బయో మెట్రిక్ విధానం ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. వేలిముద్రలు సేకరించి వారి పేర్లపై పింఛన్లను అందిస్తున్నారు. దీంతో లబ్ధిదారుల చేతికే నేరుగా పింఛను అందడంతో అక్రమాలకు తావు లేకుండా పోయింది. కానీ ఈ ప్రాంతంలో అంతర్జాల సేవలు సక్రమంగా లేకపోవడతో బయోమెట్రిక్ యంత్రంలో వెబ్‌సైట్ తెరుచుకోక పోవడంతో సమస్యకు దారి తీసింది. డిసెంబర్ నెల ముగుస్తున్నా నేటికీ సగం మందికి కూడా పింఛను అందివ్వక పోవడంతో వారు నిత్యం తపాలా కార్యాలయాల ఎదుటే నిరీక్షిస్తున్నారు. శనివారం మండలంలోని ఈర్లపల్లి గ్రామానికి చెందిన తపాలా అధికారిణి గ్రామంలో అంతర్జాలం సేవలు నిలిచి పోయి సర్వర్ తెరుచుకోక పోవడంతో ఊరి చివరన ఎత్తయిన ప్రదేశానికి వచ్చి పొలాల గట్ల వద్ద కూర్చుని వృద్ధులకు, దివ్యాంగులకు పింఛను ఇవ్వడాన్ని న్యూస్‌టుడే పరిశీలించింది. విషయాన్ని ఆరాతీయగా గ్రామంలో 438 పింఛన్లకు గాను 8 రోజులుగా 205 మందికి అందించామన్నారు. ఇంకా రూ. 1.38 లక్షలు లబ్ధిదారులకు అందించాల్సి ఉందన్నారు. ఇలా నిత్యం పొలాల గట్ల వెంబడి వెళ్తున్నామని తమ వెంట వృద్ధులు, దివ్యాంగులు ఆయాస పడి వస్తున్నా సర్వర్ పనిచేయడం లేదన్నారు. నిత్యం 5 నుంచి 10 మందికి మాత్రమే ఇస్తున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మండలకేంద్రంలో 850 మంది లబ్ధిదారులకు 350 మందికి మాత్రమే అందించామన్నారు. ఈనెల 31 వరకు అందరికీ అందించి సమాచారాన్ని జిల్లా అధికారులకు ఇవ్వాల్సి ఉందన్నారు. ప్రజలేమో పింఛన్లు అందివ్వకుంటే తమపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి గ్రామాల్లో సౌకర్యాలను మెరుగు పర్చాలని పలువురు కోరుతున్నారు.


ఈర్లపల్లిలో పొలంగట్టు వద్ద వేలిముద్ర తీసుకుంటున్న సిబ్బంది..


పింఛను కోసం వేచి ఉన్న వృద్ధులు, దివ్యాంగులు

జిల్లా పీఈటీ నూతన కార్యవర్గం ఏర్పాటు

వికారాబాద్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాలల జిల్లా పీఈటీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షునిగా రాజిరెడ్డి, అధ్యక్షులుగా హనుమంతు, ఉపాధ్యక్షుడిగా వెంకట్, ప్రభాకర్‌లను ఎన్నుకున్నారు.

నలుగురు ఎస్‌ఐలు బదిలీ

తాండూరు, న్యూస్‌టుడే: జిల్లాలో నలుగురు ఎస్సైలను బదిలీ చేస్తూ రాష్ట్ర ఐజీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. తాండూరు సర్కిల్ కరణ్‌కోట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై రేణుకారెడ్డిని యాలాల పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్‌పై గడచిన నవంబరు నెల 24న అవినీతి నిరోధక శాఖ కేసు నమోదు చేసిన నేపథ్యంలో వికారాబాద్ సీసీఎస్‌కు అటాచ్ చేశారు. నవాబ్‌పేటలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై రవికుమార్‌ను కరణ్‌కోట పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో పనిచేస్తున్న వై.నాగేష్‌ను నవాబుపేట పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు హైదరాబాద్ వెస్ట్ జోన్ ఐజీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.

మనస్తాపంతో రైతు ఆత్మహత్య

పరిగి, న్యూస్‌టుడే: చేసిన అప్పులు తీరే మార్గం కనిపించకపోవడంతో ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్సై క్రిష్ణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గోధుమగడ్డ నారాయణ (32) వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగించేది. తల్లి పేరిట పంట రుణంగా రూ. 50వేలు, పొదుపు సంఘంలో రూ. 30వేలు, భార్య లక్ష్మి పేరిట రూ. 20వేలు, ఇతరుల వద్ద రూ. 2లక్షలు అప్పు చేసి గతంలో బోర్లు వేయించాడని తెలిపారు. నీరు పడకపోవడంతో మనస్తాపం చెందాడు. శుక్రవారం రాత్రి ఇంట్లోనే కిరోసిన్ పోసుకుని నిప్పటించుకున్నాడు. గుర్తించిన ఇరుగు పొరుగు వారు మంటలను ఆర్పేశారు. తీవ్రంగా గాయపడ్డ నారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

రేషన్ డీలర్ బలవన్మరణం

కుల్కచర్ల, న్యూస్‌టుడే: కోర్టులో తనకు శిక్ష పడుతుందేమోనన్న భయంతో ఓ చౌకధరల దుకాణం డీలర్ క్రిమి సహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కుల్కచర్ల మండల పటేల్‌చెరువు తండాలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి ఎస్. ఐ. చంద్రకాంత్ తెలిపిన వివరాల ప్రకారం పటేల్‌చెరువు తండాకు చెందిన ముజాహిద్‌పూర్ గ్రామ డీలర్ సేవ్య తన అన్న శంకర్ భార్య 2014లో ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఆత్మహత్యకు కారణం శంకర్‌తో పాటు తదితరులంటూ అప్పట్లో కేసు నమోదు అయింది. ప్రస్తుతం ఆ కేసు విచారణ తుది దశకు చేరుకుంది. ఈ కేసులో తనకు శిక్ష పడుతుందోమేనని భయానికి గురయ్యాడు. దీనికి తోడు కొంత వరకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. దీంతో ఆయన ఇంట్లో ఎవరు లేని సమయంలో క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని, మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చంద్రకాంత్ తెలిపారు.


మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

వద్దు.. వృథా చేయవద్దు!

బొంరాస్‌పేట, న్యూస్‌టుడే: గ్రామాల్లోని ప్రజలకు తాగునీటిని అందించే బోర్లు విద్యుత్ సరఫరా ఉంటే చాలు మధ్యాహ్నం వరకు నడుస్తుంటాయి. దీంతో తాగునీరంతా వృథాగా పోతోంది. ట్యాంకు నుంచి సరఫరా లేని కొన్ని ప్రాంతాలు, గిరిజన తండాల్లో సింగిల్ ఫేజ్ మోటార్లతో తాగునీరు అందిస్తున్నారు. ఒకరిద్దరు నీళ్లకోసం వచ్చినప్పుడు మోటారును ఆన్ చేసి వెళ్లితే నీరంతా వృథాగా నేల పాలవుతుంది. కొందరు అక్కడే దుస్తులను ఉతుకుతూ నేలపాలు చేస్తున్నారు. ఓ వైపు వర్షాలు తక్కువగా పడటంతో మండలంలోని వివిధ గ్రామాల్లో ఇప్పటికే భూగర్భజలాలు అడుగంటిపోయాయి. మరోవైపు వ్యవసాయ బోర్లల్లో నీళ్లు తగ్గుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చేది ఎండాకాలం. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడాలి. తాగునీటి వృథాను వెంటనే అరికట్టాలని, అధికారులు ఈ విషయంలో గ్రామాల్లో ప్రచారం చేసి ప్రజల్లో అవగాహన పెంచాలని పలువురు కోరుతున్నారు.


సాలిండపూర్‌లో వృథాగా పోతున్న తాగునీరు


జానకంపల్లిలో ఇలా..

పాఠశాల ప్రాథమికం.. ఆచరణ ఉన్నతం..!

న్యూస్‌టుడే, వికారాబాద్ మున్సిపాలిటీ

ఆ పాఠశాల గోడలను చూస్తే చాలు విద్యార్థులకు చదువు వచ్చేస్తుంది. గోడలపై ఉన్న చిత్రాలను చూస్తే చాలు విద్యార్థులకు లోక జ్ఞానం పెరుగుతుంది. ఇలా పాఠశాల గోడలపై బొమ్మలను, విజ్ఞానాన్ని అందించే రాతలను గోడలను ఎక్కడా కూడా ఖాళీగా ఉంచకుండా రాశారు. గోడలపై కార్టూన్లు, ఇంగ్లీషు పదాలు, తెలుగు అక్షరాలు, రాష్ట్ర చిహ్నాలు, మానవ శరీర జీర్ణక్రియ, ఇతర అవయవాలు వాటి పనితీరు ఇలా ఎన్నో రకాలుగా గోడలపై దర్శనిస్తాయి. ఈ పాఠశాల ప్రాథమికమయినా వారు చేసే కార్యక్రమాలు మాత్రం ఉన్నతంగా ఉన్నాయి. ఈ ప్రాథమిక పాఠశాల వికారాబాద్ పట్టణానికి ఆరు కిలో మీటర్ల దూరంలో కొంపల్లి గ్రామంలో ఉంది. పాఠశాలకు తగ్గవిధంగా పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలు కూడా పూర్తి సహకారాలను అందిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులను ఆకట్టుకునే విధంగా ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారు. ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు విద్యార్థులను తమ కన్న బిడ్డల మాదిరిగా చూసుకుంటున్నారు. దీంతో ఈ పాఠశాలకు రావడానికి చిన్నారులు ఆసక్తి చూపెడుతున్నారు. దీనికి సంబంధించి 'న్యూస్‌టుడే' అందిస్తున్న కథనం.



కొంపల్లి ప్రాథమిక పాఠశాల



విద్యార్థుల యోగా

ఆటపాటలతో బోధన

పాఠశాలలో విద్యార్థులకు ఆటపాటలతో విద్యాబోధన చేస్తున్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధన చేస్తున్నారు. పాఠశాలకు విద్యార్థులు గైర్హాజరయితే వెంటనే విద్యార్థి ఎందుకు పాఠశాలకు రాలేదో తెలుసుకుంటున్నారు. అనారోగ్యంతో బడికి రాని పక్షంలో విద్యార్థిని సరియైన మందులు వాడాలని తెలుపుతున్నారు. కారణం లేకుండా రానట్లయితే విద్యార్థి తల్లిదండ్రికి ఒప్పించి పాఠశాలకు వచ్చేలా చేస్తున్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలను కూడా నేర్పిస్తున్నారు.



కోలాటాలు ఆడుతున్న విద్యార్థులు

ఆలోచనకు పదును

కొంపల్లి పాఠశాల గోడలపై పాఠ్యాంశాలకు సంబంధించిన అంశాలను రాశారు. లోకజ్ఞానానికి సంబంధించిన అంశాలను, తెలుగు, ఆంగ్లం అక్షరాలతో పాటు అంకెలు, గుణితాలు, ఒత్తులు, రాష్ట్రాల పేర్లు, వాటి రాజధానులు, తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన జిల్లాల పేర్లు, రాష్ట్ర చిత్ర పటం, దేశ చిత్ర పటాన్ని గీయించారు. తెలుగు అర్థాలు, రాష్ట్ర చిహ్నాలు, మానవ శరీర జీర్ణక్రియ ఇతర అవయవాలు పనితీరును గోడలపై రాయించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బొమ్మలను వేయించారు. గోడలపై రాతలకు ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించకపోయినా ఉపాధ్యాయులు, దాతల సహకారంతో వీటిని రాయించారు. ఉపాధ్యాయులు తమ స్వంత డబ్బును కూడా ఖర్చు చేశారు.

ఉపాధ్యాయురాలి కృషి

ఈ పాఠశాల ఉపాధ్యాయురాలు కరణశ్రీ పాఠశాల గోడలపై రాతలు, బొమ్మలు గీశారు. గోడలపై ఎక్కువగా ఆమె గీసినవే కనిపిస్తాయి. ఇంగ్లీషు పదాలు, అంకెలు, బొమ్మలను ఆమె వేశారు. ఆమె ఇక్కడే కాకుండా ధారూర్ మండలంలో పనిచేసినపుడు కూడా ఆ పాఠశాలలో కూడా ఇలా బొమ్మలను గీశారు. రాతలు రాసి విద్యార్థుల్లో అవగాహన పెంచటానికి కృషి చేశారు. పాఠశాల అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్ గత జూలై నెలల్లో రూ. 40 వేలు మంజూరు చేశారు. ఈ నిధులను పాఠశాల అభివృద్ధికి ఖర్చు చేశారు.

రూ.40 వేలతో అభివృద్ధి చేశాం

- పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఊరేళ్ల విఠల్



పాఠశాల అభివృద్ధి కోసం కేటాయించిన రూ. 40 వేల నిధులతో పాఠశాల అభివృద్ధికి ఖర్చు చేశాం. పాఠశాలలో బోరుతో పాటు మరుగుదొడ్డను నిర్మించుకున్నాం. మా పాఠశాలలో చదివే విద్యార్థులు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలన్నదే ఆకాంక్ష. పాఠశాలలో జాతీయ పండుగలను నిర్వహిస్తాం.



పాఠశాల గోడలపై చిత్రాలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ శిరీష

తీరు మార్చుకోకుంటే తిప్పలు తప్పవు

వికారాబాద్, న్యూస్‌టుడే: రౌడీ, కేడీ, అనుమానాస్పద షీట్లు నమోదై ఉన్నవారు ఇప్పటికైనా తమ తీరును మార్చుకోకపోతే తిప్పలు తప్పవని వికారాబాద్ డీఎస్పీ శిరీష హెచ్చరించారు. శనివారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో రౌడీ, కేడీ, అనుమానాస్పద షీట్లు నమోదైనవారితో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, క్షణికావేశంలో నేరాలకు పాల్పడ్డారని, ఇకనైనా తమ పద్ధతిని మార్చుకుంటే షీట్లు ఎత్తివేస్తామని చెప్పారు. మంచి ప్రవర్తనతో మెలిగిన 13 మందిని గుర్తించి వారిపై నేరపూరిత షీట్లను మూసివేస్తున్నట్లు ప్రకటించారు. వికారాబాద్ పోలీసు డివిజన్ పరిధిలో 76 మందిపై రౌడీషీట్లు, 10 మందిపై కేడీ షీట్లు ముగ్గురిపై డెకాయిట్ షీట్లు, 70 మందిపై అనుమానాస్పద షీట్లు ఉన్నాయన్నారు. కొత్తగా 8 మందిపై రౌడీషీట్లు తెరుస్తున్నట్లు చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణకు ఎలాంటి అవరోధం కలిగించినా చర్యలు తప్పవని అన్నారు. షీట్లు ఉన్నవారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉంటామని చెప్పారు. పోలీసుల మంచితనాన్ని అలుసుగా తీసుకొని మళ్లీ గతంలో చేసిన నేరాలకే పాల్పడితే పీడీ యాక్టు కింద జైలు గోడలకేపరిమితం చేస్తామని చెప్పారు. వికారాబాద్, మోమిన్‌పేట, ధారూర్ సీఐలు వెంకటరామయ్య, శ్రీనివాస్, ఉపేందర్, వికారాబాద్, నవాబు పేట, ధారూర్, కోట్‌పల్లి, బంట్వారం రక్షకభట నిలయాధికారులు సురేష్, రవికుమార్, సంతోష్, ఏడుకొండలు, శేఖర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

జర్నలిస్టు బస్ పాస్‌లకు ఒక నెల మాత్రమే రెన్యువల్

బేగంబజార్, న్యూస్‌టుడే: జర్నలిస్టు బస్ పాస్‌ల నిర్ణీత గడువు డిసెంబరు 31న ముగుస్తోంది. అయితే మరో ఏడాదిపాటు పొడిగించకుండా, తాత్కాలికంగా కేవలం ఒక నెల మాత్రమే జనవరి 31వ తేదీ వరకూ ఆర్టీసీ అధికారులు రెన్యువల్ చేస్తున్నారు. ఎంజీబీఎస్‌లోని ఆర్టీసీ రంగారెడ్డి రీజియన్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఆర్టీసీ కిందిస్థాయి అధికారులు జర్నలిస్టు పాసులపై వచ్చే నెలాఖరు వరకూ రెన్యువల్ చేస్తున్నట్లు స్టిక్కర్లు అతికించారు.

రాష్ట్రంలోనే కొడంగల్‌కు ప్రత్యేక గుర్తింపు తెస్తాం

కొడంగల్ పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు అత్యంత వెనుకబడిన నియోజకవర్గంగా ఉన్న కొడంగల్ నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా గుర్తింపు తీసుకువస్తామని రవాణ శాఖ మంత్రి మహేందర్ రెడ్డి తెలిపారు. శనివారం కొడంగల్ పట్టణంలో కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలో 90 శాతం మందికి పైగా రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తారని తెలిపారు. పంటలు పండించడం ఒక ఎత్తు అయితే ఆ పంటలను అమ్ముకోవటానికి ఈప్రాంతంలో కొనుగోలు కేంద్రం లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారని తెలిపారు. కొడంగల్ నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి 3.50 కోట్లతో మార్కెట్ యార్డుని నిర్మించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

కందికి మద్దతూ ధర 5450 రూపాయలుగా నిర్ణయించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యుత్‌ తీగలపై దుస్తులు ఆరేసుకోవడం జరుగుతుందని గతంలో కొంతమంది నాయకులు విమర్శించారు. కానీ వచ్చే సంవత్సరం జనవరి 1 నుంచి వ్యవసాయానికి 24గంటల విద్యుత్‌ను ఇవ్వటమే కాక పక్క రాష్ట్రలకు విద్యుత్‌ను ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. కొడంగల్‌లో కోట్లరుపాయల అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. రానున్నరోజుల్లో పల్లెగ్రామాలకు రోడ్లు వేసి అభివృద్ధికి బాటలు పరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి, ఆర్డీఓ వేణుమాధవరావు, మార్క్‌ఫెడ్ సంస్థ జిల్లా మేనేజర్ జ్యోతి, ఎంపీపీ దయాకర్ రెడ్డి, జెడ్పీటీసీ శరణమ్మ, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మాజీ వైస్ ఛైర్మన్ కృష్ణ, ఎంపీటీసీ ఏస్సల భాస్కర్, మధుయాదవ్, నందారం రాజు, తహసీల్దార్ వెంకటేష్, ఎంపీడీఓ వీరబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

అడ్వకేట్స్ హౌసింగ్ సొసైటీ డైరీ ఆవిష్కరణ

గోల్నాక, న్యూస్‌టుడే: అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తాలోని తెలంగాణ మహేంద్ర సంఘం హాలులో హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు అడ్వకేట్స్ హౌసింగ్ సొసైటీ 2018 సంవత్సర డైరీని ఆవిష్కరించారు. శనివారం హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు అడ్వకేట్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కోన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు సభ్యుడు వలీ, రంగారెడ్డి జిల్లా అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణారెడ్డి, నాంపల్లి క్రిమినల్ కోర్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కొండారెడ్డి, రాష్ట్ర మ్యూచ్‌వల్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు విద్యాసాగర్‌రెడ్డి తదితరులు నూతన సంవత్సర డైరీని విడుదల చేశారు. ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సొంతిల్లు లేని న్యాయవాదులకు నివాస స్థలాలు, ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ ఛైర్మన్ మాణిక్ ప్రభుగౌడ్, ప్రధాన కార్యదర్శి ఎంఎస్ తిరుమలరావు, కోశాధికారి శ్రీహరికుమార్, సంయుక్త కార్యదర్శి వేణుకుమార్, సభ్యులు సురేశ్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపులు సమైక్యంగా ఉండాలి

కాచిగూడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని మున్నూరు కాపులు సమైక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని తెలంగాణ మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కాశెట్టి ఆనందకుమార్ పిలుపునిచ్చారు. శనివారం కాచిగూడలోని మున్నూరు కాపు సంఘంలో సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు లింగిశెట్టి హన్మంత్‌రావు ఈ నెల 31న నిర్వహించనున్న సంఘం నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరణ ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో మున్నూరు కాపుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. మున్నూరు కాపులు సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాల్లో మరింతగా రాణించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



కాశెట్టి ఆనంద్‌కుమార్‌కు ఆహ్వాన పత్రిక అందజేత

హక్కుల సాధనకు నగరంలో త్వరలో మున్నూరు కాపుల సింహ గర్జన బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర కార్యదర్శి చామకూర ప్రదీప్, మాణిక్ ప్రభు, కోశాధికారి బండి శ్రీనివాస్‌రావు, జంగయ్య, సికింద్రాబాద్ సంఘం ప్రధాన కార్యదర్శి నరేందర్, సి. శ్రీనివాస్, దేవేశ్ పాల్గొన్నారు.

పరిగి

ఎస్సై రేణుక బదిలీ

తాండూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తాండూరు మండలం కరణ్‌కోట పోలీస్‌స్టేషన్ ఎస్సై రేణుక బదిలీ అయ్యారు. ఉన్నతాధికారులు ఈమెను యాలాల ఠాణాకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సై రవికుమార్ కరణ్‌కోట ఠాణాలో విధులు నిర్వర్తించనున్నారు. ఇప్పటి వరకు ఈయన నవాబుపేట ఎస్సైగా పనిచేశారు.

నమూనా పార్లమెంట్‌లో ప్రశ్నల వర్షం

కోస్గి, న్యూస్‌టుడే: దేశంలో జరుగుతున్న పరిణామాలపై, రాజకీయాలపై విద్యార్థులు నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమం ఆకట్టుకుంది. స్థానిక వేద ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు వివిధ పార్టీల నాయకులుగా, పార్లమెంట్ స్పీకర్‌గా వ్యవహరించారు. జీఎస్టీతో ప్రజలపై పడిన భారం,శత్రు దేశాల కదలికలు వంటి అంశాలపై ప్రతిపక్షాలు ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించాయి.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు



బోరు మోటారుకు మరమ్మతులు చేయిస్తున్న సర్పంచి పెంటయ్య

రాకంచర్ల(పూడూరు): గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నామని సర్పంచి పెంటయ్య తెలిపారు. మండల పరిధిలోని రాకంచర్లలో మంచి నీటి సరఫరా బోర్లకు మరమ్మతులు జరిపించారు. నెలరోజుల్లోనే రెండు బోర్లు పాడయినట్లు చెప్పారు. త్వరితగతిన మరమ్మతులు చేయించి అందుబాటులోకి తెస్తున్నట్లు ఆయన చెప్పారు. నీటి సరఫరాలో ఎప్పుడూ కూడా నిర్లక్ష్యం చేయటం లేదని పేర్కొన్నారు. నల్లాలకు ఆన్ ఆఫ్ సదుపాయం ఏర్పాటు చేసుకుని వృథాను నివారించాలని స్థానికులను కోరారు. కార్యక్రమంలో గోపాల్, సంపత్, రాజు, కృష్ణ తదితరులున్నారు.

అంకితభావంతో పనిచేద్దాం



నూతన క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న విద్యాధికారి

దోమ, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలో కొంగొత్త పనులు చేద్దామని పీఆర్‌టీయూ దోమ మండల, రాష్ట్ర శాఖల బాధ్యులు గిరమోని గోపాల్, రాజశేఖర్‌రెడ్డి, జయపాల్‌రెడ్డిలు అన్నారు. శనివారం దోమ మండలం దాదాపూర్ ఉన్నత పాఠశాలలో సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2017కు వీడ్కోలు పలుకుతూ 2018కి స్వాగతం పలికారు. ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా అంకితభావంతో పనిచేసి నాణ్యమైన విద్యను అందిద్దామని అన్నారు. పాఠ్యాంశాల్లోనూ నూతన ఆవిష్కరణలకు కృషి చేద్దామని పేర్కొన్నారు. సంఘాలకు అతీతంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు సంగమేశ్వర్, విద్యాధికారి హరిశ్చందర్‌ల ఆధ్వర్యంలో శనివారం దోమ మండలం గూడూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘం తరపున ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సంఘం జనరల్ సెక్రెటరీ రవికుమార్, శరత్‌కుమార్, ప్రవీణ్ సాయి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు


నియామకాలు



ప్రసాద్‌గౌడ్

ఎన్కెపల్లి (పూడూరు): నెహ్రూ యువ కేంద్ర వికారాబాద్ తాలూకా సమన్వయకర్తగా పూడూరు మండలం ఎన్కెపల్లికి చెందిన జి.ప్రసాద్‌గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వెంకటేశం చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువజన సంఘాలను బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తామన్నారు. యువత ప్రతిభను వెలికితీసి జాతీయ అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తామన్నారు. యువతలో వృత్తి నైపుణ్యతను పెంచటం వ్యక్తి వికాసం నాయకత్వ లక్షణాలను నేర్పటమే నెహ్రూ యువ కేంద్ర ఉద్దేశమని ఆయన చెప్పారు.

నగదు లేదంటూ ఏటీఎం మూత



కుల్కచర్ల బ్యాంకు ముందు ఏర్పాటుచేసిన బోర్డు



మూతపడిన ఏటీఎం

కుల్కచర్ల, న్యూస్‌టుడే: బ్యాంకులో నగదు కొరతతో పాటు కంప్యూటర్లు పనిచేయక పోవడంతో ఖాతాదారులు ఇబ్బందులకు గురయ్యారు. దీనికి తోడు ఏటీఎం వారం పది రోజులుగా సేవలను అందించడంలేదు. నగదును నిల్వ ఉంచక పోవడంతో అలంకార ప్రాయంగా మారింది. మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన వినియోగదారులు వచ్చి నగదు కోసం ప్రయత్నించినా ప్రయోజనం లేకుండా పోతోంది. ఏటీఎం ఎలాగో సేవలను అందించడం లేదంటే బ్యాంకులో కూడా నగదు లభించడం లేదు. ఈ బ్యాంకు పరిధిలో రాంపూర్, ఇప్పాయిపల్లి, కుస్మసముద్రం, తిర్మలాపూర్, అంతారం, పుట్టపహాడ్, కామన్‌పల్లి, పీరంపల్లి, బండవెల్కిచర్ల, ఘణాపూర్ తదితర గ్రామాలతో పాటు గిరిజన తండాలు ఉన్నాయి. ఖాతాదారుల ఇబ్బందులను పరిష్కరించేందుకు బ్యాంకింగ్ అధికారులు తగిన చర్యలను తీసుకోవాలని కోరారు.

ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



బోరుమోటారును ప్రారంభిస్తున్న సర్పంచి చంద్రశేఖర్

మైల్వార్, బషీరాబాద్, న్యూస్‌టుడే: ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని బషీరాబాద్ మండలం మైల్వార్ సర్పంచి చంద్రశేఖర్, ఉప ఎంపీపీ ఖలీద్ పేర్కొన్నారు. మంత్రి మహేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు సునీతారెడ్డి సహకారంతో ఆలయాల అభివృద్ధికి నిధులు సేకరిస్తామని ఆయన తెలిపారు. శనివారం గ్రామంలోని మల్లికార్జున దేవాలయం వద్ద భక్తులకు తాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు బోరు వేయించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో విద్యార్థి మృతి



కుటుంబాన్ని పరామర్శిస్తున్న విద్యాధికారి



సాయికుమార్

కుల్కచర్ల: అనారోగ్యంతో ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన కుల్కచర్ల మండల పరిధిలోని మందిపల్‌లో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మందిపల్ ప్రాథమిక పాఠశాలలో సాయికుమార్ అయిదో తరగతి చదువుతున్నాడు. పది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కుటుంబ సభ్యులు చికిత్స చేయించినా ప్రయోజనం లేకపోవడంతో సాయికుమార్ మృతి చెందాడు. మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్ మందిపల్ గ్రామానికి చేరుకొని మృతికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబాన్ని పరామర్శించారు.

చెరువు నిర్మాణానికి నిధుల మంజూరు



సునీతారెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

పెద్దేముల్, న్యూస్‌టుడే: జైరాంతండాలో చెరువు నిర్మాణానికి రూ.1.20 కోట్లు మంజూరయ్యాయి. నిధులు మంజూరు కావడానికి కృషి చేసిన సునీతారెడ్డిని ఎంపీటీసీ బాల్‌రాజు, జిల్లా గ్రంథాలయ సభ్యుడు మొగులప్ప, మాజీ సర్పంచులు మాన్యనాయక్, సంధ్యానాయక్ శనివారం కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. గత వేసవిలో జిల్లా పరిషత్తు అధ్యక్షురాలు సునీతారెడ్డి జైరాంతండాను సందర్శించారు. తాగునీటి కోసం ప్రజలు పడుతున్న కష్టాలను స్వయంగా చూసి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏటా తమ పరిస్థితి ఈ విధంగానే ఉంటుందని గిరిజనులు ఆమెకు వివరించారు. అనంతరం ఆమె సమస్యపై అధికారులతో సమావేశమై చర్చించారు. తండాలో చెరువు నిర్మిస్తే సమస్య తీరుతుందని అధికారులు ఆమెకు సూచించారు. దీంతో చెరువు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని అధికారులను ఆదేశించారు. అందుకు ప్రభుత్వం స్పందించింది. జైరాంతండాలో కొత్తగా చెరువు నిర్మాణానికి రూ.1.20 కోట్లు మంజూరు చేసింది. జడ్పీ అధ్యక్షురాలు ప్రత్యేక చొరవతో తమ సమస్యను పరిష్కరించారని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

భాజపాలో చేరిన యువకులు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న రవిశంకర్ పటేల్

తాండూరు: యాలాల మండలం పగిడిపల్లి, జుంటుపల్లి గ్రామాలకు చెందిన యువకులు కొందరు భాజపాలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిశంకర్ పటేల్ పార్టీలో చేరిన యువకులకు కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులయి యువకులు భాజపాలో చేరుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో భాజపా విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేస్తున్నారని చెప్పారు.

లబ్ధిదారులకు సిలిండర్ల అందజేత

కోస్గి గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బిజ్జారం బావుల వద్ద లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను తెరాస నాయకుడు తుడుంశ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 15, 16 వార్డులకు గానూ 85 మంది లబ్ధిదారులకు సిలిండర్లు మంజూరయ్యాయని తెలిపారు. అందులో మొదటి విడతలో 23 మందికి అందజేశామని వివరించారు.

కోస్గి గ్రామీణం: పట్టణంలోని ఎస్సీ వాడలో శనివారం లబ్ధిదారులకు సిలిండర్లను తెరాస నాయకులు అందజేశారు.

ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శనలు

కోస్గి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చేసిన సైన్స్ ప్రయోగాల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. శనివారం పట్టణంలోని బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన సైన్స్ ప్రదర్శన కార్యక్రమాన్ని ఎస్ఐ కృష్ణయ్య ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమల తయారీ కేంద్రాలు, వ్యవసాయ పొలంలో ఆధునిక యంత్రాలు పనిచేసే తీరు, సౌర విద్యుత్తు తయారీ, హరితహారం, మురుగు శుభ్రపరిచే విధానం వంటి అంశాలను విద్యార్థులు ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అంజలీదేవి, ప్రిన్సిపల్ నర్సింరాజు, కోఆర్డినేటర్ రవీందర్‌గౌడ్, ఉపాధ్యాయులు దేవేందర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వైద్య శిబిరం

తాండూరు: పట్టణంలోని భగవాన్ శ్రీ సత్యసాయి మందిరంలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8గంటల వరకు వైద్య శిబిరం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఆక్యుప్రెషర్, వైబ్రేషన్ వంటి విభాగాలకు సంబంధించిన చికిత్సలు చేస్తారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఏడు రోజుల పాటు కార్యక్రమం నిర్వహిస్తారు.

పరిగి

క్రీడల్లో రాణించిన విద్యార్థులు

తాండూరు: రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగిన పరుగు పందెం పోటీల్లో రాణించిన విద్యార్థులను చైతన్య జూనియర్ కళాశాల యాజమాన్యం శనివారం అభినందించింది. ఆర్.శ్రీనివాస్ ఈనెల 4న కొత్తగూడెంలో జరిగిన రాష్ట్రస్థాయి ఆరు కిలోమీటర్ల పరుగు పందెంలో అండర్ 19 విభాగంలో పాల్గొన్నాడు. అందులో మొదటి స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల హర్యాణా రాష్ట్రంలో జరిగిన అయిదు కిలోమీటర్ల పరుగు పందెంలో ఏడో స్థానం కైవసం చేసుకున్నాడు. ఇదే కళాశాలకు చెందిన డి.కిషన్, ఇ.రమేష్ వరుసగా ఎనిమిది, తొమ్మిదో స్థానాల్లో నిలిచారు.



రోడ్డుకిరువైపులా పైపులు... పాఠశాల చెంత గుంతలు

ఫోకస్

దోమ, న్యూస్‌టుడే: దోమ- పరిగి ప్రధాన రహదారికి ఇరువైపులా మిషన్ భగీరథ పైపులు వేశారు. దీంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు సైడ్ ఇవ్వడానికి వీలు కావడంలేదు. ఒకవేళ పైపులపైకి టైర్లు ఎక్కిస్తే జారి స్లిప్ అయితే ఇబ్బందులు తప్పవు. దీంతో రాకపోకలకు అంతరాయం కల్గుతుందని పలువురు వాహన చోదకులు పేర్కొంటున్నారు. ఇటీవల దోమనుంచి తిమ్మాయపల్లి వరకు రెండు వరుసల రోడ్డు నిర్మించారు. తిమ్మాయపల్లి నుంచి ఊటుపల్లి వరకు రోడ్డు అధ్వానంగా ఉంది. ఇక్కడే పైపులు పరిచారు. వీటివల్ల అధికారులు ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని పలువురు తెలిపారు. పైపులు తొలగించి సమస్య తీర్చాలనికోరుతున్నారు.


రోడ్డుకు రెండు వైపులా వేసిన పైపులు


నిరుపయోగంగా మహిళా స్త్రీశక్తి భవనం

భవనం నిరుపయోగం

దోమ, న్యూస్‌టుడే: మండల కేంద్రం దోమలో రూ. 30 లక్షలు వెచ్చించి నిర్మించిన మహిళా స్త్రీశక్తి భవనం నిరుపయోగంగా ఉంది. భవనం ముందు గుంత ఉంది. వాహనాలు, మనుషులు రావడానికి ప్రతికూలంగా ఉంది. దీంతో ఈ కార్యాలయంలో పని చేయడానికి అధికారులు ముందుకు రావడంలేదు. కల్వర్టు నిర్మిస్తే సమస్య తీరుతుంది. నిర్మించిన భవనం ఉపయోగంలోకి వస్తుంది. అందుకు అధికారులు స్పందించి కల్వర్టు నిర్మించి పరిష్కారం చూపాలని మండల మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు. లేకుంటే ప్రజాధనం వృథా అవుతుంది. భవనం నిరుపయోగం అవుతుందని పలువురు పేర్కొంటున్నారు.

విష సర్పాల సంచారం

ఐనాపూర్ (దోమ), న్యూస్‌టుడే: దోమ మండలం ఐనాపూర్ ప్రాథమిక పాఠశాల సమీపంలో గుబురుగా చెట్ల పొదలున్నాయి. గతంతో పెంట కుప్పలు ఉండేవి. వాటిని తొలగించడంతో ఆప్రాంతం గుంతగా మారింది. దీంతో గ్రామస్థులు మరుగు చాటున బహిర్భూమికి వెళ్తున్నారు. దీంతో ముక్కుపుటాలు అదిరే దుర్వాసన వెదజల్లుతుంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈగలు, దోమలు మధ్యాహ్నభోజన సమయంలో ముసురుకుంటున్నాయి. భరించలేని వాసనతో బోధించే అంశాలపై ధ్యాస పెట్టడం లేదని పలువురు గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. పొదల్లోంచి విషసర్పాలు వస్తున్నాయని తెలిపారు. అధికారులు స్పందించి చుట్టూ పొదలు తొలగించి, గుంతలు పూడ్చితే ఈ సమస్య తీరుతుందని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.


పాఠశాల సమీపంలో ఏర్పడిన గుంతలు

ఆకతాయిలు వేధిస్తే కటకటాలే..!


అవగాహన కల్పిస్తున్న శ్రీదేవి

పరిగి, న్యూస్‌టుడే: ఆకతాయిలు వేధిస్తే కటకటాలు తప్పవని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీదేవి అన్నారు. శనివారం షీ టీం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పాఠశాలకు వస్తూ, పోతున్న సందర్భాల్లో ఎవరైనా పోకిరీలు ఇబ్బందులకు గురిచేస్తే 181 లేదా 100 నంబర్లకు ఫోన్ చేస్తే చాలని అన్నారు. ప్రతి విద్యార్థిని ఈ నంబర్లను నోట్ చేసుకోవాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేసేందుకు విద్యార్థులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో షీ టీం ఇంఛార్జి ఆనంద్‌గౌడ్, మమత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

పరిగి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిగి ప్రాజెక్టు అధికారిణి ప్రియదర్శిని ఒక ప్రకటనలో తెలిపారు. పరిగి, దోమ, కుల్కచర్ల మండలాల్లో ఖాళీగా కొన్ని పోస్టులు ఉన్నాయని రిజర్వేషన్ ప్రకారం భర్తీ జరుగుతుందని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.డబ్ల్యుసిడబ్ల్యు.టిజి.ఎన్ఐసి.ఇన్ వెబ్ సైట్‌ను సందర్శించాలని తెలిపారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు


కుల్కచర్లలో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

కుల్కచర్ల, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని కెవీఎం పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు పోటీ పడి ఒకరి కంటే ఒకరు అందంగా ముగ్గులను వేశారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థుల ముగ్గులను పరిశీలించి ప్రోత్సహించారు. ముగ్గులు సంస్కృతీ సంప్రదాయాలలో భాగమని తెలిపారు. మంచి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.

లక్ష్యసాధనతో ముందుకు సాగాలి

కుల్కచర్ల, న్యూస్‌టుడే: కుల్కచర్ల మండలం వీరాపూర్‌లో స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆయా తరగతులకు పాఠాలను బోధించారు. అధికారులుగా వ్యవహరించిన వారు పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు అయిన సమావేశంలో విద్యాధికారి హబీబ్ మాట్లాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం వల్ల కొత్త అనుభవం వస్తుందని తెలిపారు. చిన్నప్పటి నుంచే లక్ష్యసాధనను ఏర్పరచుకుని దాన్ని సాధించేందుకు పట్టుదలతో ముందుకు వెళ్లాలని సూచించారు. తద్వారా ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.


వీరాపూర్‌లో స్వయం పాలన

అభివృద్ధి పనులకు కృషి


పనులు ప్రారంభిస్తున్న సర్పంచి దయాకర్

ఎన్కెపల్లి(పూడూరు): ఎన్కెపల్లి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం చెంచుపల్లిలో నూతనంగా చేపట్టిన మంచినీటి ట్యాంకు నిర్మాణ పనులను శుక్రవారం సర్పంచి దయాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ మంచినీటిని అందించేందుకు గాను ట్యాంకు నిర్మాణం కోసం రూ. 8 లక్షలు మంజూరయినట్లు చెప్పారు. పనులు వేగవంతం చేసి అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నర్సింహ వార్డు సభ్యులు ఉమారాణి, లక్ష్మి, స్థానికులు బుచ్చయ్య, దాసు ఉన్నారు.

‘హామీలను విస్మరించిన ప్రభుత్వం’

తాండూరు, న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని రాష్ట్ర భాజపా కార్యవర్గ సభ్యులు నాగారం నర్సింహులు విమర్శించారు. తాండూరు పట్టణంలోని స్థానిక సమద్ ఫంక్షన్‌హాల్లో శనివారం నిర్వహించిన పట్టణ భాజపా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెరాస ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పట్టణంలో వాయుకాలుష్యాన్ని నివారించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. డిగ్రీ కళాశాల భవనాన్ని వెంటనే పూర్తి చేయడంతోపాటు పాత తాండూరు వాసుల సౌకర్యం కోసం చేపట్టే రైల్వే వంతెన నిర్మాణ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేసే వరకు భాజపా కార్యకర్తలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా భాజపా ప్రధాన కార్యదర్శి యు.రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిశంకర్ పటేల్, ప్యాటబాల్‌రెడ్డి, కృష్ణ, తాండూరు నియోజకవర్గ భాజపా కన్వీనర్ పూజారిపాండు, రాష్ట్ర మహిళామోర్చ నాయకురాలు లలిత, తాండూరు మున్సిపల్ కౌన్సిలర్ బొప్పి అంజలి తదితరులు పాల్గొన్నారు.

లొంక క్షేత్రంలో హోమం

కాళ్లాపూర్(పరిగి): వైకుంఠ ఏకాదశి సందర్భంగా శనివారం కాళ్లాపూర్ సమీపంలోని లొంక ఆంజనేయస్వామి క్షేత్రంలో స్థానికులు హోమం నిర్వహించారు. లోక కల్యాణార్థం జరిపిన ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి పండరయ్య తదితరులు పాల్గొన్నారు.


హోమంలో పాల్గొన్న స్థానికులు



పట్టణంలోని సాయి ధ్యాన మందిరంలో శనివారం జరిగిన కుట్టు శిక్షణ ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పోలీసు అధికారిణి అన్నపూర్ణ, పాల్గొన్న మహిళలు – న్యూస్‌టుడే, పరిగి



EENADU CLASSIFIEDS

THE EENADU WAY CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING, FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURIERS, DRIVING SCHOOLS, TAILORING, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES

CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Value Cars: All types of cars Buying, Selling and Exchange park & Sale also available Srinivasa colony, Mahabubnagar Cont: 9985327274, 9440415599.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

జిల్లావారిగా డోర్ టు డోర్ డెలివరి చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. తక్కువ పెట్టుబడి అధికరాబడి సంప్ర: SMS టెలిషాపింగ్ ✆ 9985124526/ 7019874223

BUILDING & CONSTRUCTION

ARCHITECT & ENGINEERS

HMDA/ GHMC/ DTCP Building Plans Designs , Layout Permissions Online Submissions/ Approvals LRS/ BRS Shortfalls ✆ 9030745554.

EDUCATION

For Discontinued BA/ B.Com/ B.SC/ MSC/ Diploma/ B.Tech/ MBA/ MCA/ 10th/ Inter.Chaitanya College. Since: 33 yrs, AMPT. ✆ 93936-70172 KPHB: 96189-41525

REAL ESTATE

FLAT FOR SALE

2BHK Deluxe Flats Kalamandir Road, Opp: KPHB Jayanagar (1050, 1065, 1190 Sft North/East) Possession in 2 Months Cont: ✆ 9949982727

నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు గేటెడ్ కమ్యూనిటీలో 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15 లక్షలు, 18 లక్షలు ఎమినిటీస్ + ✆ 81010 10169, 81010 10168.

HOUSE FOR SALE

శామీర్‌పేట దగ్గర HMDA గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధరలు 24 లక్షలు & 30 లక్షలు & ఓపెన్ ప్లాట్లు 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. PMAY స్కీం ద్వారా దాదాపు 2 1/2 లక్షల ఋణ మాఫీ ఆఫర్ కలదు. Hyd. అశోక్ 95159 79010.

PLOT FOR SALE

చ॥గ॥ 3999/- మాత్రమే ★ 10 లైన్ల ఎక్స్‌ప్రెస్ హైవే ఔటర్‌రింగ్‌రోడ్డు ఆనుకుని, క్యాపిటల్ సిటీకి దగ్గర్లో 100 అ॥ రోడ్డుని ఆనుకుని CRDA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్. ✆ 92904 31340.

JOBS

అమెరికా వెళ్ళుటకు విజిటింగ్ వీసా కలిగిన మహిళ, ఇంట్లోపని, ఇద్దరు పిల్లలను చూసుకొనుటకు కావలెను. ఫోన్ : 8096183999. " గమనిక: విజిటింగ్ వీసా లేనివో దయచేసి కాల్‌చేయవద్దు."

WANTED JOB

శుభకార్యములు/ అపకార్యములు చేయుటకు పురోహితులు కావలెను. 7995506387.



ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం, మలబారువేప, తైవాన్‌జామ లభించును. మా ప్రత్యేకత 2 సం॥ సర్వీసు & రీప్లేస్‌మెంట్ ✆ 81850 37777, 97055 99599.

సిరులు కురిపించే శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలను మీ పిల్లలకు ఆస్తిగా ఇవ్వండి. అన్ని రకాల శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలు అతి తక్కువ ధరకే లభించును. ✆ 9177773683

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 345/- చిల్లర ధర రూ॥ 4.05 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 44/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

10వేల – 1లక్ష సామర్థ్యం గల పౌల్ట్రీఫామ్ లీజుకు కావలెను. హైదరాబాద్ చుట్టుప్రక్కల దానికి ప్రాధాన్యత ✆ 9885168859/ 9885649609



Car Car Cars any Model, any Condition & Any State we are Purchasing, Spot cash at Your Doorstep.Free Transfer ✆ 8074580477/ 9703703632.

VEHICLES FOR SALE

2017 NEW ASHOK Leyland 51 Seaters 15,25,000/-. 2011 Leyland 210 Wheel Base 51 Seater 7,95,000/-. 2012 Swaraj Mazda 32 Seaters 6,95,000/-. Finance 75% available. ✆ 95333 31111.



BUSINESS OFFER

We Require Investors to Extend the Newly Created Multi Vendor (Shop owner) Sites of impfocus.com ✆ 7331153350.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

పెట్టుబడి లేకుండా మీ లైఫ్‌స్టైల్ మార్చుకునే గొప్ప సదావకాశం Cont: 9948896961, 7396702277

LED Lights తయారుచేస్తూ రోజూ అధిక ఆదాయం సంపాదించండి. రా మెటీరియల్ ఫ్రీ. బైబ్యాక్ అగ్రి 2yrs. No Processing Fee ✆ 7840075254/ 7210864919



Avail 30 Yrs. Expert's Advice In Construction, Elevations, Interiors & Vastu. Ask Doubts Free. ✆ 9000933140

BOREWELLS

భూగర్భ జలాన్వేషణలకై 40 సం॥ల అనుభవం గల Ph.D జియాలజిస్టును సంప్రదించండి. Ph: 9866137044 లేక 9347177958



SPOKEN ENGLISH

English Teachers Training to become a trained and certified Faculty 100% Job Guarantee 15k Salary @ Vega's Hyd ✆ 9248481331

DISTANCE EDUCATION

Guidence for 10th, 12th, Degree, PG, MBA, MCA, B.Ed, D.Ed, B.Tech, ITI, LLB, M.Ph, PHD St. Aloysius March Exams ✆ 9160081597/ 7093266087



OLD AGE HOME

పేయింగ్‌గెస్ట్ హాస్టల్/ ఓల్డేజ్‌హోమ్ సింగిల్/ షేరింగ్ ఇంటి భోజనము 4000- 6000/-PM పద్మారావునగర్, సికింద్రాబాద్. ✆ 9177394244, 9440422762

మీ ఇంటివద్ద వృద్ధులను చూసుకొనుటకు ఇంటిపని, వంటపని చేయుటకు ఆడవాళ్ళని మగవాళ్ళని 24 గం॥లు సర్వీస్సు ఇవ్వగలము. హైదరాబాద్. ✆ 97043 71576, 72860 26405.

డాక్టర్లతో With మెడిసిన్స్ "శ్రీసాయి అమృత ఓల్డేజ్ హోం & Rehabilitation Centre" ఆర్థో, ఫిజియో, సైకో, బ్రైన్ స్ట్రోక్ వారికి 24 గం॥ కేర్, హబ్సిగూడ, తార్నాక సంప్ర: 9949362765



Invest Wisely. Consult Before You Buy. Free Advice By 30 Yrs Expert In LRS/BPS, VASTU, Architecture, Construction. 9000933140.

FLAT FOR SALE

Kokapet E/F High Floor Duplex Furnished Flat, 4BHK/ 4BA, 3650 sft, 2Huge Livrms, Big Sitout, 2 CarPark 1.50Cr NoBrokers. ✆ 9959799492.

3200Sft New Premium fully Furnished Flat Sale with 2 Carpark in Road 10 Kakatiya Hills, Madhapur 6500/- Sft Fixed. Ph: 9494984444

Dammaiguda, Ecil 2BHK 810 Sft E/F 3rd Flr, with Sofa set TV, Fridge, 2 Double cots Geyser Washing Machine 2 Invertors 18L. ✆ 9246103030

Ameerpet Nr. Saradhi Studios Brand New N/E/F 1550, 2270 (Sft) 3BHK Flat, Car Park, Vasthu. Rs. 85 L & 1.25 Cr, ✆ 7661928927/ 9848441439

RTC 'X' Roads 2&3 BHK Flats 1170, 1550 Sft Ready to Occupy 100% Vastu near Devi Theatre ✆ 8466023643/ 9291369426 www.gov.today/tours/ind/sv/sv_signature/index.html

బాచుపల్లి Siler Oaks స్కూల్‌కి అతిదగ్గరగా RV ప్లాజా నందు 2600 S.Ft. గల 3 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 92464 98989.

HOUSE FOR SALE

Chengicherla, Delux Indp houses 167sqyd, G, G+1st floor E/F, 100%Vastu, Just 2Km from Warangal Hi-way.✆ 9949918333/ 7799113149.

125 స్క్వేర్ యార్డ్స్ డూప్లెక్స్ ఇల్లు దమ్మాయిగూడలో అమ్మకానికి కలదు. కాంటాక్ట్ 9441118284.

కరీంనగర్ హైవే (శామీర్‌పేట్)ని ఆనుకొని HMDA Approved Prajay Water Front-II ప్రాజెక్ట్‌లో Indp హౌస్ 2BHK కేవలం 22.75L మాత్రమే. సంప్ర॥ 9951727938/ 9912680312

కే॥ 18 లక్షలకే Indpహౌజ్ HMDAఅప్రూవ్డ్ లే-అవుట్ 1లక్ష Payచేసి 85% బ్యాంక్‌లోన్, వరంగల్‌హైవే అవుషాపూర్, ఘట్కేసర్. స్పాట్ బుకింగ్‌పై రి॥ఫ్రీ. ✆ 7997979707.

ఎయిర్‌పోర్టు దగ్గర ఔటర్ రింగురోడ్డుకి 3 కి.మీ. 4000 చ॥గ॥ ఇల్లు సర్వెంటు క్వార్టరు ధర 99 లక్షలు. ✆ 9989811138, 9885901138.

ఎయిర్‌పోర్టు దగ్గర రింగురోడ్డుకు 3 కి.మీ. దూరం ఇల్లు 6 వేలు చ॥అ॥ అమ్మకమునకు కలదు. ధర 80 లక్షలు. 8185045778, 7013630578.

LAND FOR SALE

1Acr land @ Vizag near by Atchutapuram Coastal Corridor Kondakarla Aava (Tourism spot) & Baba Atomic Research Centre (BARC). ✆ 9666530999.

Chevella to Vikarabad Highway Facing 10 Acres Agriculture Land in HMDA Limits. 38KM from Appa Junction- ORR. ✆ 8885952666

134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH 15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. 94401 83778, 94917 79999.

తోట అమ్మకం. 50 ఎ. నీరు, పవర్, రోడ్డు, పెన్సింగ్ గెస్ట్ హౌస్ మరియు ఇతర సదుపాయములు కలవు. 1130 ఎ॥ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఆనుకొని CRDAలో కలదు. ఎకరం 22 లక్షలు. ✆ 92483 57374, 99486 64127.

కీసర మండలానికి 3 కి॥మీ దూరంలో మెయిన్‌రోడ్‌కు ఆనుకొని 1.10, 2, 1 ఎకరాల వ్యవసాయభూమి అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్. 9704107412, 8466824628

ఎయిర్‌పోర్టు దగ్గరలో 8 Ac. భూమి అమ్మకమునకు కలదు. ప్లాటింగుకు బాగుంటుంది. మహేశ్వరముకు దగ్గరలో. 7013630579, 8185045778.

PLOT FOR SALE

Sangareddy Hi End G-Comty Nr. IIT Hyd. Best Location, Aprved Layout Bank Loan Avl. www.royalretreat.in, ✆ 9246594843/ 7893528750

Sale of 2252 Sq.Y of Plot No.8 in Ph 2 Pragathi resorts. 4th from main gate. Cinamangalaram, Moinabad. Contact: 9676618444.

334 Sq.Yds BBR Estates - Turka Yamjal- Brahmanapally- 1km From Bachpan A Play School. Buyers Only- ✆ 6281590964

Only 1399/- Syd Open Plots Avail with Club House Fecility Near Tata Airopark Eliminedu Ibrahimpatnam for Site Visit. ✆ 9246575496

100 Ft Road Facing HMDA Project Villas & Open Plots Available Very Close to New Collectorate Kongarakala Adhibatla. ✆ 9246575496

Adibatla: Pre- Launch Price, 100 Feet Road Facing HMDA Layout with Club House & Weekend Home 15KM from Adibatla. Plantation with Club. 1499/- Syd. ✆ 8297653159

Thumkunta HMDA Plots 10,500/- Per.Yd. Very Good Investment Booking Amount Only. 5,27,000/- Bank Loan ✆ 8555806120/ 9246373847/ 9949899006

PLOT NO:21, 366 Sq. Yards, Servey No: 71 North East Corner Plot, Munganur (V), Injapur (M), Hyyath Nagar (Taluka), R.R.Dist., Hyd ✆ 98450 45005.

హయత్‌నగర్ మండలం కుంట్లూరు, పసుమాముల, తారామతిపేట్, మునగనూర్, పెద్దఅంబర్‌పేట, కొహెడ, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారంలో ప్లాట్లు అమ్మాలన్నా/ కొనాలన్నా ✆ 9491039011

సితార హోమ్స్ వారి వరంగల్ హైవే ఫేసింగ్ @ రాయగిరి, యాదాద్రిలో YTDA అప్రూవ్డ్ లేఅవుట్ & ముంబాయి హైవే ఫేసింగ్‌లో near జహీరాబాద్ NIMZ, ఎయిర్‌పోర్ట్, దగ్గరలో గేటెడ్ కమ్యూనిటీ అప్రూవ్డ్ ప్లాట్స్. ✆ 8897863297/ 9652443666.

నాదర్‌గుల్, అల్మాస్‌గూడ, కొహెడ, బాటసింగారం, ఇబ్రహీంపట్నం, జనహర్ష, శ్రీమిత్ర, జనచైతన్య, సుచిరిండియా, N.S.రోడ్, విజయవాడ హైవే రోడ్‌లలో గల ప్లాట్స్ కొనబడును. ✆ 9849041469/ 9346041469

కేవలం రూ:2,99,000/-లకే 150 చ॥గ॥ ఇంటి స్థలం శ్రీగంధం, మలబార్, వేప, ఎర్రచందనం, ప్లాంటేషన్‌తో (రామోజీ ఫిల్మ్‌సిటి) చౌటుప్పల్ టౌన్‌లో 9948078062, 9989832727.

ఉప్పరపల్లి హుడా ప్లాట్ 272 చ.గ ఉత్తరం ఫేసింగ్, కాంపౌండ్ వాల్. ఈశాన్యం స్లోప్ పర్ఫెక్ట్ వాస్తు కాంక్రీట్ రోడ్ వెంటనే ఇల్లు కట్టుకోవచ్చు. చుట్టుపక్కల అన్ని బిల్డింగ్స్‌తో పూర్తిగా డెవలప్ అయిన ప్లాన్డ్ హుడా లేఔట్. 08975768877/ 08605000905

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

బెంగళూరు హైవే షాద్‌నగర్‌లో Jhonson & Jhonson, SEZ మరియు రామలింగేశ్వర స్వామి Temple కి అతి దగ్గరలో DTCP Approved Layout గేటెడ్ కమ్యూనిటిలో అన్ని Dev తో 147, 193 గ॥ల ప్లాట్లు EMI Facility కలదు. సంప్ర: 7036313131.

ఎయిర్‌పోర్టు దగ్గర ఔటర్ రింగురోడ్డుకు 3 కి.మీ. ప్లాట్లు 600 గ॥లు గేటెడ్ కమ్యూనిటీ 40 Ft రోడ్డు. 9885901138, 9989811138.

ఎయిర్‌పోర్టు దగ్గర 320, 200 చ॥గ॥లు ప్లాటు రింగురోడ్డుకు 3 కి.మీ. ధర Rs. 3000/- Sq.Yd. ఇల్లు కట్టుకోవచ్చు. 7013630579, 8185045778.


L.B.నగర్, మన్సురాబాద్, హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్, తుర్కాన్‌పేట్ ఏరియాలలో ప్లాట్లు అమ్మబడును, కొనబడును. ✆ 9959965789/ 9849358555

WANTED

ఎకరానికి 4-5 లక్షల చొప్పున 3-5 ఎకరాల వ్యవసాయ భూమి కొనుగోలు కావలెను. సంప్రదించండి. M: 8790696329.

LEASE / SALE

Shivam 'X' Road Usha Kiran Arcade 3B/R, 2000sft, 3rd Flr & 2B/R, 1100sft, 4th Flr with all Facilities, Dr. Ranga ✆ 9440264541/ 8639661573.



Malkajgiri Nr Andrabank P.V.N Colony 3BHK GF Indp. House 1500 SFT 100% V. 24 Hrs Water Rs.15K. Rent. ✆ 9908652361/ 8374553322

3BHK 1500sft E/F Flat With Chimney, Geyser, Modular Kitchen, Puja, Carpark For Rent In Kushaiguda. ✆ 9384804441

Amberpet Main Road CPL Opp: Bustop, 3BHK E/F Carpark, Cup BDS, Suitable For Dctr's, Engr's, Offic/ Familys 8309984456 / 8897534511

SR NAGAR 2BHK 14000/- , 1BHK 10500/- For Rent. East Facing. Close To Bus Stops & Metro Stop. H.No.333/2RT. ✆ 8801150220

2 B/R Apt. with Car parking at SRK Towers Rd. No. 4, Mamathanagar Colony, Nagole, Hyd. ✆ 92957 07350, 81212 74448.



Manual Lathe Operators With 2 Years Experience Must Know Vernier Readings, Micrometer Readings, Threading, CUBIC TRANSMISSIONS PVT.LTD. Pashamylaram Indl. Park, -Hyderabad, Contact No's. 9908143639, 7729915299.

CarolineInfo, Wanted Receptionist(F), Graduate, good English Skills, age < 24 , Conact No: 8142612612,

Wanted Managers for Security Agency Sec-Bad Area. Age below 45yr. Exp: 10yrs Salary 25000/- + Other Allowances. ✆ 9618739150 / 040-27740025

Wanted Sales Boy for Field Work and Accountant for a Reputed Company in Tandur Vikarabad Dist. Cont: Ph No. 9848065084, 9885785785

Wanted Research Assistants (Fresh/ Exp.1-2yrs) for Medmanor R&D Division at IKP Shameerpet, Q:M.Sc (Micro BIology/ Bio Technology) cv to:hr.corp@medmanor.in

Wanted Experience TVS Mechanics & Sales Executives. Good Salary + Incentives. Con: Welldone Motors, Langer House, 9849411567.

Wanted Operators Sewage Treatment Plants, గచ్చిబౌలి ఏరియాలో పనిచేయుటకు 10th (పాస్/ ఫెయిల్), ITI, 2 సం॥ రాలు అనుభవం కలిగిన " ఆపరేటర్స్ " కావలెను. సంప్రదించండి. ✆ 8499981122/ 9951122232

లింగంపల్లిలోని ఇంటర్నేషనల్ స్కూల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, హెవీలైసెన్స్ డ్రైవర్లు, హౌస్‌కీపింగ్ లేడీస్, మరియు క్లీనర్లు కావలెను. ✆ 9010260145/ 9640200010/ 9666777108.

షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమములో పనిచేయుటకు లేడీ ఆఫీస్ అసిస్టెంట్స్, లేడి వంట మనుషులు, లేడీకేర్ టేకర్స్, నర్సులు, ఆయాలు, భార్యభర్తలు కావలెను. ✆ 9246585901/ 9391036931.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌లో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం.లు, మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95151 19570, 98493 26690.

ప్రముఖ సర్వేసంస్థలో 2 సంవత్సరాల వరకు సామాజిక, రాజకీయ అవగాహన ఉన్న వ్యక్తులు, సంస్థలు కావలెను. Qly: డిగ్రీ & ఎబో సం॥ప్ర॥ 7337409798/ 9640498417

హైదరాబాద్‌లోని ఒక చిన్న కుటుంబానికి ఇంటిలో ఉండి పసిబిడ్డను చూసుకోవటానికి మరియు వంట చేయటానికి ఇద్దరు మహిళలు కావలెను. వయసు 30 సం॥లు, అనుభవం 2-3 సం॥లు, జీతము: 10,000 - 12,000, 9848069663కు కాల్ చేయండి.

ప్రాణ జ్ఞాన సంస్థనందు పనిచేయుటకు లేడీ స్టాఫ్ కావలెను. Quf: 10th, డిగ్రీ, Age: 30 సం॥లోపు. హైదరాబాద్, Contact Cell: 94945 53030.

ఆయా, వార్డ్‌బాయ్స్, ANM & GNM లు హైదరాబాద్‌లో గల అభయ ఓల్డేజ్ హోంలో పనిచేయుటకు కావలెను. జీ॥ 8 వేల నుండి. + భోజనం+ వసతి 9391771029/ 9603571029

ప్రముఖ ఫర్నిచర్ ఫ్యాక్టరీనందు వర్క్ చేయుటకు CNC మెషిన్ & BEAM SAW మెషిన్ ఆపరేటర్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. రాజమండ్రి, ✆ 99897 77267, 91604 53995.

అకౌంటెంట్స్, స్టోర్స్, క్రషర్, వేబ్రిడ్జి సూపర్‌వైజర్స్, డ్రైవర్స్, లోడర్ & ప్రొక్లెన్ ఆపరేటర్స్ మహారాష్ట్ర & ఆంధ్రలో గల క్రషర్లో కావలెను. 9398021540 gvcpll@gmail.com

ఒక ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపని మెడ్చెల్ భువనగిరిలలో HMDA లేఅవుట్ మార్కెటింగ్ చేయుటకు యువతి/ యువకులు, ఇన్సూరెన్సు ఏజెంట్స్ కా॥ ✆ 9010767052

వికలాంగులకు ట్రైనింగ్ మరియు ఉద్యోగ అవకాశాలు, Qly: Min SSC, Age: 18-35y @ అమీర్‌పేట్ హైద్రాబాద్ ✆ 7331103924

ఫాస్ట్‌ఫుడ్ మాస్టర్స్ మణికొండలోని టిఫిన్స్ & ఫాస్ట్‌ఫుడ్ హోటల్‌లో పనిచేయుటకు కావలెను. జీతం + వసతి + భోజనం కలదు. ✆ 7075451111

FACULTY / TEACHERS

అనూస్ IIT/ MEDICINE అకాడమీ హైస్కూల్, జూనియర్ కళాశాలలో పనిచేయుటకు అనుభవం కలిగిన Foundation Teachers, Lecturers (MPC-BiPC) కావలెను. Sal: 25K-1 Lakh. 30 ఎకరాల హాస్టల్ క్యాంపస్‌లో భోజన వసతి. Resume: careersatannus@gmail.com Ph: 8985555585.

MARKETING / SALES

Urgently looking for Sales Representatives Male & Female (4) Female Office In-charge (1). Venue: Parvathapur, Uppal. Cell: 7095968183, 9849311442. Forward your resumes to: ckenterprisests@gmail.com.

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకోండి. Ph: 9701763388

MEDICAL

Wanted M.S. Ortho Surgeon and B.Sc GNM or ANM Nurses for 50 Bed Multi Speciality Hospital Accommodation with Attractive Salary. Cont: 91820 95551.

Wanted Nurse With Experience In Labour Room And O.T For Hospital At Zaheerabad, Sangareddy District. Accomodation & Good Salary Provided. Contact: 7382047272



శిరిడి, కొల్హాపూర్, మహాలక్ష్మీ, పండరీపూర్, త్రయంబకం, ఘృష్ణేశ్వర్, పరళి వైద్యనాథ్, జౌండా నాగనాథ్, భీమశంకర్ + 20 క్షేత్రములు జనవరి 30న, లక్ష్మీ టూర్స్: 98662 46466.

శివరాత్రికి రామేశ్వర జ్యోతిర్లింగ దర్శనం, త్రివేద్రం, మధురై, కన్యాకుమారి, తంజావూరు, శ్రీరంగం + 30 క్షేత్రాంల దక్షిణ యాత్ర ఫిబ్రవరి 8న లక్ష్మీ టూర్స్: 98662 46466.

18/1 & 13/2 కాశీ 1/2 గంగా సాగర్ & కామఖ్య 16/2 & 23/3 రామేశ్వరం 19/2 పంచ ద్వా॥ 20/2 & 6/3 దివ్య దే॥ 5/2 & 13/3 కేరళ + శబరి, 26/4 చార్‌దాం, సాయి చరణ్ ✆ 93983 36779.

18-1 గంగాసాగర్ 22 యా॥ 15 రో॥ 21,500/- 22-2 85 వైష్ణవ దివ్య దేశాలు, 18 రో॥ 26-3 అష్ట జ్యోతిర్లింగాలు పంచద్వారకాలు 18 రో॥ 16/6 చార్‌ధామ్ 15 రో॥ 18 యా॥. భాస్కర్రావు 9848486847

గోవా, కర్ణాటక టూర్ గోకర్ణ శృంగేరి, ధర్మస్థలి, కుక్కి, ముకాంబికా, బేలూరు, ఉడిపి, హంపి, మైసూరు, బెంగుళూరు, త్రిశక్తి పీఠాలతో 20 క్షే॥ జనవరి 19న. లక్ష్మీ టూర్స్. ✆ 98662 46466.

శివోహం వారి ఛార్‌ధామ్ 15 రో॥ రూ. 24 వేలు, అమర్‌నాథ్ 15 రో॥ 15 వేలు, 21 వేలు. శివరాత్రికి కాశీ బస్సుయాత్ర. 20 క్షే॥ 5/2 రూ. 14 వేలు, ముక్తినాథ్ 15 రో॥ రూ. 17 వేలు. కర్ణాటక - బెంగుళూరు 11 క్షే॥ రూ. 14 వేలు. ✆ 83099 30218.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

భార్య మృతికి కారకుడైన భర్తకు ఏడేళ్ల జైలు

వికారాబాద్, న్యూస్‌టుడే: అదనపు కట్నం వేధింపులు భరించలేక పురుగుల మందు తాగి భార్య ఆత్మహత్య చేసుకున్న కేసులో భర్తకు ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ వికారాబాద్ జిల్లా అదనపు న్యాయమూర్తి కొల్ల రంగారావు శనివారం తీర్పు వెలువరించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మొగిలి శుక్రవర్ధన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బంట్వారం మండలం బొప్పారం గ్రామానికి చెందిన మమత(20) వివాహం 2012లో జరిగింది. అదనపు కట్నం కోసం భర్త ఎల్లప్ప వేధింపులకు గురిచేయగా, 11 మే 2012న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు బంట్వారం పోలీసులు కేసు నమోదు చేశారు. న్యాయస్థానంలో వాదోపవాదాలు విన్న న్యాయమూర్తి భర్త వేధింపుల కారణంగానే భార్య మృతి చెందిందని నిర్ధారణ కావడంతో ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

అక్కను హత్య చేసిన చెల్లికి జీవితఖైదు

వికారాబాద్, న్యూస్‌టుడే: ఆస్తి తగాదా విషయమై అక్కపై కిరోసిన్ పోసి నిప్పంటించి హత్య చేసిన చెల్లెలకు జీవితఖైదు విధిస్తూ వికారాబాద్ జిల్లా అదనపు న్యాయమూర్తి కొల్ల రంగారావు శనివారం తీర్పు వెలువరించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మొగిలి శుక్రవర్ధన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తాండూర్ మండలం సాయిపూర్‌లో ఉంటున్న అంజిలమ్మ(38)తో చెల్లెలు రాములమ్మ ఆస్తి విషయమై గొడవపడి 13 ఏప్రిల్ 2011న ఒంటిపై కిరోసిన్ పోసి నిప్పంటించింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాండూరు పోలీసులు కేసు నమోదు చేశారు. తీవ్రంగా కాలిన గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అంజిలమ్మ మృతి చెందింది. ఈ కేసులో వాదోపవాదాలు విన్న న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో రాములమ్మకు జీవితఖైదు, రూ.2 వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

లొంగిపోయిన నేరస్థులకు వృత్తివిద్యల్లో శిక్షణ

ఆసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: మల్లేపల్లి, అఫ్జల్‌సాగర్, మాంగార్‌బస్తీల్లో రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధి కేవీఎల్ నరసింహ మూర్తి, ఇతర అధికారులు పర్యటించారు. బస్తీకి చెందిన 40 మంది నేరస్థులు ఇటీవల పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరికి పునరావాసం కల్పించడంలో భాగంగా ఈ బృందం ఇక్కడ పర్యటించింది. బస్తీకి బ్యాంకుల అధికారులు వచ్చి ఖాతాలు తెరిపించనున్నట్లు మూర్తి తెలిపారు. ఇక్కడ ప్రజల ఆసక్తి మేరకు వృత్తి కోర్సుల్లో శిక్షణ ఇప్పించి, రుణాలు ఇచ్చే ఏర్పాట్లు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో వసతుల కల్పన, కుర్చీలు, బెంచీలను ఏర్పాటు చేస్తానని లయన్స్ క్లబ్ ప్రతినిధి కమల్ కుమార్ తెలిపారు. హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ మధుకరస్వామి, లయన్స్ ప్రతినిధులు విద్యాభూషణ్, ఆనంద్‌రాణా, హరి తదితరులు పాల్గొన్నారు.

కుల ధ్రువీకరణ పత్రాల పంపిణీ...

మాంగార్‌బస్తీ ప్రజలు ఎస్సీ జాబితాలోని మాంగోడి కులానికి చెందిన వారు. ఈ కులానికి చెందిన ధ్రువీకరణ పత్రాలను ఆర్డీవో జారీ చేస్తారు. ఈ పత్రాలు పొందేందుకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ మధుకర స్వామి, ఆర్డీవో చంద్రకళ, ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వారం క్రితం దరఖాస్తులు చేయగా, విచారణ జరిపి 40 మందికి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారు. ఈ పత్రాలను పోలీసులు ప్రజలకు అందజేశారు.

పుస్తక పఠనం.. సాంకేతిక వినియోగం!

(మొదటిపేజీ తరువాయి) వసతి గృహాలు, కళాశాలల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేశారు. దీంతో మూడు లక్షల పుస్తకాలు విద్యార్థులకు అందుబాటులోకి రానున్నాయి. ఇందులో పాఠ్యపుస్తకాలతో పాటు అన్ని రకాలవి ఉండనున్నాయి. దీంతో పాటు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచనున్నారు. సైన్స్ పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన పరికరాలను ఏర్పాటు చేయనున్నారు. రూ.2.40లక్షల సామగ్రిని అందుబాటులోకి తీసుకరానున్నారు.

టీ సాట్ నిపుణ ఛానెల్

పాఠ్యాంశాన్ని వినడంతోపాటు, చిత్రాల రూపంలో చూస్తే ఆ అంశం మెదడులో నిక్షిప్తం అవుతుందని భావించిన అధికారులు వసతి గృహాల్లో ఎల్ఈడీ టీవీలను ఏర్పాటు చేయించి టీ సాట్ నిపుణ ఛానెల్‌కు అనుసంధానం చేశారు. దీంతో ప్రతి రోజు ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు వివిధ పాఠ్యాంశాలను వినేందుకు అవకాశం ఉంటుంది. ఆరు నుంచి పదో తరగతికి సంబంధించిన పాఠ్యాంశాలు ఇందులో బోధన ఉంటుంది. వ్యవసాయ మెలకువలు, పత్తి సాగు, కరెంట్ అఫైర్స్ తదితర వాటిని ఇందులో చూసేందుకు అవకాశం కల్పించారు. ఇతర ప్రసారాలు ఇందులో రావు. విద్యార్థులకు సంబంధించినవి మాత్రమే ఇందులో వచ్చేలా ఏర్పాట్లు చేశారు. విద్యుత్తు లేని సమయంలో సౌర విద్యుత్తు ద్వారా ప్రసారం కావడం ఈ ఛానెల్ ప్రత్యేకత.

వారేరి.. రారేమీ!

(మొదటిపేజీ తరువాయి) తమ వివరాలు నమోదు చేసుకున్నారు. అయితే ఈ సందర్భంగా వికారాబాద్‌లో 1,262 మంది, తాండూరులో 1,530 మంది లబ్ధిదారులు కలిపి మొత్తం 2,792 మంది వివరాలు అందలేదు.

వీరు ఏమయ్యారో..: దీంతో వీరు ఏమైనట్లు అన్న కోణంలో అధికారులు విచారణ చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే రెండు పురపాలక సంఘాల్లోనూ ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేసి ఇంటింటి సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. దీంతో లబ్ధిదారు చిరునామాలకు వెళ్తూ సిబ్బంది వెళ్లి సదరు వ్యక్తికి అందుబాటులో ఉంటే ఆసరా పింఛను వస్తుందా, లేదా, ఒక వేళ పింఛను సొమ్ము బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని అంటే ఆ వ్యక్తి వివరాలు నమోదు చేసుకుంటారు. ఒక వేళ అధికారుల వద్ద ఉన్న చిరునామాల్లో లబ్ధిదారులు లేనట్లయితే ఇరుగుపొరుగు వారితో సమాచారం సేకరించేందుకు సిద్ధమవుతున్నారు. స్థానికంగా ఉంటున్నారా.. ఎక్కడికైనా వలస వెళ్లారా.. తదితర అంశాలపైనా దృష్టిసారిస్తున్నారు. అసలు పూర్తిగా అటువంటి లబ్ధిదారుడే ఇక్కడ లేరని తేలితే వెంటనే పింఛన్ జాబితాల నుంచి సదరు వ్యక్తి వివరాలు తొలగించేందుకు సన్నద్ధమవుతున్నారు.



విక్రయించేందుకు ఎదురు చూస్తున్న రైతులు



మొక్కజొన్నలపై టార్పాలిన్లు కప్పి ఇలా

మొక్కజొన్న కొనుగోళ్లపై నీలినీడలు

మోమిన్‌పేట, న్యూస్‌టుడే: మొక్కజొన్న కొనుగోళ్లు నిలిపివేస్తామని అధికారులు పేర్కొనడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మండలంలోని మోమిన్‌పేట, మేకవనంపల్లి గ్రామాల్లోని సహకార సంఘాల్లో రైతుల నుంచి మొక్కజొన్నలను కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కనీసం నెలరోజులు కాలేదు. అధికారులు ఈనెల 31 నుంచి కొనుగోలు చేయమని చెబుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు తాము పండించిన పంటలో ఇప్పటి వరకు కనీసం సగమైనా విక్రయించలేదు. ప్రభుత్వం కొనుగోలు చేస్తే క్వింటాలుకు రూ.1425 చొప్పున ధర చెల్లిస్తారు. దళారులు కేవలం రూ.1200 మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. ఇందులో కమీషన్లు దండుకుంటున్నారు. దళారుల బారిన పడకుండా కొనుగోలు కేంద్రాలలో విక్రయిద్దామని ఆశించిన తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. దళారులకు విక్రయించుకుని తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని వాపోతున్నారు. కొనుగోళ్లు ఆపివేసే

అయోమయంలో రైతులు

విషయం తెలిసిన కొందరు రైతులు మోమిన్‌పేట సహకార సంఘం కొనుగోలు కేంద్రానికి దిగుబడులు తీసుకొచ్చి మూడు రోజులుగా వేచి చూస్తున్నారు. అధికారులు తూకం వేయకపోవడంతో రాత్రి, పగలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మొక్కజొన్న కొనుగోలు గడువు పొడిగించాలని కోరుతున్నారు.

హోటల్ పైనుంచి దూకి బాలుడి ఆత్మహత్య

నారాయణగూడ, న్యూస్‌టుడే: రాత్రి వేళ విధులు ముగించుకొని, తోటి కార్మికులు, బంధువులతో కలిసి సరదాగా కబుర్లు చెబుతూ.. వారంతా చూస్తుండగానే.. ఓ బాలుడు తాజ్‌మహల్ హోటల్ (నారాయణగూడ) ఐదో అంతస్తుపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆలస్యంగా వెలుగుచూసిన సంఘటన నారాయణగూడ పోలీసు ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. మృతుడు బాలుడు కావడంతో తాజ్‌మహల్ యాజమాన్యం కూడా విషయం బయటకు పొక్కకుండా దాటి పెట్టే ప్రయత్నం చేసింది. నారాయణగూడ ఇన్‌స్పెక్టర్ బి.రవీందర్, ఎస్సై దయాకర్‌రెడ్డి కథనం ప్రకారం.. ఒడిశాకు చెందిన లాచయ్య పాత్ర (17) వారం రోజుల క్రితం హైదరాబాద్‌కు వచ్చాడు. తన బంధువులు, స్నేహితులు పని చేస్తున్న నారాయణగూడలోని తాజ్‌మహల్‌లో హోటల్‌లో టేబుళ్ల శుభ్రం చేసే పనిలో కుదిరాడు. రెండు, మూడు రోజులుగా ఎవరితో మాట్లాడకుండా ముభావంగా ఉంటున్నాడని తోటి కార్మికులు తెలిపారు. శుక్రవారం ఒంట్లో నలతగా ఉందని, కాస్సేపు విశ్రాంతి తీసుకుంటున్నాని లాచయ్య తన యాజమాన్యం అనుమతితో హోటల్‌లోని ఐదో అంతస్తులో కార్మికుల కోసం కేటాయించిన వసతి గృహంలోకి వెళ్లాడు. సాయంత్రం విధులు ముగించుకొని వచ్చిన తన తోటి స్నేహితులు, బంధువులతో కలిసి సరదాగా కబుర్లు చెబుతూనే లేచి నెమ్మదిగా వెళ్లి.. ఆ తర్వాత ఒక్కసారిగా పరుగు అందుకుని హోటల్ ఐదంతస్తుల నుంచి దూకేశాడు. స్నేహితులు తేరుకొనే లోపే ఘోరం జరిగిపోయింది. వెంటనే లాచయ్యను అంబులెన్స్‌లో గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడిక్కడే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. హోటల్ యజమాన్యం మాత్రం విషయాన్ని గోప్యంగా ఉంచింది. శుక్రవారం రాత్రి 3:30 గంటలకు (శనివారం తెల్లవారుజామున) గాంధీ ఆసుపత్రి నుంచి నారాయణగూడ పోలీసులకు లాచయ్య గురించి సమాచారం అందింది. కేసు విచారణ మొదలుపెట్టారు. ఇంటిపై బెంగ పెట్టుకుని ఇలా చేసి ఉంటాడని కార్మికులు, బంధువులు వివరించినట్లు ఎస్సై దయాకర్ రెడ్డి తెలిపారు.

ఎన్నికల వ్యయం పారదర్శకం..!

(మొదటిపేజీ తరువాయి) నూతనంగా ఏర్పాటుకానున్న వాటికి సైతం ఎన్నికలు జరగనున్నట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లా ఉన్నతాధికారులు ఎన్నికల ఏర్పాట్లపై ఆరా తీస్తున్నారు. కొత్త పంచాయతీలు ఎన్ని, పాతవి ఎన్ని, బ్యాలెట్ బాక్సుల అవసరం, అధికారుల నియామకమేలా అన్న తదితర అంశాలపై పరిశీలనలో ఉన్నారు. జిల్లా పంచాయతీ అధికారులు వివిధ మండలాల నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా 53 పంచాయతీలు నూతనంగా ఏర్పాటు కావాలని కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల నిర్వహణ తీరుపైనా ఇక్కడి అధికారులు అధ్యయనం చేసి వచ్చారు.

పేదలకు అవకాశం: *సునీత, మండల మహిళా సమాఖ్య కోశాధికారి, పరిగి*

ఎన్నికల వ్యయం పారదర్శకంగా ఉండే విధంగా ఎన్నికల సంఘం తీసుకుంటున్న చర్యలు హర్షణీయం. డబ్బున్న వ్యక్తులు ఎంతో ఖర్చు చేసి ఓటర్లను ప్రభావితం చేయడంతో పేద అభ్యర్థులకు అవకాశం లేకుండా పోతోంది. ఇలాంటి సమయంలో అసలు పేదలు ఎన్నికల్లో నిలబడేందుకు ముందుకు రాకుండా పోతున్న ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. అభ్యర్థి ఖర్చులు ప్రత్యర్థులు చూసే విధంగా వస్తున్న నిబంధనలు హర్షణీయం, ఆహ్వానించదగ్గ పరిణామం.

సంస్కరణలు ఎంతో అవసరం: *ఎస్.భాస్కర్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు*

ఎన్నికల నిర్వహణ విధానంలో తెలంగాణ ఎన్నికల కమిషన్ తీసుకుంటున్న చర్యలు హర్షణీయం. ఎన్నికలు మొత్తంగా స్వేచ్ఛగా, సజావుగా, పారదర్శకంగా జరిగే విధంగా ఉంటేనే ప్రజాస్వామ్యం పట్ల ప్రజలకు నమ్మకం కలుగుతుంది. ఎన్నికల సమయంలో అభ్యర్థులు నిబంధనలకు విరుద్ధంగా గీత దాటితే వేటు వేయాలి. అభ్యర్థులు నిత్యం చేస్తున్న ఖర్చు ఒకరికి మరొకరికి తెలిస్తేనే కాస్త భయం అన్నది ఉంటుంది. నియమానికి లోబడి ఖర్చు చేసేందుకు వీలు కలుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ విధానంలోనూ అనేక సంస్కరణలు తీసుకువచ్చి పంచాయతీరాజ్ చట్టాన్ని మరింత బలోపేతం చేయాలి. గ్రామస్థాయిలో సర్పంచే కీలకపాత్ర పోషించే విధంగా చర్యలు తీసుకోవాలి.

అభివృద్ధికి ఆస్కారం: *కె.విజయప్ప, మండల అభివృద్ధి అధికారి, పరిగి*

ఎన్నికల సంఘం తీసుకువస్తున్న మార్పులు ఒక విధంగా గ్రామాల అభివృద్ధికి ఆస్కారం కలుగుతుంది. ధన బలంతో గెలిస్తే చేసిన ఖర్చును తిరిగి రాబట్టుకునే ప్రయత్నాలు జరిగేందుకు అవకాశముంటుంది. తక్కువ ఖర్చుతో మంచి పాలనను అందించే వ్యక్తి గెలిస్తే సేవాభావంతో పనిచేసేందుకు ఇష్టపడతారు. లేదంటే ప్రజా సమస్యలు మరుగున పడి ప్రజలు ఇబ్బందులకు గురయ్యే ఆస్కారం ఉంటుంది. ఎన్నికల్లో మార్పులు అన్ని విధాలుగా మేలు చేకూరుస్తుంది.

ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితేనే ప్రగతి

(మొదటిపేజీ తరువాయి) వినియోగించుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని తెలిపారు. ఒక్కో విద్యార్థికి రెండు దుస్తుల చొప్పున కట్టాలని అన్నారు. అనంతరం బైరెడ్ సంస్థ డైరెక్టర్ ఏసేపు మాట్లాడుతూ గ్రామీణ ప్రజల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి ఉపాధి కల్పించడం తమ లక్ష్యమని చెప్పారు. మహిళలకు కుట్టు వృత్తి గౌరవప్రదమైనదని అన్నారు. ఉభయ రాష్ట్రాల సత్యసాయి సేవా సమితి అధ్యక్షుడు చలం మాట్లాడుతూ సేవ, ఆధ్యాత్మికత, మానవతా విలువలు నేర్పడం సంస్థ ఉద్దేశమన్నారు. సమితి ప్రతినిధి డాక్టర్ రామవేందర్‌రావు మాట్లాడుతూ కుట్టు శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన వారిని గ్రూపులుగా తయారు చేసి వారికి అండగా ఉంటామన్నారు. వారు కుట్టిన వాటికి మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో సమితి రాష్ట్ర సమన్వయకర్త కృష్ణకుమార్, రామకుచేల్, శ్రీనివాస్, రాష్ట్ర సేవాదళ్ ఇంఛార్జి నివేద, ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు మలిపెద్ది మేఘమాల, అరవింద్‌రావు, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దుల్లో అయిదు చెక్‌పోస్టులు

దౌల్తాబాద్, న్యూస్‌టుడే: జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో అయిదు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని ఎస్పీ అన్నారు. దౌల్తాబాద్ ఠాణాను ఆమె శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కొడంగల్ ప్రాంతం రావల్‌పల్లి సమీపంలో కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో అన్ని శాఖల అధికారులతో కలిసి చెక్‌పోస్టు ఏర్పాటు చేస్తామన్నారు. బియ్యం, ఇసుక, గ్యాస్, అంతర్ రాష్ట్ర దొంగల ముఠా వంటి నేరాలను అడ్డుకునేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో దౌల్తాబాద్ ఠాణా ఆదర్శమని కొనియాడి సిబ్బందిని అభినందించారు. మొదట ఆమె ఠాణా పరిసర ప్రాంతాలను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఆవరణలో ఎస్సై చంద్రశేఖర్, సీఐ శంకర్‌లతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి ఎస్సై పనితీరును అభినందించారు. మండలంలో పనిచేస్తున్న గ్రామ పోలీస్ వ్యవస్థ పనితీరును ఆమె అభినందించారు. మండలాన్ని జిల్లాలో ఆదర్శ మండలంగా ఎంపిక చేసి గ్రామ సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. దీంతో ఎప్పటికపుడు గ్రామ సమాచారం తెలుసుకోవడంతో పాటు ఏ సమస్య ఏర్పడినా వెంటనే పరిష్కరించే వీలుంటుందన్నారు.



రోటోవేటర్



పరికరంతో పత్తి తీతపై అవగాహన కల్పిస్తున్న సీసీఐ అధికారులు (పాతచిత్రం)

యాంత్రీకరణమే

అందని పరికరాలు

నిధుల్లేక నీరసం

న్యూస్‌టుడే పరిగి

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాగు విధానంలో మార్పులు తీసుకురావడం, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందడం, కూలీల కొరతను అధిగమించడం వ్యవసాయ యాంత్రీకరణ పథకం ప్రధాన లక్ష్యం. ఈ పథకానికి ఈ ఏడాదీ బడ్జెట్ కేటాయింపులు లేకపోవడంతో రైతులకు ఇబ్బందులు తప్పలేదు. జిల్లా విభజన అనంతరం దాదాపు రూ.8కోట్లు మంజూరవుతాయని ఆశించిన రైతులకు తీవ్ర నిరాశే మిగిలింది. బహిరంగ విపణిలో వ్యవసాయ పరికరాల ధరలు ఆకాశన్నంటున్నాయి. జిల్లాలో కూలీలు కొరత తీవ్రంగా ఉంది. ఏటా కోట్లాది రూపాయల పత్తి పంట సకాలంలో తీయక నష్టపోతున్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన కూలీలను తీసుకొచ్చి పత్తిని తీయించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ‘న్యూస్‌టుడే’ కథనం.

వికారాబాద్, పరిగి, తాండూరు, కొడంగల్ నియోజకవర్గాల పరిధిలో సుమారు 1.69 లక్షల మంది చిన్న, సన్నకారు రైతులు ఉన్నారు. అధిక దిగుబడుల సాధనలో రైతుల మధ్య పెరుగుతున్న పోటీ అనారోగ్య వాతావరణానికి దారి తీస్తోంది. ఈక్రమంలో యాంత్రీకరణ పథకం ఎంతగానో దోహదపడుతుంది. అయితే నిధుల మంజూరు లేకపోవడంతో రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. చాలా మంది పాత పద్ధతులను అవలంబిస్తూ ఆశించిన దిగుబడులు రాక దిగాలు చెందుతున్నారు.

ముందుకు రాని కంపెనీలు

వ్యవసాయ శాఖకు నార్మల్ స్టేట్ ప్లాన్ (ఎన్ఎస్‌పీ), రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కేవీవై) పథకాల కింద యాంత్రీకరణకు నిధులు మంజూరు కావాల్సి ఉంది. 2016-17, 2017-18లో నిధులు అందలేదు. గతేడాది ఒక డివిజన్‌లో 30 ట్రాక్టర్లను అందజేశారు. నిధులు మంజూరవుతున్న సమయంలో ప్రైవేట్ కంపెనీలు రైతుల అవసరాలను తీర్చేందుకు పోటీపడ్డాయి. ముందుగా అందజేసి నిధులు విడుదలయ్యాక తీసుకునే కంపెనీలు కేటాయింపులు లేవని తెలిసి జాడలేకుండా పోయాయి. రెండు పథకాల కింద రోటోవేటర్లు, పిచికారీ యంత్రాలు, నాగళ్లు, విత్తన గొర్రు, నూర్పిడి యంత్రాలు, మినీ ట్రాక్టర్లు, తాడిపత్రిలు, తుంపర పరికరాలు, ఆయిల్ ఇంజిన్లు, పంట కోత యంత్రాలు సరఫరా కావాల్సి ఉంది. కేంద్రం మొండి చేయి చూపడంతో వీటి పంపిణీ ఆగిపోయింది. జిల్లాలో పత్తి రెండో విడత తీస్తున్నారు. గతంలో సీసీఐ అధికారులు పత్తిని తీసే యంత్రాలతో రైతులకు అవగాహన కల్పించారు. ఇది రైతులకు అనువుగా లేకపోవడంతో వారి నుంచి పెద్ద స్పందన కనిపించలేదు. మరింత సౌలభ్యంగా ఉండే వాటిని వినియోగంలోకి తీసుకురావాలని కోరినా తిరిగి వాటి జాడేలేదు.



వేరు సెనగ సాగుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు (పాతచిత్రం)



గొర్రు

కానరాని ప్రదర్శనలు

ప్రదర్శన క్షేత్రాల ద్వారా పంటల సాగులో అవగాహన కల్పించాలన్న ఆశయం నెరవేరడంలేదు. తగినన్ని నిధులు లేని కారణంగా జిల్లా వ్యవసాయాధికారులు ఇలాంటి కార్యక్రమాలను నామమాత్రంగానే కొనసాగిస్తున్నారు. అధికారుల స్వీయ పర్యవేక్షణలో పంటల సాగుతో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులను సాధించడంపై అవగాహన కల్పించాలి. ఇవేవీ ఆశించిన మేరకు ఈ ఏడాది చేపట్టలేదు. దీంతో తమకు తెలిసిన పద్ధతుల్లోనే సాగు పూర్తిచేశారు.

‘రుణమాఫీ’ ఆశ.. నిరాశ


రూ.23 కోట్ల కోసం ఎదురు చూపులే

న్యూస్‌టుడే, తాండూరు

జిల్లాలోని బ్యాంకుల్లో రూ.లక్ష వరకు రుణాలున్న రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం విడతల వారీగా చేసిన రుణమాఫీ ఈ ఏడాది పూర్తయింది. దీంతో ఆయా రైతులు సంతోషంగా ఉన్నారు. అయితే 2,700 మంది రైతులకు మాత్రం ఇంకా రుణాల మాఫీ వర్తించలేదు. వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకర్లు జాబితాను సిద్ధం చేసే సమయంలో వీరి పేర్లను గల్లంతు చేశారు. ఫలితంగా రుణమాఫీ డబ్బులు ఖాతాల్లో పడలేదు. దీంతో రుణంగా ఉన్న రూ.23 కోట్లపై వడ్డీ భారం పెరిగిపోతూనే ఉంది. దీంతో రుణమాఫీ విషయంలో రైతులు ఎమ్మెల్యేలు, మంత్రి, జిల్లా పాలనాధికారి, వ్యవసాయాధికారులకు మొరపెట్టుకున్నారు. దస్త్రం ఆర్థిక శాఖకు వెళ్లింది. సమస్య పరిష్కారమతుందని మంత్రి మహేందర్‌రెడ్డి సైతం ప్రకటించారు. ఈ ఏడాది అంతా ఆ రైతులు రుణమాఫీ నిధుల కోసం వేచి చూశారు. నేటికీ నిధులు విడుదల కాలేదు. పెద్దేముల్ మండలానికి చెందిన 1562 మంది రైతులకు రూ.9.70 కోట్లు, బషీరాబాద్ మండలానికి చెందిన 593 మందికి5.93 కోట్లు రుణమాఫీ కావాల్సి ఉంది. కాగ్ సైతం సైతం నివేదికను సమర్పించినా మాఫీ మాత్రం జరగక పోవడంతో రైతులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

న్యూస్‌టుడే–తాండూరు, వికారాబాద్, దోమ

వ్యవసాయ ఆధారిత జిల్లాలో ఈ ఏడాది ప్రధాన పంటల సాగు కాస్త మెరుగ్గానే సాగిపోయింది. దిగుబడులు ఒకింత బాగానే రావడంతో రైతుల మోములో సంతోషం కనిపిస్తోంది. ప్రణాళిక ప్రకారం ప్రభుత్వం స్పందించడం, వాతావరణం అనుకూలించడంతో అన్నదాతలు అనుకున్న స్థాయిలో దిగుబడులు పొందారు. ముఖ్యంగా కంది కళకళలాడగా.. వరి రైతులు మాత్రం సుడిదోమతో ఇబ్బంది పడ్డారు. మిగిలిన పంటల దిగుబడులు సాధారణంగా వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ‘పంటల సాగు’ తీరుతెన్నులపై ‘న్యూస్‌టుడే’ ప్రత్యేక కథనం.



2017 జిల్లా వ్యవసాయ రంగం సింహావలోకనం

కంది కళకళ.. వరికి సుడి దోమ

➤ పత్తికి తప్పని నష్టాలు ➤ కాస్త మెరుగ్గా మిగిలిన పంటల దిగుబడులు

ఈ ఏడాది వానాకాలంలో పంటల సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ఎరువులు, విత్తనాలు అందుబాటులోకి తెచ్చింది. దీంతో తొలకరి వర్షాలు కురవగానే రైతులు విత్తనాలు వేశారు. జూన్, జులై నెలల్లో వేసిన విత్తనాలు మొలకెత్తినప్పటికీ కొన్ని రోజుల పాటు వర్షాభావ పరిస్థితులు ఆందోళన కలిగించాయి. అయితే సెప్టెంబరు, అక్టోబరు నెలలో కురిసి వర్షాలు సాగులో ఉన్న పైర్లకు జీవం పోశాయి.

జిల్లా వ్యాప్తంగా 18 మండలాల్లో 2.17 లక్షల హెక్టార్ల పంటలు సాగు చేయగా, 1.40 లక్షల హెక్టార్లలో కంది, పెసలు, మినుములు, పత్తి, మొక్కజొన్న, వరి సాగు చేశారు. వానాకాలం వరి సాధారణ విస్తీర్ణం 12,933 కాగా, 12082 హెక్టార్లలో సాగు చేశారు. దిగుబడులు చేతికి వచ్చే సమయంలో సుడిదోమ కారణంగా దిగుబడుల్లో 20 నుంచి 30 శాతం నష్ట పోవాల్సి వచ్చింది. పరిగి, దోమ ప్రాంతాల్లో రైతులు పంట ఎండిపోవడంతో నిప్పు పెట్టిన ఘటనలు చోటుచేసుకున్నాయి. ఎనిమిది వేల ఎకరాల్లో పంటకు నష్టం వాల్లింది. మిగిలి పంటల దిగుబడి సగానికి పైగా తగ్గిపోయింది. ఎకరానికి కేవలం 10 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు పౌరసరఫరాల శాఖ జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. క్వింటాలు ధాన్యానికి రూ.1590 చొప్పున చెల్లించి ఆదుకుంది. జిల్లా వ్యాప్తంగా రైతులు లక్ష క్వింటాళ్లకు పైగా ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించారు. జిల్లాలోని ఏడు వ్యవసాయ విపణిల్లో రైతులు రూ.752 కోట్ల విలువ చేసే దిగుబడులు విక్రయిస్తారని అధికారులు అంచనా వేశారు.

కంది.. సాధారణం కంటే ఎక్కువ..

జిల్లాలో ప్రధానమైన కంది పంటను ఈ ఏడాది రైతులు వానాకాలంలో 48,834 హెక్టార్లలో సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. అయితే రైతులు 60,981 హెక్టార్లలో సాగు చేశారు. జిల్లా వ్యాప్తంగా సాగులో ఉన్న కంది పంటలో సగం తాండూరు ప్రాంతంలోనే ఉంది. విత్తనాలు వేసిన నాటి నుంచి పైర్లు ఆశాజనకంగా ఉన్నాయి. జులై నెలలో తలెత్తిన వర్షాభావ పరిస్థితులు, అక్టోబరు నెలలో భారీ వర్షాలకు కొంత నష్టం వాటిల్లినా మిగిలిన పంట ఆశాజనకంగా వచ్చింది. ఈసారి చీడపీడలు పెద్దగా ఆశించకపోవడంతో పూత, కాత ఎక్కువగా వచ్చింది. డిసెంబరు నెల రెండో వారం నుంచి దిగుబడులు చేతికి అందుతున్నాయి. ఎకరం పొలంలో 4 నుంచి 8 క్వింటాళ్ల దిగుబడి వస్తోంది. ఈ లెక్కన జిల్లా వ్యాప్తంగా మొత్తం 82000 టన్నుల దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ప్రస్తుతం డబ్బులు అత్యవసరమైన రైతుల నుంచి వ్యాపారులు క్వింటాలు కందులను రూ.3,500 నుంచి రూ,4900 లోపే కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం క్వింటాలు కందులకు రూ.5,450 మద్దతు ధర కల్పించింది. తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్, మర్పల్లి, కోట్‌పల్లి, బషీరాబాద్‌లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. జనవరి నెల 1వ తేదీ తర్వాత కేంద్రాల్లో కందులను కొనుగోలు చేయనున్నారు.

ఈసారి రికార్డు స్థాయి ఉత్పత్తులు

– డాక్టర్ సుధాకర్, వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త, తాండూరు

2017లో జిల్లాలో అన్ని పంటల సాగు ఆశాజనకంగా ఉంది. దిగుబడులు కూడా రికార్డు స్థాయిలో ఉన్నాయి. ప్రదానమైన కంది పంట దిగుబడి గతంలో ఎన్నడూ లేని విధంగా వస్తోంది. పెసలు, మినుము బాగుంది. వరి సుడిదోమ కారణంగా కొంత పాడైంది.

మురిపించిన పెసలు, మినుము..చెరకు

పెసలు, మినుము పప్పు ధాన్యాలు సైతం సాధారణం కంటే ఎక్కువగానే సాగుయ్యాయి. పెసలు 9,103 హెక్టార్లకు గాను 9,508 హెక్టార్లు, మినుములు 5,359 హెక్టార్లకు గాను 6,0981 హెక్టార్లలో సాగు చేశారు. ఈ దిగుబడులు ఆగస్టు నెలాఖరు నుంచే చేతికి అందాయి. క్వింటాలుకు వ్యాపారులు రూ. 3,000 నుంచి రూ.4000 చెల్లించి కొనుగోలు చేశారు. కేంద్రప్రభుత్వ పరిధిలోని నాఫెడ్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించింది. క్వింటాలు పెసలుకు రూ.5,400, మినుములకు రూ.5,575 చొప్పున చెల్లించింది. తాండూరు, వికారాబాద్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రూ.20 కోట్ల విలువ చేసే ఉత్పత్తులను రైతులు విక్రయించారు. ఇవి కాకుండా విపణిల్లో మరో రూ.10 కోట్లకు పైబడి విలువ చేసిన ఉత్పత్తులను విక్రయించి ఆర్థికంగా లాభపడ్డారు. బోర్లు, బావుల ఆధారంగా 1065 హెక్టార్ల చెరకు సాధారణ సాగుకు 1151 హెక్టార్లను సాగు చేశారు. ప్రస్తుతం కోతలు ప్రారంబమయ్యాయి. టన్ను చెరకకు మద్దతు ధర రూ.3050 చొప్పున వస్తోంది.



విక్రయమైన మినుములు

జిల్లాలో పంటల తీరు ఇలా..

పంట	సాధారణ విస్తీర్ణం (హెక్టార్ల)	సాగు విస్తీర్ణం (హెక్టార్ల)	సగటు దిగుబడి (కింటాళ్లు)	మద్దతుధర
కంది	48,834	60,981	4–8	5,450
పెసర	9,103	9,508	4–5	5,400
మినుము	5,359	6,0981	4–5	5,575
చెరకు	1065	1151	40 టన్నులు	3050
పత్తి	38,934	30,790	3–4	4,320
మక్కలు	28,748	36,690	16	1425
వరి	12,933	12082	10	1590



పత్తి రైతుల పరేషాన్

ఈసారి పత్తి రైతుల పరిస్థితి ఆగమాగం అయ్యింది. దిగుబడులు వచ్చే సమయంలో భారీ వర్షాలు కురవడంతో తెల్ల రంగులో ఉన్న పత్తి నల్లగా మారింది. మొక్కలకు పూత, కాయలు రాలిపోయాయి. దీంతో ఆశించిన స్థాయిలో దిగుబడులు రాలేదు. ఎకరాకు 10 క్వింటాళ్ల రావాల్సి ఉండగా 3 నుంచి 4 క్వింటాళ్లే వచ్చాయి. నాణ్యత లేదనే సాకుతో సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో మద్ధతు ధర లభించ లేదు. దీన్ని ప్రైవేటు వ్యాపారులు అనుకూలంగా మార్చుకుని రూ.3,000 నుంచి రూ.3,500 వరకే కొనుగోలు చేశారు. ప్రస్తుతం అమ్మకాలు పూర్తికాగా క్వింటాలు పత్తి రూ. 5,400 పలుకుతోంది. జిల్లా వ్యాప్తంగా 38,934 హెక్టార్ల సాధారణ సాగు కాగా, 30,790 హెక్టార్లలో పత్తి సాగు చేశారు.



మక్కలకు అనావృష్టి..

జిల్లాలో 84 వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేయగా, 20 శాతం పంటను రైతుల నష్టపోయారు. మొక్కజొన్న కంకి విడిచే దశలో నెల రోజుల పాటు వర్షాలు కురియకపోవడంతో కంకులు సరిగా రాలేదు. ఎకరాకు సగటున 20 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా, 16 క్వింటాళ్ల మాత్రమే వచ్చింది. బహిరంగ విపణిలో మొక్కజొన్న క్వింటాలు ధర రూ.1300 వరకు పలుకుతుండగా, సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో రూ.1425 చెల్లిస్తున్నారు.



దోమతో నష్టపోయిన వరికి నిప్పుపెట్టిన రైతులు



కూరగాయాలు మానలేదు..!

రైతులకు అందని రాయితీ విత్తనం

తప్పని రవాణా ఇక్కట్లు

న్యూస్‌టుడే, నవాబుపేట

ఈ ఏడాది కూరగాయల రైతులకు నిరాశే మిగిలింది. ప్రభుత్వం ఏటా ఉద్యాన శాఖ ద్వారా రైతులకు రాయితీపై అన్ని రకాల (మిర్చి మినహా) కూరగాయల విత్తనాలు వానాకాలం, యాసంగి సీజన్లలో సరఫరా చేసేది. ఈ ఏడాది రెండు పంట కాలాల్లో రైతులకు రాయితీపై విత్తనాలు పంపిణీ చేయలేదు. విత్తనాల పంపిణీకి కావాల్సిన నిధుల విడుదల చేయకపోవడంతో ఈ ఏడాది రైతులు బహిరంగ విపణిలో విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది.

కొత్తగా ఏర్పడిన వికారాబాద్ జిల్లా పూర్తిగా వ్యవసాయాధారితం. ఇక్కడి రైతులు ప్రధాన పంటలతో పాటు అన్ని రకాల కూరగాయలు, ఆకుకూరలు సాగుచేస్తుంటారు. పండించిన పంటలను హైదరాబాద్‌లోని విపణులకు తరలిస్తుంటారు. జిల్లాలోని వికారాబాద్, పరిగి, తాండూరు నియోజకవర్గాల్లోని మండలాల్లో గడిచిన వానాకాలం సీజన్‌లో 1755 ఎకరాల్లో కూరగాయలు సాగు చేయగా యాసంగిలో 37 వేల ఎకరాల్లో సాగు చేశారు. జిల్లాలో ఇంత పెద్ద మొత్తంలో కూరగాయలు సాగు చేస్తున్నా రైతులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి రాయితీలు అందడం లేదు. ఉమ్మడి జిల్లాలో ఖరీఫ్, రబీలో కలిపి ఒక రైతుకు రెండు హెక్టార్లకు విత్తనాల కోసం రూ.6వేల రాయితీ అందచేసేవారు. ఆకు కూరలు, క్యారెట్, బీట్‌రూట్, టమాట, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, వంకాయ, బెండ, ఉల్లి ఇతర విత్తనాలు రైతులకు రాయితీపై అందచేసేవారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు విత్తనాల రాయితీకి సంబంధించిన నిధులు విడుదల కాలేదు. దీంతో రైతులు ప్రైవేటు వ్యాపారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేయాల్సి వచ్చింది. ఫలితంగా పెట్టుబడి పెరిగి నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

వచ్చే నెలలో రాయితీ విడుదల కావచ్చు

– సంజయ్‌కుమార్, జిల్లా ఉద్యాన అధికారి



ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాయితీ కూరగాయల విత్తనాలు అందించేందుకు నిధులు విడుదల కాలేదు. మిర్చి మినహా అన్ని రకాల కూరగాయలు, ఆకుకూరల విత్తనాలను ఖరీఫ్, రబీ సీజన్లలో సరఫరా చేయాల్సి ఉంది. ఇలా రాకపోకవడంతో రైతుల కాస్త ఇబ్బంది పడిన మాట వాస్తవమే. రాయితీ నిధులు జనవరిలో విడుదలయ్యే అవకాశం ఉంది.

అమలుకాని హామీలు

ఎన్నో కష్టాలకు ఓర్చి పండించిన కూరగాయలను రవాణా చేసేందుకు బస్సులు, వాహనాల ఏర్పాటు, మనకూరగాయల కేంద్రాల ఏర్పాటు వంటి హామీలు నెరవేరలేదు. జిల్లాలో ప్రతి ఖరీఫ్ సీజన్‌లో నిత్యం 660-780 టన్నులు, యాసంగిలో 1400- 2000 టన్నుల వరకు కూరగాయలను రైతులు హైదరాబాద్ - సికింద్రాబాద్‌లలోని విపణులకు తీసుకువెళ్తారు. కూకట్‌పల్లి, మూసాపేట, బోయిన్‌పల్లి, ఎర్రగడ్డ విపణుల్లో విక్రయిస్తారు. అర్ధరాత్రివేళ కూరగాయల లోడుతో ప్రైవేటు వాహనాల్లో రైతులు ఆయా విపణులకు బయలుదేరుతారు. ఇలా వెళ్లేటపుపడు ప్రమాదాలు చోటుచేసుకున్న ఘటనలు న్నాయి. రైతులు పండించిన కూరగాయలు తరలించేందుకు గతంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించింది. కొన్నాళ్లకు ఆదాయం రావడం లేదంటూ ఆ బస్సులు నడపడం లేదు. దీంతో రైతులకు రవాణా ఖర్చుల భారం తప్పడం లేదు. రవాణా భారం లేకుండా రైతులు పండించిన పంటలను స్థానికంగానే విక్రయించుకునేలా ప్రభుత్వం గతంలో మన కూరగాయల కేంద్రాలను ప్రారంభించింది. ఇక్కడ గ్రేడింగ్ విధానంతో కేవలం మంచి కూరగాయలను మాత్రమే తీసుకోవడంతో రైతులు ఆయా కేంద్రాల్లో విక్రయించేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో మన కూరగాయల కేంద్రాలు పూర్తిగా మూతపడ్డాయి. వాటిని తెరిపించి గాడిన పెట్టే చర్యలు ఏమీ ఈ ఏడాదిలో జరగలేదు.

నెరవేరిన జలాశయం

పూర్తిస్థాయిలో నిండిన చెరువులు, కుంటలు

న్యూస్‌టుడే, తాండూరు

జిల్లాలోని ప్రధాన జలాశయాలు, చెరువులు, కుంటలు 2017లో జలకళను సంతరించుకున్నాయి. దీంతో రైతులకు నీటి ఇబ్బందుల ఎదురుకాలేదు. చెరువులు, కుంటలు, జలాశయాల్లో నీటి నిలువల వల్ల సమీప గ్రామాల్లోని వ్యవసాయ బోర్లు, బావులతో పాటు తాగునీటి వనరుల్లో భూగర్భ జల మట్టం గణనీయంగా పెరిగింది. జిల్లాలోని జలాశయాల తీరుపై ‘న్యూస్‌టుడే’ ప్రత్యేక కథనం.

- యాలాల మడంలం జుంటుపల్లి జలాశయంలో 25 అడుగుల నీటితో నిండి అలుగు పారింది. 2082 ఎకరాల ఆయకట్టుకు 1200 ఎకరాల్లో వరి, వేరు వేరు సెనగ సాగు చేసి లాభపడ్డారు.
- తాండూరు మండలం అల్లాపూరు జలాశయం 10 అడుగుల నీటితో కళకళలాడింది. 1,414 ఎకరాల ఆయకట్టుకు రైతులు 500 ఎకరాల్లో పంటలు సాగు చేశారు.
- శ్రీరాముల వారి జలాశయం 20.6 అడుగుల పూర్తి నీటి మట్టానికి చేరుకుంది.
- ప్రధాన జలాశయంగా ఉన్న కోట్‌పల్లి జలాశయంలో 24 అడుగుల నీటి మట్టానికి కేవలం 9 అడుగుల నీరు మాత్రమే వచ్చి చేరింది.




కోట్‌పల్లి జలాశయం

- పరిగి నియోజకవర్గంలోని లఖ్నాపూరు జలాశయం పూర్తి సామర్థ్యం 20 అడుగులు కాగా, 16 అడుగుల నీరు చేరింది. నిర్ణీత 2,647 ఎకరాల ఆయకట్టుకు 700 ఎకరాల్లో యాసంగి వరిసాగుకు నీటిని విడుదల చేశారు.

అందిన మిషన్ కాకతీయ ఫలాలు

మిషన్ కాకతీయ కింద రూ.కోట్లు వ్యయం చేసి చేపట్టిన చెరువుల పునరుద్ధరణ పనులు ఈ ఏడాది సత్ఫలితాలు ఇచ్చాయి. జిల్లాలోని 1,158 చెరువులు, కుంటలకు 85 చెరువులు పూర్తిగా నీటితో నిండాయి. 115 చెరువులు సగం వరకు నిండాయి. 446 చెరువుల్లోనూ చెప్పుకోదగిన స్థాయిలో నీరు చేరింది. 485 చెరువుల్లో పావు వంతు నీరు చేరింది.



టీ ల్యాండ్ వెబ్ పోర్టల్

దశాబ్దాల సమస్యలకు ప్రక్షాళన

- భూ దస్త్రాల పరిశీలన 94.34 శాతం పూర్తి
- రాష్ట్రంలోనే తొమ్మిదో స్థానంలో నిలిచిన జిల్లా

న్యూస్‌టుడే, వికారాబాద్ కలెక్టరేట్

పేరు ఒకరిది.. సాగు మరొకరిది.. ఎవరి భూమి ఎంతో తెలియదు. దశాబ్దాలుగా నెలకొన్న సమస్యలకు ఈ ఏడాది పరిష్కారం లభించింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ‘భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమం’ జిల్లాలో విజయవంతం అయ్యింది. ఆయా వివరాలు ఆన్‌లైనులో నమోదు చేసే పనిలో రెవెన్యూ శాఖ నిమగ్నమైంది. ఈ వివరాల ఆధారంగానే వచ్చే సంవత్సరం నుంచి రైతులకు పంట పెట్టుబడి కింద ప్రభుత్వం రెండు పంటలకు కలిపి రూ.8వేలు ఇవ్వనుంది. జిల్లాలో భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమం సెప్టెంబరు 15న ప్రారంభమై ఈనెల 22న వరకు కొనసాగింది. 501 రెవెన్యూ గ్రామాల్లో వివాద రహిత దస్త్రాలన్నీ అధికారులు పరిశీలించారు. పహాణీల్లో తప్పులను సరిదిద్దారు. గత జిల్లా పాలనాధికారిణి దివ్య, ఇన్‌ఛార్జి జేసీ సంధ్యారాణి రెవెన్యూ అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. 94.34 శాతం వివరాలు ఆన్‌లైనులో నమోదు చేసి రాష్ట్రంలో వికారాబాద్ జిల్లా తొమ్మిదో స్థానంలో నిలిచింది. జగిత్యాల జిల్లా మొదటి, స్థానంలో, రంగారెడ్డి ద్వితీయ, మల్కాజిగిరి 3వ స్థానంలో ఉన్నాయి.



భూ దస్త్రాల అర్జీలు పరిశీలిస్తున్న అధికారులు

వచ్చే ఏడాది సమస్యల్లేని సాగు

– సంధ్యారాణి, ఇన్‌ఛార్జి జేసీ

జిల్లాలో భూ రికార్డుల ప్రక్షాళన పూర్తయింది. రైతుల నుంచి తీసుకున్న వివరాలన్నింటినీ ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ సాగుతుంది. రైతులు దశాబ్దాలుగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంతో సమస్యలన్నీ తొలగిపోయాయి. వచ్చే ఏడాది సమస్యలు సాగు సాగనుంది.

అంకెల్లో దస్త్రాల ప్రక్షాళణ

జిల్లాలో రెవెన్యూ గ్రామాలు: 501
సర్వే నంబర్లు: 5,99,511
ఎలాంటి సమస్యలు లేనివి: 4,77,499
ఇంకా పరిశీలించాల్సినవి: 88,050
రైతుల ఖాతాలు: 3,02,358 ఉన్నాయి
సమస్యలు లేని ఖాతాలు: 2,73,910
పరిశీలించాల్సిన ఖాతాలు: 28,448

గౌతమి.. కాకినాడ.. మచిలీపట్నం

మూడు రైళ్లకు పచ్చజెండా!

లింగంపల్లినుంచి వెళ్లేవారికి వెసులుబాటు ● కొత్త సంవత్సరం మొదట్లోనే సాకారం..

శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే

పల్నాడు ఎక్స్‌ప్రెస్ వికారాబాద్ నుంచి నడుపుతూ లింగంపల్లి హాల్ట్ ఇస్తే ఏమన్నా ప్రయోజనం ఉంటుందా.. అని గతంలో రైల్వే అధికారులు తర్జనభర్జన పడ్డారు.. ఇప్పుడా రైలుకి ఎంత డిమాండ్ అంటే జనం అష్టకష్టాలు పడి సికింద్రాబాద్ వెళ్లి రైలుఎక్కడం కంటే వెనక్కి లింగంపల్లి వెళ్లి ఎక్కడం మంచిదని కూకట్‌పల్లి, మూసాపేట ప్రాంతాలనుంచి సైతం వెనక్కి వచ్చి ఎక్కుతున్నారు.. అంటే ఎంతగా అనుకూలంగా భావిస్తున్నారో చెప్పనక్కరలేదు.

ఇదే కోవలో... లింగంపల్లిలో వివిధ రైళ్ల హాల్ట్ కోరుతూ ప్రజానీకం పెద్దయెత్తున వినతిపత్రాలు ఇవ్వడం.. అధికారులు అయిష్టంగా నాన్చి నాన్చి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోంది. ఇప్పటివరకు లింగంపల్లి స్టేషన్‌లో హాల్ట్‌ఇచ్చిన ఏ రైలుకీ ఆదరణ లేకుండా పోయిన సందర్భం లేదని రైల్వే అధికారులే ఒప్పుకొంటున్న పరిస్థితి. ఇంతగా ఆదరణ ఉన్నా రైల్వే ఉన్నతాధికారుల నాన్చుడు ధోరణి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారుతోంది. ప్రతి రైలు విషయంలో పోరాడి పెద్దయెత్తున వినతిపత్రాలు అందించడం.. ప్రజాప్రతినిధులు మొండిగా పూనుకుంటే తప్పితే శేరిలింగంపల్లి నియోజకవర్గంతో పాటు చుట్టు పక్కలఉన్న నగర, శివారు ప్రాంతాల ప్రయాణికుల కష్టాలు తీరడం లేదు. ఎట్టకేలకు.. లింగంపల్లి విషయంలో కొత్తరైళ్ల హాల్టింగ్, ప్రారంభం విషయంలో సానుకూల పరిణామాలు కనిపిస్తున్నాయి.

మరికొన్ని రైళ్లకు అవకాశం

ఇంకా డిమాండ్ ఉన్న పలు రైళ్లకు లింగంపల్లిలో హాల్ట్ ఇస్తే ప్రయాణికులకు ప్రయోజనం కలగనుంది. ఇందులో రాజ్‌కోట్ ప్రధానమైంది. ఈ రైలు హాల్ట్ ఇస్తే మూడు ఉత్తరాది రాష్ట్రాలకువెళ్లేవారికి అవకాశం ఏర్పడి భారీ ప్రయోజనం కలగనుంది. హుస్సేన్‌సాగర్ రైలుకూ హాల్ట్ ఇస్తే ప్రయోజనం. గతంలో సికింద్రాబాద్ నుంచి ప్రయాణించే డెల్టా ఫాస్ట్ ప్యాసింజర్‌ని సికింద్రాబాద్‌లో ట్రాక్‌లో ఇబ్బందితో కాచిగూడకు మార్చారు. దీన్ని లింగంపల్లినుంచి నడిపినా... ఆపై నుంచి తీసుకొచ్చి హాల్ట్ ఇచ్చినా అతితక్కువ ధరతో ప్రయాణించాడానికి సామాన్యులకు వెసులుబాటు కలిగించినవారవుతారు. ఇక సికింద్రాబాద్ నుంచి వెళ్లే జన్మభూమి, ఇంటర్‌సిటీ స్పెషల్ తదితర రైళ్లకు విపరీతమైన డిమాండ్ ఉంది. వీటిని లింగంపల్లినుంచి నడిపితే శివారు ప్రజానీకానికి ఎంతో ఊరట అందించినట్టే. జీఎం ఆయా ప్రధాన రైళ్లపైనా సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రయాణికులు భావిస్తున్నారు.



జీఎం రాకతో చిగురించిన ఆశలు

దక్షిణ మధ్య రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్ రాకతో వివిధ అంశాలపై ఆశలు చిగురిస్తున్నాయి. లింగంపల్లి రైల్వేస్టేషన్‌నుంచి పలు రైళ్లు ఆరంభం కావడం.. ఇటుగా వెళ్లే పలు రైళ్లు హాల్ట్ ఇవ్వడానికి ఆస్కారం ఉందని అంచనా వేస్తున్నారు. వివిధ సమస్యల పరిష్కారం, పలు రైళ్ల ఏర్పాటు కోరుతూ ప్రజానీకం, ప్రజాప్రతినిధులనుంచి పెద్దసంఖ్యలోనే వినతులు జీఎంకు అందాయి. ఈ నేపథ్యంలో త్వరలోనే లింగంపల్లిలో హాల్టింగ్‌తోపాటు ఇక్కడి నుంచి పలు రైళ్లు ఆరంభమవుతాయని భావిస్తున్నారు. ప్రధానంగా మెయింటెన్స్ యార్డు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. వీలైనంత తక్కువ వ్యవధిలో పూర్తిచేయాలని అధికారులు భావిస్తున్నారు. నిజానికి జీఎం రాక సందర్భంగా యార్డుకి సంబంధించిన ఒక ట్రాక్ ప్రారంభోత్సవం చేయించాలని అధికారులు భావించారు. చిన్నచిన్న పనులు పెండింగ్ ఉండటం, సాంకేతిక లోపాల నేపథ్యంలో ఇది కార్యరూపం దాల్చలేదు. యార్డు పూర్తికావడమే ఆలస్యం గౌతమీ ఎక్స్‌ప్రెస్, కాకినాడ ఎక్స్‌ప్రెస్‌లు లింగంపల్లి నుంచే ఆరంభం చేయాలని అధికారులు ఒక నిర్ణయానికి వచ్చారు. సికింద్రాబాద్ నుంచి వెళ్లే మచిలీపట్నం రైలును బీదర్ వరకు పొడిగింపు ఇవ్వాలని భావిస్తున్నారు. దీనికి లింగంపల్లిలో హాల్ట్ ఇవ్వనున్నారు. ఇలా మూడు రైళ్లు కొత్తగా కొత్త సంవత్సరం ప్రారంభంలోనే అందుబాటులోకి రానున్నాయి.

మీరు ఏ కాలేజ్?

- పరీక్షల్లో 'కొత్త' ముఖాలు!
- తరగతిలో కనిపించరు.. వారికీ పూర్తి హాజరు
- గుట్టుగా కొన్ని కళాశాలల్లో అక్రమాలు

ఈనాడు, హైదరాబాద్



'మీరు ఏ కాలేజ్.. మిమ్మల్ని మా కళాశాలలో ఎప్పుడూ చూడలేదు.. తరగతి గదిలోను ఎన్నడూ కనిపించలేదు..' అంటూ పరీక్ష గదిలో తమతోపాటు పరీక్షలు రాస్తున్న పలువురు విద్యార్థులు ఇలా పలకరించుకుంటున్నారు. ఒకరితో మరొకరు కాస్త చనువుగా మాట్లాడుకుంటే పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తమ కళాశాల యాజమాన్యం ఇలాంటి అక్రమాలు కూడా చేస్తోందా.. అని పలువురు విద్యార్థులు విస్తుపోతున్నారు. గ్రేటర్ పరిధిలోని చాలా కళాశాలలు విద్యార్థుల హాజరు విషయంలో అక్రమాలకు పాల్పడుతున్నాయి. హాజరుపట్టీల్లో పేర్లు ఉంటాయి. వారు ఎప్పుడూ తరగతులకు హాజరుకారు.. పరీక్షలప్పుడు మాత్రమే పలువురు విద్యార్థులు కనిపిస్తున్నారు. దీనివెనుక రూ లక్షలు చేతులు మారుతున్నాయి. ఒక్కో విద్యార్థినుంచి ఏడాదికి రూ.10వేల నుంచి రూ.50వేలవరకు పలు కళాశాలలు వసూలుచేస్తున్నాయి. ఇలా మూడేళ్లు లేదా నాలుగేళ్ల కోర్సు పూర్తయ్యేవరకు ఏటా ఎంత చెల్లించాలో ఆయా కళాశాలల యాజమాన్యంతో పలువురు విద్యార్థులు ముందే ఒప్పందం చేసుకుంటున్నారు. ఆ ప్రకారం పలువురు విద్యార్థులు ఎప్పుడూ తరగతులకు వెళ్లకుండానే పూర్తి హాజరు వేయించుకుంటున్నారు. విశ్వవిద్యాలయాలు 75శాతం హాజరు తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇలాంటి అక్రమాలు గుట్టుగా సాగిపోతున్నాయి. ఆయా కళాశాలలకు గుర్తింపు ఇస్తున్న విశ్వవిద్యాలయాలకు విద్యార్థుల గైర్హాజరు విషయం తెలియకుండా సంబంధిత కాలేజీ యాజమాన్యాలు పక్కా ప్రణాళికను అమలుచేస్తూ ఏటా రూ. లక్షల్లో సొమ్ముచేసుకుంటున్నాయి. ప్రభుత్వ ఫీజు రీఎంబర్స్‌మెంటు పథకానికి అర్హులైన అభ్యర్థులు తరగతులకు గైర్హాజరైతే.. వారికి వచ్చే ఫీజు పూర్తిమొత్తం ఆయా కళాశాలలే ఉంచేసుకుంటున్నాయి.

తనిఖీ వేళ దొరక్కుండా..

ఉస్మానియా, జేఎన్‌టీయూహెచ్, జేఎన్‌ఏఎఫ్‌ఏయూ గుర్తింపుతో నడుస్తున్న గ్రేటర్ పరిధిలోని పలు కళాశాలలు విద్యార్థుల గైర్హాజరును సొమ్ము చేసుకుంటున్నాయి. తరగతులకు సక్రమంగా హాజరుకాని విద్యార్థుల పేర్లు హాజరుపట్టికలో చివర్లో చూపిస్తున్నాయి. తరగతి గదిలో వీరి పేర్లను అధ్యాపకులు పిలవరు. దీంతో సక్రమంగా తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు హాజరులోని అక్రమాల విషయం తెలియట్లేదు. కొన్ని కళాశాలల్లో గైర్హాజరు విద్యార్థుల పేర్లను హాజరుపట్టికల్లో పరీక్షలకు ముందుమాత్రమే చేర్చి హాజరును నమోదు చేస్తున్నట్లు సమాచారం. ఆన్‌లైన్ బయోమెట్రిక్ హాజరు విధానం అమలుచేస్తే కళాశాలల అక్రమాలకు అడ్డుకట్టపడుతుందని నిపుణులు వివరిస్తున్నారు.

పీజీ కోర్సుల్లో జయప్రదం..

2016-17 విద్యాసంవత్సరం నుంచి పీజీ కోర్సులకు జేఎన్‌టీయూహెచ్ అమలు చేస్తున్న బయోమెట్రిక్ హాజరు విధానం విజయవంతంగా నడుస్తోంది. ఇంజినీరింగ్ అనంతరం ఉద్యోగాల్లో చేరినవారు ప్రమోషన్ కోసం ఎంటెక్ ఎంటెక్‌లో చేరిపోయి పరీక్షలకు మాత్రమే వెళ్లేవారు. హాజరు సమస్య లేకుండా కళాశాలలకు సొమ్ము చెల్లించేవారు. పట్టా వచ్చేసిన తర్వాత దీనిని చూపించి మరో కంపెనీలో దరఖాస్తు చేసుకొని ఎక్కువ జీతమున్న ఉద్యోగాలు సాధించేవారు. ఈ వ్యవహారాలు జేఎన్‌టీయూహెచ్ దృష్టికి వెళ్లడంతో బయోమెట్రిక్ హాజరు విధానం తీసుకొచ్చింది. దీంతో ఇలాంటి అక్రమాలకు తెరపడింది. ఇంజినీరింగ్, బీకాం, బీఎస్సీ, బీఏ తదితర డిగ్రీ కోర్సుల్లో మాత్రం ప్రస్తుతం జోరుగా అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ కోర్సులు చేస్తూనే పలువురు అభ్యర్థులు ఉద్యోగాలు చేసుకుంటున్నారు. కళాశాలల అక్రమాలకు తెరపడాలంటే కచ్చితంగా ఆన్‌లైన్ బయోమెట్రిక్ విధానం అమలుచేయాల్సిందేనని నిపుణులు సూచిస్తున్నారు.

అటానమస్ కళాశాలల్లోనే అధికం..

హాజరు విషయంలో జేఎన్‌టీయూహెచ్ కొంతకాలంగా కఠినంగా వ్యవహరించడంతో కొందరు విద్యార్థులు అటానమస్ కళాశాలలను ఎంచుకుంటున్నారు. వీటిల్లో కొన్ని కళాశాలలు నిబంధనలు కచ్చితంగా పాటిస్తున్నా.. కొన్ని మాత్రం గైర్హాజరు విద్యార్థుల నుంచి భారీగానే నగదు వసూలుచేస్తున్నాయి. విద్యార్థులు పరీక్షలు రాయాలంటే 75శాతం హాజరుఉండాలి. వైద్యపరంగా సమస్య ఉంటే 10శాతం అదనపు మినహాయింపు ఇస్తారు. అంటే విద్యార్థికి 65శాతం హాజరుఉంటేనే పరీక్షలు రాసేందుకు అర్హులు. కొందరు విద్యార్థులు అప్పుడప్పుడు వస్తుండగా, మరికొందరు మాత్రం అసలు కళాశాల ముఖమే చూడట్లేదు. వీరినుంచి పలు అటానమస్ కళాశాలలు భారీగా సొమ్ములను వసూలు చేసుకుంటున్నాయి. 30శాతం అంతకంటే హాజరు తక్కువ వచ్చినవారి నుంచి రూ.10వేలనుంచి రూ.20వేలు వరకు ఆయా కళాశాలల యాజమాన్యాలు వసూలుచేస్తున్నట్లు పలువురు విద్యార్థులు వివరిస్తున్నారు.

ఖాకీ.. అప్రమత్తం!

- నగరంలో మత్తు మాఫియా ఆగడాలు
- మూడేళ్లలో మూడురెట్లు పెరిగిన కేసులు

ఈనాడు, హైదరాబాద్

చాపకింద నీరులా విస్తరిస్తున్న మత్తు మాఫియా పోలీసులకు సవాల్ విసురుతోంది. సాధారణ నేరాల సంఖ్య తగ్గినా ఏటేటా మాదక ద్రవ్యాల రవాణా కేసులు పెరగటం ఆందోళన కలిగిస్తోంది. గుట్టుగా నగరానికి చేరుతున్న నిషేధిత మందులను కట్టడి చేసేందుకు పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. కొత్త సంవత్సర వేడుకల్లో జోష్ నింపేందుకు పలు పబ్‌లు, ప్రయివేటు పార్టీల్లో మత్తు మందులను దిగుమతి చేసుకుంటున్నారు. అంతర్జాలం, కొరియర్ తదితర మార్గాల్లో తేలికగా చేరటంతో కట్టడి చేయటం ఇబ్బంది మారింది. దీన్ని అవకాశం చేసుకుని ఇప్పటికే మాదక ద్రవ్యాల సరఫరాదారులు నగరంపై గురి పెట్టారు. నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు యంత్రాగం చర్యలు చేపట్టింది. మత్తు రాకెట్‌పై నిఘా పెంచింది. డిసెంబరు 31వ తేదీ రాత్రి నుంచి జనవరి 1వ తేదీ సాయంత్రం వరకూ నగరవ్యాప్తంగా తనిఖీలు చేపట్టనున్నారు. వేడుకలు జరిగే పబ్‌లు, హోటల్స్, రిసార్ట్స్ యాజమాన్యాలు, ఈవెంట్ నిర్వాహకులకు పోలీసులు ముందస్తు హెచ్చరికలు జారీచేశారు. వేడుకల్లో పాల్గొన్న వారిని సురక్షితంగా ఇంటికి చేరాల్సిన బాధ్యత నిర్వాహకులు తీసుకోవాలని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. గతేడాది తీసుకున్న ముందస్తు చర్యలు మంచి ఫలితాలు ఇవ్వటంతో ఈ ఏడాది కూడా వాటినే అమలు చేయనున్నారు. ఒక్క రోడ్డు ప్రమాదం జరగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.



కెల్విన్. మైక్ కమింగ్

ఈ ఏడాది జులైలో పాఠశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న కెల్విన్‌ను అరెస్ట్ చేశారు. దీంతో అప్పటి వరకూ పబ్‌లు కేంద్రంగా మాదక ద్రవ్యాల వ్యాపారం సాగుతుందని భావించిన పోలీసు యంత్రాంగానికి ఇది ఊహించని షాక్‌గా మారింది. తీగలాగితే డొంక కదలినట్లుగా తెలుగు సినీ పరిశ్రమతో మత్తు మాఫియాకున్న సంబంధాలు వెలుగు చూశాయి. ఐటీ కంపెనీ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ సరఫరా చేస్తున్న నెదర్లాండ్స్‌కు చెందిన మైక్‌కమింగ్ విషయం వెలుగులోకి రావటం సంచలనం రేకెత్తించింది. తేలికగా రవాణా చేస్తూ యువతను మత్తుకు బానిసలుగా మార్చే ఎల్‌ఎస్‌డీ భారీగా నగరంలోకి చేరుతున్నట్లు పోలీసులు దర్యాప్తులో నిర్ధారించారు. శివారు ప్రాంతాల్లో ఖాయిలా పడిన ఫార్మా కంపెనీలు, పరిశ్రమలను లీజుకు తీసుకుని యదేచ్ఛగా మత్తుపదార్థాలు తయారు చేస్తున్నారు. బెంగళూరు, గోవా, ముంబై తదితర నగరాలకు ఇక్కడ నుంచే ముడిసరుకు సరఫరా చేస్తున్నారు.

ఓపీఎం.. గంజాయి

ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం భారతదేశం చేరిన నైజీరియన్స్ మత్తు మాఫియాలో కీలకం గా మారారు. డ్రగ్స్‌కు అలవాటుపడిన యువకులను ఏజెంట్లుగా మార్చుకుని వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. పోలీసు నిఘా నామమాత్రంగా ఉండటంతో దర్జాగా మాదకద్రవ్యాలను రవాణా చేస్తున్నారు. తక్కువ ఖర్చుతో మత్తు, ఆదాయాన్ని సంపాదించే గంజాయి నగరంలోకి భారీగా సరఫరా అవుతోంది. మూడేళ్ల క్రితం 274.8 కిలోలు గంజాయి పట్టుబడితే ఈ ఏడాది అది 914.7 కిలోలకు చేరటమే ఇందుకు నిదర్శనం. కేసుల సంఖ్య కూడా మూడేళ్లలో మూడు రెట్లు పెరిగింది. హెరాయిన్, బ్రౌన్‌షుగర్ మినహా అన్ని రకాల మాదకద్రవ్యాలు భారీగా నగరానికి చేరుతున్నాయనేందుకు నమోదైన కేసులే ప్రత్యక్ష సాక్ష్యం.

పైసా వ'సూల్'





ఏటా పది శాతం పెంపు సూచన ● సిఫారసులపై తల్లిదండ్రుల అభ్యంతరం

పాఠశాలల్లో ఫీ'జులుం'కు వంత పాడిన అధ్యయన కమిటీ!

ఈనాడు, హైదరాబాద్

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రొ.తిరుపతిరావు కమిటీ నివేదిక ఎట్టకేలకు ఖరారైంది. తల్లిదండ్రుల సంఘాల ఆందోళనల నేపథ్యంలో పురుడు పోసుకున్న ఈ కమిటీ ఆగుతూ.. సాగుతూ ఏడాది చివర్లో తుది ప్రతిపాదనల్ని సిద్ధం చేసింది. ఈ కమిటీ సిఫారసుల కోసం ఇప్పటివరకు వేయికళ్లతో ఎదురుచూసిన తల్లిదండ్రుల సంఘాలకు మాత్రం తీవ్ర నిరాశ కలిగిందనే చెప్పొచ్చు. సిఫారసులకు ఆమోదం లభిస్తే ఎక్కువ ప్రభావితమయ్యేది రాజధానితోపాటు శివారు జిల్లాల తల్లిదండ్రులే కావడం ప్రాధాన్యం సంతరించుకొంది.

ఏటా పెంపునకు సై

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని పలు ప్రముఖ ప్రైవేటు విద్యాసంస్థల్లో రుసుం అధికంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఎప్పట్నుంచో ఉన్నాయి. ఎల్‌కేజీ, యూకేజీలకే ఇంజినీరింగ్ కళాశాలల రుసుం కంటే అధికంగా ఉందని, దేశంలో ఏ మెట్రో నగరంలోనూ ఈ తరహా ఫీజులు లేవని తల్లిదండ్రులు వాపోతున్నారు. కొన్ని విద్యాసంస్థలైతే రూ.3-4లక్షల వార్షిక రుసుం వసూలు చేస్తున్నాయని ఏళ్ల తరబడిగా దుమారం రేగుతోంది. దీనిపై గత పదేళ్లుగా హైదరాబాద్ స్కూల్ పేరెంట్స్ అసోసియేసన్(హెచ్ఎస్‌పీఏ) పోరాటం చేస్తోంది. ఈ నేపథ్యంలో రుసుం నియంత్రణపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి వైఎస్ ప్రభుత్వం జీవో నం.42, 91ను జారీ చేసింది. ఈ జీవోలపై ప్రైవేటు యాజమాన్యాలు హైకోర్టు, సుప్రీంకోర్టులనూ ఆశ్రయించారు. దీంతో గత ఏడాది హెచ్ఎస్‌పీఏ మరోమారు న్యాయస్థానాన్ని ఆశ్రయించి కొన్ని విద్యాసంస్థలు వసూలు చేసిన రుసుంకు సంబంధించి రశీదులతో కూడిన ఆధారాల్ని సమర్పించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోని సుమారు 150 ప్రైవేటు పాఠశాలల్లో వసూళ్లు, వ్యయాలపై విద్యాశాఖ హైదరాబాద్ సంయుక్త సంచాలకుడి నేతృత్వంలో తనిఖీలు చేపట్టారు. మరికొన్ని రోజుల్లోనే ఈ నివేదికను హైకోర్టుకు సమర్పించనున్నారు. మరోవైపు హెచ్ఎస్‌పీఏ ఆందోళనల దృష్ట్యా రుసుం నియంత్రణపై అధ్యయనానికి గత ఏడాది ప్రొ.తిరుపతిరావు కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీలో హెచ్ఎస్‌పీఏతోపాటు తెలంగాణ పేరెంట్స్ అసోసియేషన్(టీపీఏ) ప్రతినిధులకూ ప్రాతినిధ్యం కల్పించారు. ఈ కమిటీ తుది నివేదికను శనివారం ప్రభుత్వానికి సమర్పించనుంది. ఈనేపథ్యంలో కమిటీ సిఫారసుల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఎవరి అనుమతి అవసరం లేకుండా యాజమాన్యాలు ఏటా పది శాతం వరకు రుసుం పెంచుకోవచ్చనే సిఫారసుపై తల్లిదండ్రుల సంఘాలు మండిపడుతున్నాయి. గతంలో వైఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవోల ప్రకారం ఒకసారి రుసుం పెంచిన తర్వాత మరో మూడేళ్ల వరకు ఎలాంటి పెంపునకు అనుమతి ఉండేది కాదు. తాజా సిఫారసు అందుకు భిన్నంగా ఉండటంతోపాటు అనధికారింగా రుసుం వడ్డనకు దారులు తెరిచినట్లయిందని సంఘాలు ఆరోపిస్తున్నాయి. మరోవైపు విద్యాశాఖకు భగవద్గీతగా చెప్పే జీవో నం.1కు తాజా సిఫారసులు తూట్లు పొడుస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ జీవో ప్రకారం తల్లిదండ్రుల నుంచి యాజమాన్యాలు వసూలు చేసే రుసుం నుంచి కేవలం అయిదు శాతం మాత్రమే లాభంగా తీసుకునే వీలుంది. మరోవైపు ఆ రుసుంలో 50శాతం తప్పనిసరిగా ఉపాధ్యాయులకు వేతనాలుగా చెల్లించాల్సి ఉంటుంది. తాజా సిఫారసులు ఈ నిబంధనలను తుంగలో తొక్కుతుండటంతో యాజమాన్యాలకు అనుకూలంగా కమిటీ వ్యవహరించందని సంఘాలు ధ్వజమెత్తుతున్నాయి.



మూడు జిల్లాలపై అధిక ప్రభావం

కమిటీ సిఫారసులు ఎలా ఉన్నా ఎక్కువగా ప్రభావితమయ్యేది మాత్రం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలే. తెలంగాణ రాష్ట్రంలో 30శాతానికిపైగా కుటుంబాలు ఈ మూడు జిల్లాల్లోనే ఉండటం.. ఈ జిల్లాల్లో సుమారు 15లక్షల వరకు విద్యార్థులు ఉండటంతో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా ఆ ప్రభావం ఈ కుటుంబాలపై ఎక్కువగా పడనుంది. మరి కమిటీ సిఫారసులకు యథాతథంగా అమలు చేస్తుందా..? లేదా సంఘాల అభ్యంతరాల నేపథ్యంలో ఏమైనా మార్పులు చేస్తుందా..? అనేది తేలాల్సి ఉంది. మరోవైపు కమిటీ సిఫారసుల్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంఘాలు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే పరిస్థితి ఎలా ఉండనుందనే అంశంపై ఉత్కంఠ నెలకొంది.

మురుగు నీటి శుద్ధికి

నిధుల గండం!



అంబర్‌పేటలో గతంలో నిర్మించిన ఎస్టీపీ

● కొత్త ఎస్టీపీల నిర్మాణ వ్యయం రూ.1200 కోట్లు
● యాన్యుటీ పద్ధతిలో వెళ్లాలని తాజా యోచన

ఈనాడు, హైదరాబాద్

గ్రేటర్ వ్యాప్తంగా నిత్యం వెల్లువెత్తుతున్న భారీ మురుగు నీటిని శుద్ధి చేయడానికి నిధుల గండం వెంటాడుతోంది. దాదాపు రూ.1200 కోట్ల వరకు కొత్త మురుగు శుద్ధి కేంద్రాల నిర్మాణానికి అవసరమవుతాయని డీపీఆర్‌లో తేల్చారు. ప్రస్తుతం జల మండలి ఆర్థిక పరిస్థితి చూస్తే ఈ నిధుల సమీకరణ కష్టసాధ్యమే. ప్రభుత్వం నుంచి బడ్జెట్ కేటాయింపులు కూడా అనుమానమేనని అధికారులు చెబుతున్నారు. ఈ దశలో కొత్త ఎస్టీపీల నిర్మాణం ఒకింత సందిగ్ధంగానే కన్పిస్తోంది. తాజాగా ఈ ప్రాజెక్టు కూడా యాన్యుటీ పద్ధతిలో చేపడితే ఎలా ఉంటుందనే కోణంలో యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అవుటర్ రింగ్ రోడ్డు గ్రామాల తాగునీటి విస్తరణ ప్రాజెక్టు, కేశవాపూర్ వద్ద పది టీఎంసీల జలాశయం నిర్మాణం కూడా యాన్యుటీ విధానంలో చేపడుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా తొలుత గుత్తేదారు సంస్థ ప్రాజెక్టు కోసం నిధులు వెచ్చిస్తుంది. తర్వాత నిర్ణీత కాలా వ్యవధిలో వడ్డీతో సహా సదరు సంస్థకు జలమండలి వాయిదా పద్ధతిలో తిరిగి చెల్లింపులు చేస్తుంది. కొత్త ఎస్టీపీలను కూడా ఇదే విధానంలో చేపట్టేందుకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. కాదంటే కొత్త ఎస్టీపీల నిర్మాణం ఇప్పట్లో సాధ్యమయ్యేలా కన్పించడం లేదని అంటున్నారు.

కొత్త ఎస్టీపీలు ఇక్కడే

ప్రాంతం	సామర్థ్యం (ఎంఎల్‌డీలు)
అంబర్‌పేట	142
నాగోలు	140
నల్లచెరువు	80
హైదర్షాకోట్	30
అత్తాపూర్	70
మీలారం	06
ఫతేనగర్	30
ఐడీపీఎల్ టౌన్‌షిప్	59
నాగారం	29
కుంట్లూరు	24

జలమండలి లెక్కలు ప్రకారం ప్రస్తుతం నిత్యం 1400 మిలియన్ లీటర్ల మురుగు ఉత్పత్తి అవుతుంటే...అందులో 700 మిలియన్ లీటర్లు మాత్రమే శుద్ధి చేస్తున్నారు. మిగతా మురుగులో 90 శాతం మూసీలో ఎలాంటి శుద్ధి లేకుండా చేరుతోంది. ఇందులో రసాయన పారిశ్రామిక వ్యర్థాలు ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న మురుగు శుద్ధి కేంద్రాలతోపాటు కొత్తవి నిర్మించాలనేది తాజా యోచన. ప్రస్తుతం నాగోలు, అంబర్‌పేట, నల్లచెరువు, ఫతేనగర్, నాగారం తదితర ప్రాంతాల్లో ఎస్టీపీలు ఉన్నాయి. వీటి నిర్మాణ సమయంలో భవిష్యత్తులో వచ్చే మురుగును పక్కాగా అంచనా వేయడంలో విఫలమైనట్లు ప్రస్తుతం వీటిని చూస్తే అవగతమవుతోంది. అంబర్‌పేట ఎస్టీపీలో అంచనా కంటే రెండు, మూడింతలు మురుగు వస్తోంది. కూకట్‌పల్లి నాలా మళ్లింపు తర్వాత రసాయన వ్యర్థాలు ఇందులో కలిసి పోతున్నాయి. దీంతో ఎలాంటి శుద్ధి లేకుండానే మూసీలో కలుస్తోంది. చాలా ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా కూకట్‌పల్లి, జీడిమెట్ల తదితర ప్రాంతాల నుంచి వస్తున్న మురుగులో పారిశ్రామిక, రసాయన వ్యర్థాలు విచ్చలవిడిగా కలిసిపోతున్నాయి. ఇవి నేరుగా మూసీలో చేరుతుండటంతో మురికి కూపంలా మారుతోంది. ఈ జలాల దిగువ ప్రాంతాలకు చేరి అక్కడ భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. ఈ నీటితో పండిస్తున్న పంటలు, కారగూరల్లో రసాయన వ్యర్థాలు ఉన్నట్లు అధ్యయనాల్లో సైతం గుర్తించారు. మూసీ ప్రక్షాళన పేరుతో నదిలో కలిసే అన్ని రకాల వ్యర్థ జలాలను శుద్ధి చేయాలని నిర్ణయించారు. పాత వాటితోపాటు కొత్త ఎస్టీపీలను నిర్మించాలనేది యోచన. అయితే నిధుల గండం వల్ల పనులు ముందుకు పడటం లేదు. ఇప్పటికే ప్రాజెక్టు నివేదిక తయారీలో జలమండలి తీరుపై కూడా విమర్శలు ఉన్నాయి. గతంలో డీపీఆర్ చేసిన సంస్థకే ఎలాంటి టెండర్లు లేకుండా పనులు అప్పగించడం కూడా విమర్శలకు దారి తీసింది. క్షేత్రస్థాయిలో పరిస్థితులు చూసి మురుగును పకడ్బందీగా అంచనా వేసి...ఆ మేరకు కొత్త ఎస్టీపీలు చేపట్టాలి. ఈ పనులు ఎంత పకడ్బందీగా జరుగుతున్నాయో ఉన్నతాధికారులకే తెలియాలి. ఇప్పటికైనా నిధులతోపాటు ఎస్టీపీల నిర్మాణంలో ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

పర్యవేక్షణ పక్కాగా..

● వైద్య సేవలపై నిఘాకు యాప్
● ఆరోగ్య ఉపకేంద్రాలపై కన్ను
● సాంకేతికతతో మెరుగైన సేవలు

ఈనాడు, హైదరాబాద్

- **ఆరోగ్య ఉపకేంద్రానికి ఎంత మంది గర్భిణులు వచ్చారు..?**
- **ఎంత మందికి వైద్య పరీక్షలు చేశారు...?**
- **ఆరోగ్య ఉపకేంద్రాలు ఎన్ని రోజులు ఏ వేళల్లో తెరిచి ఉంటున్నాయి.?**
- **పర్యవేక్షణ సిబ్బంది నిజంగా ఉపకేంద్రాలకు వెళ్లి పరిశీలించి వస్తున్నారా..?....**

ఇలాంటి ప్రశ్నలు అడిగితే ఇప్పటివరకూ వైద్య ఆరోగ్య శాఖలో కచ్చితమైన లెక్కలు దొరకడం కష్టమే. ..అయితే ఇప్పుడు ఈ పరిస్థితికి బ్రేకులు వేసేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. వైద్య ఆరోగ్య శాఖ సాంకేతికతను సొంతం చేసుకుంటోంది. కొత్తగా యాప్‌ను రూపొందించుకొని పర్యవేక్షణను పక్కాగా చేసేందుకు సిద్ధమవుతున్నారు.

ఆరోగ్య ఉపకేంద్రాలే కీలకం..

నగర శివారులు సహా గ్రామాల్లో వైద్య సేవలు అందాలంటే ఆరోగ్య ఉపకేంద్రాల ద్వారానే సాధ్యం. ఈ కేంద్రాల ఆధ్వర్యంలోనే టీకాలు వేయడం..గర్భిణులకు వైద్యసేవలు.. ఆరోగ్యంగా ఉండేందుకు పాటించాల్సిన చర్యలపై అవగాహన కల్పించడం.. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు జరగాల్సి ఉంటుంది. అయితే చాలా వరకూ ఈ కేంద్రాలపై పర్యవేక్షణ ఉండదు. వీటిని పర్యవేక్షించాల్సిన ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్లు ఎప్పుడు వీటిని తనిఖీ చేసేందుకు వెళుతున్నారన్నది అంతుచిక్కని వ్యవహారమే.. కొందరు తరచూ వెళ్లినా..కొందరు నిర్లక్ష్యం వహిస్తారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. నగర శివారులు సహా రంగారెడ్డి జిల్లా పరిధిలో మొత్తం 250 ఆరోగ్య ఉపకేంద్రాలు ఉన్నాయి. వీటిని సుమారు 150మంది పర్యవేక్షించాల్సి ఉంది.

సీజీజీ సహకారంతో యాప్..

సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సహకారంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఉపకేంద్రాల పనితీరు..పర్యవేక్షక సిబ్బంది పనితీరును పర్యవేక్షించేందుకు ఒక యాప్‌ను రూపొందించారు. సిబ్బంది ఈ యాప్‌ను వినియోగించేలా ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆరోగ్యకేంద్రం పరిధిలో ఏ కార్యక్రమం నిర్వహించినా ఆ వివరాలు ఈ యాప్‌లో నమోదు చేయాలి. అలాగే కార్యక్రమానికి సంబంధించిన ఫొటో కూడా జత చేయాలి. జీపీఆర్ఎస్‌తో అనుసంధానం చేయడం వల్ల కార్యక్రమం ఎక్కడ జరిగిందన్నది తెలిసిపోతుంది. ఒక చోట జరిగిన కార్యక్రమ ఫొటోలు మరోచోట వినియోగించడానికి వీలుండదు. అలాగే సిబ్బంది కూడా పర్యవేక్షణకు వెళ్లకుండా వెళ్లినట్లుగా రికార్డులు రాసే పరిస్థితి



ఉండదు. ఉప కేంద్రానికి వెళ్లేప్పుడు పర్యటన వివరాలు నమోదు చేయాలి. ఆ తరవాత ఆ ఉపకేంద్రానికి వెళ్లిన తరవాత కూడా అక్కడ నుంచి ఫొటో ఇతర వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని వైద్యఆరోగ్య శాఖ అధికారి ఒకరు తెలిపారు. అలాగే గ్రామాల్లో ఎంతమందికి టీకాలు వేశారు..ఎంత మంది ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు..గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు తదితర వివరాలన్నీ ఇందులో నమోదు చేయాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల జిల్లా రాష్ట్ర స్థాయిలో కూడా పర్యవేక్షించడానికి వీలుంటుందని చెపుతున్నారు. ఇప్పటికే వైద్యులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మందుల వినియోగం..ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు...ఇలా అన్నింటి పర్యవేక్షణకూ ఇప్పటికే సాంకేతికత వాడటం మొదలు పెట్టారు. ప్రతిస్థాయిలోనూ ఆన్‌లైన్ వినియోగం పెరగడం..యాప్‌లు అందుబాటులోకి వస్తుండటంతో ప్రభుత్వ ఆసుపత్రులు..ఆరోగ్య ఉపకేంద్రాల్లో క్రమంగా వైద్యసేవలు మెరుగయ్యే వాతావరణం నెలకొంటోందని వైద్యవర్గాలు చెబుతున్నాయి. ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రులకు రోగులు పెరుగుతుండటం కూడా ఇందుకు సాక్ష్యంగా చూపుతున్నారు.

ప్రతిభ

2017 క్రీడలు



15 జులై

వింబుల్డన్ మహిళల సింగిల్స్ విజేతగా గార్బైన్ ముగురుజ (స్పెయిన్) నిలిచింది. రన్నరప్ వీనస్ విలియమ్స్ (అమెరికా).



29 అక్టోబరు

ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ నెగ్గాడు. తద్వారా ఒక ఏడాదిలో 4 సూపర్ సిరీస్ టైటిళ్లు సాధించిన ఏకైక భారత షట్లర్‌గా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు.

పాలీ ఉమ్రిగర్ అవార్డు విజేత...?

జనవరి

8: చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీ సింగిల్స్ టైటిల్‌ను రాబర్టో బౌటిస్టా అగట్ (స్పెయిన్) గెలుచుకున్నాడు.

22: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ గ్రాండ్ ప్రి గోల్డ్ టైటిల్ నెగ్గింది. ఫైనల్లో చోచువాంగ్ (థాయ్‌లాండ్)ను ఓడించింది.

28: ఆస్ట్రేలియన్ ఓపెన్ - 2017 మహిళల సింగిల్స్ విజేతగా సెరెనా విలియమ్స్ (అమెరికా) నిలిచింది. ఫైనల్లో అక్క వీనస్ విలియమ్స్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నెగ్గాడు. ఫైనల్లో రఫెల్ నాదల్ (స్పెయిన్)ను ఓడించాడు.

ఫిబ్రవరి

7: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సౌరభ్‌వర్మ నెగ్గాడు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను రితూపర్ణ దాస్ చేజిక్కించుకుంది.

12: భారత అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. బెంగళూరులో జరిగిన ఫైనల్‌లో పాకిస్థాన్‌పై నెగ్గింది.

మార్చి

7: మొబైల్ తయారీ సంస్థ ఒప్పో అయిదేళ్ల కాలానికి రూ. 1079 కోట్లు చెల్లించి టీమిండియా స్పాన్సర్‌షిప్ సొంతం చేసుకుంది.

ఏప్రిల్

2: ఇండియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విజేతగా పీవీ సింధు నిలిచింది. రన్నరప్ కరోలినా మరిన్ (స్పెయిన్).

23: మాంటెకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. ఈ టోర్నీ విజేతగా నిలవడం నాదల్‌కు ఇది పదోసారి కావడం విశేషం. దీంతో క్లే కోర్టులపై అత్యధికంగా 50 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు.

30: భారత స్క్వాష్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప ఆసియా స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా నిలిచింది. చెన్నైలో జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన దీపిక పల్లికల్‌పై నెగ్గింది.

మే

6: అజ్లాన్‌షా హాకీ టోర్నీ విజేతగా బ్రిటన్ నిలిచింది. మలేసియాలోని ఇఫోలో జరిగిన టోర్నీలో ఆస్ట్రేలియా రన్నరప్‌గా, భారత్ మూడో స్థానంలో నిలిచాయి.

21: ఐపీఎల్ -2017 (సీజన్ 10) విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్లో రైజింగ్ పుణె సూపర్ జైంట్స్‌పై విజయం సాధించింది. మూడు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన తొలి జట్టుగా ముంబయి నిలిచింది.

28: దక్షిణ కొరియా జట్టు సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా నిలిచింది. ఫైనల్లో చైనాపై నెగ్గింది.

జూన్

4: తెలుగు తేజం భమిడిపాటి సాయి ప్రణీత్ థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టైటిల్ నెగ్గాడు. సాయి కెరియర్‌లో ఇదే తొలి ప్రి గోల్డ్ టైటిల్.

10: ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేతగా జెలెనా వోస్టాపెంకో (లాత్వియా) నిలిచింది. రన్నరప్ సిమోనా హలెప్ (రొమేనియా).

✪ పురుషుల సింగిల్స్ విజేతగా రఫెల్ నాదల్(స్పెయిన్) నిలిచాడు. రన్నరప్‌గా వావ్రింకా (స్విట్జర్లాండ్) నిలిచాడు.

18: ఇండోనేషియా ఓపెన్ సూపర్‌సిరీస్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ కజుమస సకాయ్ (జపాన్).

10 ఫిబ్రవరి

హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ద్విశతకం (204) నమోదు చేశాడు. తద్వారా వరుసగా 4 టెస్ట్ సిరీస్‌ల్లో డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.



1 మార్చి

2015-16 సీజన్‌కు బీసీసీఐ వార్షిక అవార్డులను ప్రకటించింది. పాలీ ఉమ్రిగర్ అవార్డును విరాట్ కోహ్లికి ప్రకటించారు. 2011-12, 2014-15 లో కూడా ఈ అవార్డు గెలుచుకున్న కోహ్లి, మూడుసార్లు దీనికి ఎంపికైన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

జులై

9: భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 29 (12 + 5 + 12) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.

15: వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేతగా రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నిలిచాడు. లండన్‌లో జరిగిన ఫైనల్లో మారిన్ సిలిచ్ (క్రొయేషియా)పై నెగ్గాడు.

23: మహిళల క్రికెట్ ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. లండన్‌లోని లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో 9 పరుగుల తేడాతో భారత్‌పై నెగ్గింది. భారత్ జట్టు కెప్టెన్‌గా మిథాలీ రాజ్ వ్యవహరించారు.

24: యూఎస్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ నిలిచాడు. రన్నరప్ - భారత క్రీడాకారుడు పారుపల్లి కశ్యప్.

ఆగస్టు

6: లండన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో అమెరికా అథ్లెట్ జస్టిన్ గాట్లిన్ స్వర్ణం నెగ్గాడు. ఉసేన్ బోల్ట్ (జమైకా) తన చివరి రేసులో కాంస్యానికే పరిమితమయ్యాడు.

17: బల్గేరియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను భారత్‌కు చెందిన లక్ష్యసేన్ నెగ్గాడు.

27: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఒకుహర (జపాన్) నెగ్గింది. రన్నరప్‌గా పీవీ సింధు నిలిచింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్) నెగ్గాడు.

సెప్టెంబరు

5: వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పాల్గొన్న తొలి భారతీయురాలిగా హరియాణాకు చెందిన కవితాదేవి చరిత్ర సృష్టించింది.

7: కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాగాల వెంకట రాహుల్, రాగాల వరుణ్ స్వర్ణాలు నెగ్గారు.

10: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను స్లోన్‌స్టీవెన్స్ (అమెరికా) గెలిచింది. ఫైనల్లో మాడిసన్ కీస్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. రన్నరప్ - కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా).

17: కొరియా ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా పీవీ సింధు నిలిచింది. సియోల్‌లో జరిగిన ఫైనల్లో ఒకుహర (జపాన్)పై నెగ్గింది.

అక్టోబరు

22: ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. ఢాకాలో జరిగిన ఫైనల్లో 2-1 తో మలేసియాపై నెగ్గింది.

✪ డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ లీ హ్యున్ (దక్షిణ కొరియా).

28: భారత్ తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా అండర్ -17 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. కోల్‌కతాలో జరిగిన ఫైనలో 5-2 గోల్స్‌తో స్పెయిన్‌ను ఓడించింది.

30: బ్రిటన్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ టైటిల్ విజేతగా నిలిచాడు.

నవంబరు

5: మహిళల ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. జపాన్‌లోని కకామిగహరలో జరిగిన ఫైనల్లో చైనాపై నెగ్గింది.

8: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, సైనా నెహ్వాల్ విజేతలుగా నిలిచారు.

27: భారత స్టార్ పంకజ్ అద్వాణీ ఐబీఎస్‌ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్ విజేతగా నిలిచాడు. పంకజ్ కెరియర్‌లో ఇది 18 వ ప్రపంచ టైటిల్.

డిసెంబరు

8: ప్రతిష్ఠాత్మక గోల్డెన్ బాల్ అవార్డును పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రోనాల్డోకు పారిస్‌లో ప్రదానం చేశారు. రొనాల్డో ఈ అవార్డు గెలుచుకోవడం ఇది అయిదోసారి.

27: దక్షిణాఫ్రికాలోని పోర్ట్ ఎలిజబెత్‌లో ఐసీసీ ప్రయోగాత్మకంగా నిర్వహించిన మొట్టమొదటి నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది.

28: సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను విశ్వనాథన్ ఆనంద్ గెలుచుకున్నాడు.

2017 పర్యటనలు

జనవరి

7: ఏడు రోజుల పర్యటన నిమిత్తం పోర్చుగల్ ప్రధానమంత్రి ఆంటోనియో కోస్టా దిల్లీ చేరుకున్నారు. ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

11: భారత పర్యటనలో భాగంగా కెన్యా అధ్యక్షుడు ఉహురు కెన్యాట్టా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని మోదీలతో దిల్లీలో సమావేశమయ్యారు.

ఫిబ్రవరి

21: అమెరికా నుంచి వచ్చిన 26 మంది శాసనకర్తల బృందం ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమైంది. అమెరికాలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఈ బృందం రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

✪ భారత పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మార్చి

6: ఉపరాష్ట్రపతి మహ్మద్ హమీద్ అన్సారీ రెండు రోజుల పాటు జకార్తాలో పర్యటించారు. మొట్టమొదటి ఐఓఆర్ఏ (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్) నాయకత్వ సదస్సులో పాల్గొన్నారు.

7: ఉగాండా ప్రధానమంత్రి రుహాకనా రుగుండా అయిదు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

ఏప్రిల్

8: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

10: భారత్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ మోదీతో సమావేశమయ్యారు.

28: సైప్రస్ అధ్యక్షుడు నికోస్ అనస్తాషియెస్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మే

11: ప్రధాని మోదీ రెండు రోజులపాటు శ్రీలంకలో పర్యటించారు. కొలంబోలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

31: ప్రధాని మోదీ స్పెయిన్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు మారియానో రజోయ్‌తో సమావేశమయ్యారు. ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జూన్

1: మోదీ రష్యా పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమయ్యారు. నాగ్‌పూర్-సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు ఈ సందర్భంగా ఒప్పందం కుదిరింది.

3: ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో పారిస్‌లోని అధ్యక్ష భవనం ఎలీస్ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు.

9: కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు.

24: ప్రధాని మోదీ పోర్చుగల్ పర్యటనలో భాగంగా పోర్చుగల్ ప్రధాని ఆంటోనియా కోస్తాతో సమావేశమయ్యారు.

27: మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యారు. సీమాంతర ఉగ్రవాదంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.

✪ అమెరికా పర్యటన తర్వాత మోదీ నెదర్లాండ్స్ చేరుకుని, ప్రధాని మార్క్ రూత్‌తో సమావేశమయ్యారు.

జులై

5: ప్రధాని మోదీ మూడురోజుల ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జెరూసలేంలో చర్చలు జరిపారు. అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్‌తోనూ సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

7: జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు.

ఆగస్టు

24: నేపాల్ ప్రధాని షేర్ బహుదూర్ దేవుబా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు. ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి.

31: స్విట్జర్లాండ్ అధ్యక్షురాలు డోరిస్ లూథర్డ్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

సెప్టెంబరు

4: చైనాలోని షామన్‌లో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

12: బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

14: రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని షింజో అబే ప్రధాని మోదీతో గాంధీనగర్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

అక్టోబరు

4: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాలుగు రోజుల తొలి విదేశీ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఒమర్‌గులేహ్‌తో జిబూతీలో సమావేశమయ్యారు.

24: అఫ్గనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

30: ఇటలీ ప్రధానమంత్రి పవోలో జెంటిలోని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

నవంబరు

1: భారత పర్యటనలో భాగంగా భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో దిల్లీలో సమావేశమయ్యారు.

13: మనీలాలో 'ఆసియాన్' వాణిజ్యవేదిక సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

14: మనీలాలో నిర్వహించిన 15 వ ఆసియాన్-భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు.

డిసెంబరు

13: కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్‌ల్యాండ్ నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

23: రష్యా ఉపప్రధాని దిమిత్రీ రొగోజిన్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

రచయిత – సీహెచ్ కృష్ణప్రసాద్

1 ఏప్రిల్

భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన మలేసియా ప్రధానమంత్రి నజీబ్ అబ్దుల్ రజాక్ ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.



30 మే

ప్రధాని మోదీ నాలుగు దేశాల పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌తో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. 12 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశారు.



6 సెప్టెంబరు

ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మొదటిసారిగా మయన్మార్ చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌సాన్ సూచీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.



5 అక్టోబరు

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇథియోపియా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు మాలాతు తెషోమేతో రాజధాని అడీస్ అబాబాలో చర్చలు జరిపారు.



Beesula Rajaiah, Mahadevpur

Q: Respected sir, please explain the meanings of the following words in Telugu with examples.

1. Perception 2. Perpetuate 3. Crave for
4. Take leave of 5. Supervision 6. Astonishment
7. Case of

A: 1) దేన్నైనా మనం అర్థం చేసుకునే తీరు. Eg: My perception of his nature is different from the others' perception of his nature.

2. Do something bad. Eg: He perpetuated the murder.

3. పరితపించి పోవడం. Eg: Having lost his mother in his early age, he is craving for a mother's love.

4. వీడ్కోలు పలకడం. Eg: He took leave of his father before going to America.

5. పర్యవేక్షణ. Eg: Under his supervision the work was done well.


6. విపరీతమైన ఆశ్చర్యం. Eg: I was filled with astonishment when I heard that I won a lakh rupees in the lottery.

7. The correct expression is 'in case of' = ఆ పరిస్థితిలో
Eg: In case of serious illness go to a doctor.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

VOCABULARY



1. Expedite = Speed up. (వేగవంతం చేయడం)
Eg: The manager wanted the setting up of another branch of the company expedited.

✪ Expedite X Slow down (తాత్సారం చేయడం).
Eg: The progress of the work on the bridge has slowed down.

2. Interrupt = To cause a break (అంతరాయం కలిగించడం).
Eg: To announce something, he interrupted the programme.

✪ Interrupt X Continue (కొనసాగించడం).
Eg: They continued the programme without any interruption.

3. Sedentary = Not moving / seated at a place / stationary (ఒకేచోట కూర్చుని చేసే పని)
Eg: A clerk's job is a sedentary job (because they are seated most of the time and do not move).

✪ Sedentary X mobile (moving) (కదిలే).
Eg: A police constable's job is mobile.

4. Transparent = a) Allowing light to pass through so that objects on the other side can be seen (పారదర్శకమైన).
Eg: Glass is transparent X opaque (కాంతిని అడ్డుకునే)

b) Easy to understand (సులభంగా అర్థం చేసుకునే).
Eg: His ideas are very transparent

✪ Transparent X dark / difficult to understand (అర్థం కాని).

5. Adequate = Enough (చాలినంత)
Eg: He has adequate money to buy a house.

✪ Adequate X Inadequate / meagre (తక్కువైన).
Eg: His earnings are so meagre that he cannot buy a house.



Writer
- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.
Email your questions to:
pratibhadesk@eenadu.net

Wish strongly for something...

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 972

Chinna Gowd

Q: Sir, please define the following words in Telugu with some examples.

1. Conjugation of tenses
2. Voice (active& passive)
3. Transcoding information
4. Vowel 5.Consonant 6. Dipthongs
7. Semi-vowels 8. Spotting errors
9. Paranyms 10. Aspect.

A: 1) Conjugation of tenses means forming the present tense, the past tense and the future tense of a verb, along with the subdivisions - the simple, continuous, the perfect and the perfect continuous tenses of a verb. (ఒక verb కు Tenses ఏర్పరచడాన్ని conjugation అంటారు. ప్రస్తుతం, ఎప్పుడూ, అలవాటు ప్రకారం చేసేది present tense. గతంలో ఉండటం, జరిగిన వాటిని past tense అంటాం. భవిష్యత్‌లో జరిగేదాన్ని future tense అంటాం.

2. In the active voice, we say, somebody does something, and in the passive voice, we say something is done by somebody (Active voice అంటే ఒకరు ఒక పని చేశారు అని చెప్పడం. Passive voice అంటే ఒకరి చేత ఒక పని చేయబడింది అని చెప్పడం).

Eg: Active Voice: Ramana says something.
Passive voice: Something is said by Ramana.

Only verbs with objects have passive voice, except in the case of imperative sentences like, orders, requests, etc. (ఆజ్ఞలు, విన్నపాలు లాంటి వాక్యాలకు తప్ప, object లేని verbs కు passive voice ఉండదు.)

3. Transcoding information is adapting information to the digital version. This is technical, and however much it may be explained here, it is difficult to understand. (డిజిటల్ పద్ధతిలో సమాచారాన్ని మార్చడాన్ని Transcoding అంటారు. ఇది పూర్తిగా సాంకేతికం.)

4. Vowel sounds are sounds which we utter with our mouths open, vowel sounds అంటే తెలుగులో అచ్చులు. and the tongue or the lips not touching the other parts of the mouth. Vowels are not letters but the sounds of speech made by the organs of the mouth. (అచ్చులు అంటే అక్షరాలు కావు. నోటితో ఉచ్చరించే శబ్దాలు. In English the sounds represented by a, e, i, o, and u are vowel sounds. ఆంగ్లంలో a, e, i, o, u లు తెలిపే శబ్దాలను vowels అంటారు).

5. Consonant sounds are those which are made by the contact of one organ of the mouth with another organ of the mouth. Except the sounds represented by a, e, i, o and u are consonants. Consonants అంటే హల్లులు. ఆంగ్లంలో a, e, i, o, u లతో లేని శబ్దాలను consonants అంటాం.

6. Diphthongs are sounds formed by a combination of two vowels in a single syllable, in which the sound begins as one vowel, and moves towards another. Eg: Coin, loud, side. In coin, the sound begins with o and moves towards i. So here, the combination of the sounds of 'o' and 'i' is a diphthong.

7. A semivowel is a sound that is between a vowel and a consonant. Eg: H and Y.

8. Spotting errors means finding out the mistakes in a sentence.

9. Paranyms are euphemisms, that is, expressing an unpleasant matter in a pleasant manner. Eg: He is not such a fool as to be cheated by anybody.

10. Aspect is the positioning of something - it has other meanings too.



Kaja Syamala

Q: Please let me know the following in English
ఈ రోజుల్లో వచ్చే సినిమా హీరో, హీరోయిన్స్‌ను చూడలేకపోతున్నాం. చూడటానికి ఎవరూ బాగుండటం లేదు - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లో ఏమనాలి?

A: We find it difficult to see / we cannot see the heroes and heroines of today, as none of them is good looking.

Raju Surla

Q: Dear sir, please explain the following words in Telugu with examples.

1. Convulsed with 2. Convicted of
3. Convinced of 4. Distinguish from
5. Die for

A: 1. బాగా వణికిపోవడం, మన అదుపు లేకుండా
Eg: Because of a high fever, he was convulsing.

2. Punished (శిక్షపడటం). **Eg:** The judge convicted him to six months in jail.

3. This is the same as No 2.

4. Make a difference (వ్యత్యాసం చూపడం).
Eg: The teacher distinguished him from the others in the class because he was very clever.

5. Wish strongly for something.
Eg: Having lost his parents he is dying for parental love.

Grammar & Usage



In the last lesson we have seen the uses of was/were, the past doing word (Eg: saw, went, took, loved, linked, etc.) Now we are going to see the past perfect forms and the past perfect continuous forms.

Examples of the past perfect continuous tense: a) Had been, b) had + PP (past participle / V3).

'Had been' talks of an earlier of two past states of being (గతంలో రెండు ఉండటాలు ఉన్నప్పుడు, ముందర ఉన్నదానికి had been వాడతాం.)

He had been an MLA, before he was a minister. (అతడు మంత్రిగా ఉండే ముందు MLAగా ఉన్నాడు. అంటే ఇప్పుడు మంత్రిగా కూడా లేడు).

He had been in Vijayawada and then he was in Mumbai (మొదట విజయవాడలో ఉన్నాడు. తర్వాత ముంబయిలో ఉన్నాడు - ఇప్పుడు ముంబయిలో కూడా లేడు)

'Had been' అనేది 'be' form కదా, అంటే అది ఉండటాన్ని తెలుపుతుంది. ఇప్పుడు had + PP (V3) గురించి తెలుసుకుందాం. ఉదా: had seen, had gone, had done, etc. This verb talks about an action earlier than another past action. అంటే గతంలో రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

Eg: a) He told me yesterday that he had seen the movie. (నిన్న నాతో చెప్పాడు తాను ఆ సినిమా (అంతకు ముందే) చూశానని - గమనించండి: ఇక్కడ గతంలో జరిగిన రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

b) The train had left before I entered the station (నేను స్టేషన్లోకి ప్రవేశించకముందే రైలు వెళ్లిపోయింది) - ఇక్కడ కూడా, రెండు గతంలో జరిగిన పనులు ఉన్నాయి. ముందు జరిగింది రైలు వెళ్లిపోవడం, తర్వాత నేను ప్రవేశించడం. ఇదీ had + PP (V3) ఉపయోగం.

తర్వాతి verb, had been + ing: ఇది గతంలో ముందు ప్రారంభమై, రెండో పని జరిగేవరకు కొనసాగిన పనిని తెలుపుతుంది.

Eg: She had been working here until she got transferred (ఆమె బదిలీ అయ్యేవరకు ఇక్కడే పని చేస్తూ ఉండేది). ఇక్కడ ఆమె పని చేయడం, ఆమె బదిలీ అయ్యేవరకు కొనసాగింది. అందుకని ఒక పని ముందర ప్రారంభమై, రెండో పని జరిగే వరకు కొనసాగిన పనిని had been + ing form లో తెలుపుతాం. ఇవన్నీ కూడా past tense forms. మరి కొన్ని వివరాలు వచ్చేవారం.

హాయ్... నేస్తాలూ... బాగున్నారా... ప్చ్... 2017 ఇట్టే గడిచిపోయింది. హాయిగా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపేశాం. సంవత్సరమంతా బోలెడు సంఘటనలు జరిగాయి. అందులో కొన్ని మనల్ని సంతోషపెడితే.. కొన్ని ఏడిపించేశాయి... మరికొన్ని మన ముఖాల్లో నవ్వులు పూయించి అలరించాయి. ఆశ్చర్యపరిచి... ఆటాడించి, మాయ చేసి... ఊరించి ఊరడించాయి ఇంకొన్ని. సరదాగా వీటికి అవార్డులు ప్రకటించేద్దామా... కొత్త ఏడాదిలో అడుగుపెట్టే ముందు... ఒక్కసారి మరొక్కసారి... ఆ ముచ్చట్లు గుర్తుకు చేసుకుందామా!

ఎన్నెన్నో గుర్తులు!

హాలీవుడ్ హీరో...


మెరిశాడు!

ఆడుతూ పాడుతూ ఆడుకునే వయసులోనే మన నేస్తం హాలీవుడ్‌లో హీరో అయిపోయాడు. ఈ ఏడాది మెరిసిన చిన్నారిగా నిలిచాడు. ఎందుకంటే తను ఇంగ్లిష్ సినిమాలో పెద్ద పాత్రనే దక్కించుకున్నాడు. అవునూ! ఈ అబ్బాయి పేరు రోనీ ఆకురాతి. వీళ్ల సొంతూరు పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం. అయితే వీళ్ల అమ్మా నాన్నాలతో కలిసి అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ఉంటాడు. నటన మీద తనకున్న ఆసక్తిని గ్రహించిన వాళ్ల అమ్మ రోనీని యాక్టింగ్ స్కూల్లో చేర్చారు. అక్కడే తను నటన పాఠాలు నేర్చుకున్నాడు. చివరికి 'గ్రోయింగ్ అప్ స్మిత్' సినిమాలో హీరోగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అదీ అంత తేలికగా ఏం రాలేదు. ఆ పాత్ర కోసం వెయ్యి మందికి పైగా పిల్లలు పోటీపడ్డారు. అందరికంటే రోనీ హావభావాలు దర్శకుడికి బాగా నచ్చడంతో చిత్రంలో నటించే అవకాశం వచ్చింది.

జీవి కొంచెం... ఆయువు ఘనం!


ఆశ్చర్యపరిచింది!

శాస్త్రవేత్తలు ఎప్పుడూ పరిశోధనలు చేసి కొత్త కొత్త సంగతులు బయటపెడుతుంటారుగా. అలా ఈ ఏడాది ఓ ఆసక్తికరమైన విషయం తెలుసుకున్నారు. అదేంటంటే... సముద్రపు లోతుల్లో ఉండే ట్యూబ్ వార్మ్ అనే జీవుల్లో ఒకటైన 'ఎస్కర్పియా లామినటా' గురించి. దేహమంతా గొట్టాల్లా ఉండే ఈ జీవి ఏకంగా 300 ఏళ్ల కన్నా ఎక్కువే జీవిస్తుందట. అందుకే ఇప్పుడున్న జీవరాశులన్నింటిలో అత్యధికంగా బతికే ప్రాణి ఇదే కావచ్చని అనుకుంటున్నారు పరిశోధకులు. ఎక్కువగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్రం లోపల ఉండే ఈ జీవి ఆకారం చిన్నది, దానికి తోడు లోతుల్లో ఉండటం వల్ల ఇప్పటి వరకు దీని గురించి తెలియలేదట. ఏది ఏమైనా భలే జీవి కదూ!

కొత్త కొత్త చాక్లెట్!


ఊరించింది!

చాక్లెట్... ఈ పేరు వింటేనే నోరూరిపోతుంది. అయితే ఇప్పటి వరకు వీటిల్లో డార్క్, మిల్క్, వైట్ చాక్లెట్లే మనకు తెలుసు. కానీ ఈ ఏడాదిలో కొత్త రంగు కొత్త రుచితో ఓ చాక్లెట్ వచ్చి వాటి పక్కన చేరిపోయింది. పేరు రూబీ చాక్లెట్. ఎరుపు గులాబీ రంగులు కల గలిపి ఉంటుంది. ఇప్పటికే తినే ఉంటారుగా. 'అదేంటీ? చిన్న చిన్న చాక్లెట్ బిళ్లలు చాలా రంగుల్లోనే ఉంటాయే మరి దీని ప్రత్యేకత ఏంటో' అనే సందేహం వచ్చిందా? అసలు విషయం ఏమంటే.. వాటన్నింటిలో కృత్రిమ రంగులు కలుపుతారు. కానీ డార్క్, మిల్క్, వైట్, రూబీ చాక్లెట్ రంగులు మాత్రం సహజసిద్ధమైనవి. ఎలాంటి రంగులు కలపకుండా తయారుచేసినవన్నమాట. రూబీ కోకో బీన్స్‌తో తయారు చేశారీ రూబీ చాక్లెట్‌ని. తెలుపు రంగు చాక్లెట్ బార్ మార్కెట్లోకి వచ్చాక అంటే దాదాపు 80 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా చాక్లెట్లలో కొత్తరంగు వచ్చింది ఈ ఏడాదిలోనే.




ఆటాడించింది!

గిరగిరా తిప్పేసింది!

ఈ ఏడాదిలో పిల్లల దగ్గర్నించి పెద్దల వరకు ఎవరి చేతిలో చూసినా ఆ వస్తువే ఎక్కువగా కనిపించింది. అందరితో తెగ ఆడేసుకుంది.. ఆటాడించింది. అదేనండి... ఫిడ్జెట్ స్పిన్నర్. మీరూ కొనే ఉంటారుగా! 2017 మార్కెట్లోకి వచ్చిన బొమ్మలన్నింటిలో మొదటిస్థానం దీనిదే. ఆన్‌లైన్ వెబ్‌సైట్లలోనూ ఎక్కువగా కొనుగోలైందీ ఇదే. ఈ బొమ్మతో ఎలా ఆడాలో చూపిస్తూ చేసిన వీడియోలను కోట్ల మంది వీక్షించారు. చేతిలో పట్టేంత పరిమాణంలో మూడు రెక్కలతో ఉండే ఈ చిన్న బొమ్మ పరికరం బేరింగుల సాయంతో బొంగరంలా తిరిగేస్తుంది. ఆట విడుపుకే కాకుండా ఈ బొమ్మ ఒత్తిడిని దూరం చేస్తుందని పేరు తెచ్చుకుంది. ఈ ఏడాదిలో ఆకట్టుకున్న ఈ స్పిన్నర్‌ని ఎప్పుడో 1993లోనే కనిపెట్టారు.

ఆకు కాదిది జీవి..


మాయ చేసింది!

ఈ ఏడాది శాస్త్రవేత్తలు గుర్తించిన ఓ రకం కీటకం అందరినీ మాయ చేసింది. ఎందుకంటే అదిఅచ్చం ఆకులాగే ఉంటుంది. ఈ జీవి కాట్యాడిడ్ పురుగుల జాతిలో కొత్తది. దాని శరీరం, కాళ్లు.. శరీరభాగాలన్నీ చిగురుటాకుల్లాగే ఉంటాయి. కనుమాయ చేసేలా ఉన్న ఇది శాస్త్రవేత్తల కళ్ల నుంచీ ఇప్పటి వరకూ తప్పించుకుంది. చివరికి ఈ ఏడాదిలో మాత్రం దొరికిపోయింది. మలేసియాలో బోర్నియోలో ఈ వింత పురుగును గుర్తించారు. ఆకులు అలముల మధ్యలో ఉన్న దీన్ని పరిశీలనగా చూస్తే తప్ప ఇది జీవన్న విషయం ఎవ్వరికీ తెలియదు. వీటిల్లో ఆడకీటకాలు ఇలా గులాబీరంగులో నిగనిగలాడుతూ ఉంటాయి. మగవి ఆకుపచ్చ రంగులో ఆకులాగే ఉంటాయి.

పే...ద్ద ఫెర్రిస్ వీల్!


కిక్కిచ్చింది!


మనకు రైడ్లంటే భలే సరదా. వాటిల్లో ఎక్కాలన్నా... వాటి కబుర్లు వినాలన్నా మనకెంతో ఇష్టం మరి. అందుకే ప్రపంచంలో వింతైన భారీ రైడ్లు ఏర్పాటు చేస్తే ఆ సంగతులు వెంటనే చెప్పేసుకుంటాం. అలా ఈ ఏడాదిలో కొత్తగా వచ్చింది ఓ ఫెర్రిస్ వీల్. చైనాలోని వీఫాంగ్ నగరంలో ఏర్పాటు చేశారు దీన్ని. పెద్ద చక్రంలా ఉండి గుండ్రంగా రయ్యి రయ్యిమని తిప్పేసే ఫెర్రిస్ వీల్ తెలుసుగా. వాటిల్లోనే భిన్నమైందిది. ఆ ప్రత్యేకత ఏమిటంటే... చక్రం మధ్యలో చువ్వలు లేని ఏకైక ఫెర్రిస్ వీల్. పైగా ప్రపంచంలోని ఎత్తయిన వీల్స్‌లో ఒకటైన 'లండన్ ఐ' కన్నా ఇదే పెద్దది. 1,771 అడుగుల ఎత్తులో ఉన్న బైలాంగ్ రివర్ బ్రిడ్జ్‌పై కట్టిన ఈ జెయింట్ వీల్ ఎత్తు ఏకంగా 476 అడుగులు. మొత్తం 36 గదులతో భారీ ఉంగరంలా అందర్నీ ఆకర్షించింది. గిరగిరా తిరిగేస్తూ ఎక్కిన వారికి గుండె జారిపోయినట్టు గమ్మత్తయిన అనుభూతినిస్తోంది. తెగ ఆకట్టుకుంది.

ఎంత పనిచేసింది!


భయపెట్టింది!

ఈ ఏడాది కంప్యూటర్లు, ఫోన్లలో పిల్లల్ని భయభ్రాంతులకు గురిచేసిన గేమ్ బ్లూవేల్. బ్లూవేల్ ఛాలెంజ్ పేరుతో ఇది ఆటగాళ్లను ఆత్మహత్య చేసుకునేటట్లు ప్రేరేపించి వారి జీవితాల్ని బలితీసుకుంటుంది. నిజానికి ఈ బ్లూవేల్ డౌన్‌లోడ్ చేసుకుని ఆడే ఆట కాదు. సాఫ్ట్‌వేర్ కూడా కానే కాదు. ఇంటర్నెట్‌కు ఆకర్షితులైన పిల్లలకు ప్రత్యేక స్నేహితులుగా పరిచయం చేసుకుని రహస్యంగా ఆన్‌లైన్ ఛాలెంజ్‌లు ఇస్తుంది. బ్లేడుతో చేతిపై చిత్రాలు గీసుకోవడం లాంటి హింసతో కూడిన టాస్క్‌లతో ప్రాణాలు తీసేస్తుంది. ఈ ఏడాదే వచ్చిన ఈ ఆట కొంత మంది ప్రాణం తీసి వారి ఇంట్లో వారికి తీరని వేదనను మిగిల్చింది. తల్లిదండ్రుల్ని ఎక్కువ కలవర పెట్టిన ఈ గేమ్ ఈ ఏడాది మనల్ని చాలానే భయపెట్టేసింది. ఈ ఆటను నిషేధించే స్థాయికి తీసుకెళ్లింది.

ఎమోజీల సందడి..


అలరించింది!

ఈ ఏడాది వచ్చిన, పిల్లలకు ఎక్కువగా నచ్చిన.. యానిమేషన్ సినిమా 'ది ఎమోజీ'. ఫోను, మేసేజింగ్ యాప్‌ల్లో మనం ఎక్కువగా ఎమోజీల్ని వాడేస్తుంటాం. వాటికే నోరుంటే అవి మాట్లేడేస్తే ఎలాగుంటుంది? అదే ఈ సినిమాలో చూడొచ్చు. దీనిలో హీరో ఎమోజీ జీన్. తోటి ఎమోజీలన్నీ ఒక్కొక్క హావ భావాన్నే పలికిస్తే తాను మాత్రం చాలా రకాల హావ భావాల్ని పలికిస్తుంది. అయితే అదే తన గొప్పదనం అని గుర్తించకుండా పక్కవాటిలా మారాలనుకుంటుంది. అందుకు కోడ్ కనిపెట్టడం, చివరికి తనలా ఉండటమే ప్రత్యేకత అని తెలుసుకోవడం కథ. అయితే ఎమోజీ బొమ్మలు మాట్లాడుకోవడం, వాటి హావభావాలు, వేషధారణ... చూస్తుంటే అన్నీ భలే గమ్మత్తుగా అనిపిస్తాయి. అందుకే ప్రపంచ దేశాలన్నీ ఈ సినిమాని ఆసక్తిగా చూశాయి. సోనీ పిక్చర్స్ తీసిన ఈ సినిమాలో వేషధారణలు తమాషాగా ఉన్నాయి. అలాంటివి ధరించి కొంత మంది వీధుల్లో ఒక్కచోట చేరారు. గిన్నిస్ రికార్డు కొట్టారు.

విద్యుత్ మరమ్మతులు...విద్యార్థులకు పాట్లు!


కుల్కచర్లలో పనులు చేస్తున్న సిబ్బంది

కుల్కచర్ల, న్యూస్‌టుడే: కుల్కచర్ల మండల కేంద్రంలో శనివారం విద్యుత్ లైన్ల నిర్వహణ, అవసరమైన మరమ్మతులను ట్రాన్స్‌కో అధికారులు నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు పనులు జరిగాయి. వేలాడుతున్న తీగలను సరిచేసేందుకు అంతర్గత స్తంభాలను పాతడంతో పాటు అవసరమైన చోట్ల తీగలను బిగించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో కుల్కచర్ల ఎస్టీ వసతి గృహం విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారు. వసతి గృహంలో మూడు వందలకు పైగా విద్యార్థులు ఉండటంతో నిల్వ ఉంచిన నీళ్లు సరిపోలేదు. దీంతో మధ్యాహ్నం భోజనం చేసిన తరవాత విద్యార్థులు ప్లేట్లను పట్టుకొని ఎక్కడ చేతి పంపులు కనిపిస్తే అక్కడికి వెళ్లి ప్లేట్లను శుభ్రం చేసుకుని నీటిని తాగారు. సాయంత్రం వేళ మళ్లీ విద్యుత్ సరఫరా జరగడంతో నీటి సరఫరా ప్రారంభమైంది. దీంతో విద్యార్థులు ఊపిరి తీసుకున్నారు.


చేతి పంపు వద్ద ఎస్టీ వసతి గృహం విద్యార్థుల అవస్థలు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే..., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

సాయంత్రం

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం
11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్
సాయంత్రం
04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహలక్ష్మీ రికార్డింగ్ డాన్స్ ట్రూప్'
రాత్రి
07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
★ సైజ్ జీరో (ఉ. 7:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 1:30, సా. 6:30, రా. 08:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
★ డా.ఈటీవీ (ఉ. 9:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మగ మహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గుర గోధుమ బెర్రీ క్రేప్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి - బొహెమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, ఉ.9.30: గోరు ముద్దలు - సూజీ & బ్రెడ్ పిజ్జా, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - కోకోనట్ కాజు మైసూర్ పాక్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, ఉ.11.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్స్), మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - పొటాటో వీల్స్, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: బెస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, సా.3.30: కారాలు, పొడులు - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, సా.4.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఖీమ సమోసా, రా.7.45: డైట్ మెనూ - మష్రూమ్ ఆమ్లెట్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 º, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360 º, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360º, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360º, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360º, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360º, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

SVBC (TTD) — **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

ZEE తెలుగు — **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017 , **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

maa — **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం-3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

GEMINI — **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరేట్ స్టార్‌తో.., 09-30 బ్లాక్ బాస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

HBO — ఉదయం: 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, మధ్యాహ్నం: 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడ్‌గాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, సాయంత్రం: 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, రాత్రి: 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి.ఐ.జో :రిటాలియేషన్.

STAR MOVIES — **ఉదయం:** 06-16 పెర్సీ జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజి, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, **రాత్రి:** 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

Sony PIX — ఉదయం: 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, మధ్యాహ్నం: 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, సాయంత్రం: 06-03 ది కరాటే కిడ్, రాత్రి: 09-14 లూసి, 11-00 హిట్స్.

StarGOLD — ఉదయం: 05-30 లిటిల్ కృష్ణా 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, **మధ్యాహ్నం:** 01-35 హౌజ్‌ఫుల్ 2, **సాయంత్రం:** 05-00 సన్ ఆఫ్ సర్దార్, **రాత్రి:** 07-55 సింగం, 11-00 బజరంగీ బాయ్‌జాన్.

వరినారు పెంపకంలో జాగ్రత్తలు



యాసంగి వరినారు పెంపకంలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను కంపసాగర్ కేవీకే శాస్త్రవేత్త శంకర్ సూచించారు. యాసంగిలో నారుమడికి ప్రత్యేక శ్రద్ధ అవసరం. నారుమడిని 10-12 రోజుల వ్యవధిలో మూడు దఫాలుగా దమ్ముచేసి చదును చేసుకోవాలి. రెండు గుంటల నారుమడికి 2 క్వింటాళ్ల కోళ్ళ ఎరువు లేదా వర్మి కంపోస్ట్ వేసి కలియదున్నాలి. దీనివల్ల చలి వాతావరణంలో కూడా నారు ఎదుగుదల బాగా ఉంటుంది.

విత్తనశుద్ధి: కిలో విత్తనానికి 3 గ్రా. కార్బండాజిమ్ కలిపి విత్తనశుద్ధి చేయాలి. తడి విత్తనానికి దంప నారుమడి అయితే లీటర్ నీటికి 1 గ్రా. కార్బండజిమ్ కలిపిన ద్రావణంలో విత్తనాలను 24 గంటలు నానబెట్టి ఒక రోజు మండె కట్టుకోవాలి. ఖరీఫ్‌లో పండించిన విత్తనాలను వెంటనే యాసంగిలో సాగు చేసే పక్షంలో, నిద్రావస్థను గమనించి విత్తుకోవాలి. నిద్రావస్థను తొలగించేందుకు లీటర్ నీటికి 6.6 మి.లీ. గాఢ నత్రికామ్లం కలిపిన ద్రావణంలో విత్తనాలను నానబెట్టాలి.

ఎరువుల యాజమాన్యం: రెండు గుంటల నారుమడికి 2 కిలోల నత్రజని చొప్పున.. కిలో విత్తనం చల్లే ముందు, మరో కిలో విత్తిన 12-14 రోజులకు వేయాలి. 2 కిలోల భాస్వరం, కిలో పొటాష్‌నిచ్చే ఎరువులు దమ్ములోనే వేయాలి.

రాత్రి వేళ్లలో ఉష్ణోగ్రతలు చాలా తక్కువగా ఉన్నప్పుడు.. నార్లు ఎర్రబడుతుంటాయి. దీనిని అధిగమించేందుకు వరి నారు మళ్ల పక్కన కర్రలు పాతి, పాలిథీన్ షీట్ లేదా ప్లాస్టిక్ సంచులతో కుట్టిన పట్టాలను రాత్రి వేళ కప్పి, ఉదయాన్నే తీసేయాలి. చలి ఎక్కువగా ఉన్నప్పుడు నారుమడిలో రాత్రి వేళ నీరు నిండుగా ఉంచి, తెల్లవారుజామున తీసేసి కొత్త నీరు పెట్టాలి. యాసంగిలో కాండంతొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి నారుదశ నుండి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నారు తీయడానికి వారం రోజుల ముందు రెండు గుంటల నారుమడికి (200 చ.మీ.) కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 800 గ్రాములు వేయాలి. ఈ చర్యల ద్వారా నారు చలి వాతావరణాన్ని తట్టుకొని, ఆరోగ్యంగా పెరిగి 25-30 రోజులలో, 3 ఆకులతో నాటు వేసే దశకు వస్తుంది. రబీలో జింక్ లోప లక్షణాలు కన్పిస్తే.. నివారణకు జింక్‌సల్ఫేట్ 2 గ్రా., లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, త్రిపురారం

వ్యవసాయ పరిజ్ఞానం- క్విజ్

1. కింది పోషక ధాతువుల్లో పంట మొక్కలు, పండ్ల వృక్షాలకు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం లేని సూక్ష్మపోషకం?
ఎ) మాంగనీసు బి) బోరాన్
సి) సోడియం డి) సున్నం

2. ఖనిజాలు అనేవి ముఖ్యంగా?
ఎ) పంటల సాగుకు అవసరమైనవి
బి) పునరుత్పత్తి చేయలేనివి
సి) పరిశ్రమాభివృద్ధికి డి) ఏదీకాదు

3. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతం?
ఎ) దక్కను పీఠభూమి బి) జైసల్మేర్
సి) అనంతపురం డి) జోధ్‌పూర్

4) పొగమల్లె బెడద లేకుండా చేసేందుకు శాశ్వత నివారణ చర్య ఏది?
ఎ) వేసవి లోతు దుక్కులు చేసి 2, 3 సంవత్సరాలు పంటమార్పిడి చేయాలి
బి) లోతుదుక్కులు చేసి వంగ టొమాటోతో పంట మార్పిడి చేయాలి
సి) లోతు దుక్కులు చేయాలి
డి) పంట విరామం పాటించాలి

5. సూక్ష్మజీవులను ఉపయోగించి కాలుష్య కారకాలను నిర్మూలించే విధానాన్ని ఏమంటారు?
ఎ) బయో అక్యుమలేషన్ బి) బయోలాజికల్ కంట్రోల్ సి) బయోరెమిటేషన్
డి) బయోమ్యాగ్నిఫికేషన్

6. తెలంగాణ ప్రాంతంలో ఎక్సాలి పంటగా చెరకు నాటేందుకు అనువైన సమయం?
ఎ) ఆగస్టు నుండి సెప్టెంబరు బి) డిసెంబరు నుండి జనవరి సి) జనవరి నుండి మార్చి
డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు

7. నువ్వు పంటకు అనువైన సమయం ఏది?
ఎ) వర్షాకాలం బి) మాఘీ పంటకాలం
సి) చలికాలం డి) వేసవికాలం

8. కర్బూజ సాగుకు నేల ఉదజని సూచిక ఎంతుండాలి?
ఎ) 5.5 కంటే తక్కువ బి) 6.0 నుండి 7.0 వరకు మిక్కిలి అనుకూలం సి) 8.5 కంటే ఎక్కువ
డి) 4.0 నుండి 5.0 వరకు మిక్కిలి అనుకూలం

9. అగాకర జాతి మొక్కల ప్రత్యుత్పత్తి ఎలా?
ఎ) విత్తనం ద్వారా బి) 5 కణుపులున్న కొమ్మల ద్వారా సి) దుంపల ద్వారా
డి) వీలును బట్టి అన్ని విధానాలలో

సమాధానాలు
1) సి 2) బి 3) బి 4) ఎ 5) సి
6) బి 7) డి 8) బి 9) డి

కూర్పు: గొంటుముక్కల రామయ్య

వ్యవసాయ క్షేత్రాలపై పోలీసుల నజర్!

నయా జోష్‌లో యువత హల్‌చల్‌పై నిబంధనలు



పూడూరు సమీపంలోని ఓ వ్యవసాయ క్షేత్రం

న్యూస్‌టుడే, పూడూరు

నూతన సంవత్సర (2018) వేడుకలను ఉత్సాహంగా జరిపేందుకు జిల్లా యువత ఆసక్తి చూపుతున్నారు. దీన్లో భాగంగా విందులు.. వినోదాలు నిర్వహించేందుకు అనువైన ప్రదేశాలను వెతుకుతున్నారు. ఇదే అదనుగా కొందరు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేందుకు ఆస్కారం ఉంది. మద్యం జోష్‌లో పార్టీలు చేపట్టి సరదా చేయాలని చూస్తున్నారు. ఇలాంటి సమయంలో గత అనుభవాల దృష్ట్యా పోలీస్ యంత్రాంగం అంతా అప్రమత్తమవుతోందని, శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని నివారించేందుకు చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

పూడూరు ప్రత్యేకం

జిల్లాలోని పూడూరు మండల పరిధిలో అనేక గ్రామాల్లో వ్యవసాయ క్షేత్రాలు అధికంగా ఉన్నాయి. ఇక్కడ సుమారు 150 వరకు వ్యవసాయ క్షేత్రాలు ఉన్నాయి. కొన్ని అటవీ ప్రాంతం సమీపంలో ఉండటంతో పాటు చుట్టూ గోడలతో కూడిన ప్రహరీలు, కంచెలు దర్శనమిస్తున్నాయి. లోపల ఖరీదైన భవనాలు విశాలమైన గదులు... సకల సౌకర్యాలు ఉంటాయి. ఒక్కో వ్యవసాయ క్షేత్రం దాదాపు 5 ఎకరాల నుంచి 100 ఎకరాల వరకు విస్తీర్ణంలో ఉన్నాయి. చుట్టూ మామిడితోటలు మధ్యలో భవనాలు. కొత్తవారు, తెలియని వారు ఇందులోని వెళ్లాలంటే యజమానుల అనుమతులు లేనిదే ప్రవేశించలేరు. కొన్నింటిలో కుక్కలను కాపలా కోసం వదులుతారు. వ్యవసాయ క్షేత్రాల్లో పోలీసుల నిఘా కూడా అంతగా ఉండదు. వ్యవసాయ క్షేత్రంలో తగిన సదుపాయాలు ఉండటంతో కొత్త సంవత్సరం వేడుకలు చేసుకునేందుకు మహానగరం నుంచి ప్రతి సంవత్సరం అధికంగా వస్తుంటారు.

● వికారాబాద్ జిల్లా పూడూరు మండల కేంద్రానికి హైదరాబాద్ నగరం సుమారు 60 కిలో మీటర్ల దూరం కలిగి ఉండటంతో పాటు హైదరాబాద్ బీజాపూర్ అంతరాష్ట్ర రహదారి ఉండటంతో అనుకూలమైంది. దీంతో ఇక్కడి ప్రదేశం అంటే ఆసక్తి చూపుతారు. వ్యవసాయ క్షేత్రాలకు చెందిన యజమానులు పిల్లలు తమ స్నేహితులతో కలిసి కొత్తసంవత్సర వేడుకలను నిర్వహించుకుని ఆనందాన్ని పంచుకునేందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటారు. కొందరు సామరస్యంగా నిర్వహించుకోవటం మంచిదే అయినా మరి కొందరు మద్యం సేవించటం అమ్మాయిలను రప్పించి డీజేలను ఏర్పాటు చేసుకుని అమ్మాయిలతో కలిసి యువకులు నృత్యాలు చేసేందుకు అవకాశం ఉంది. ఇదే అదనుగా కొన్ని వ్యవసాయ క్షేత్రాల్లోకి నగరం నుంచి వ్యభిచారులను కూడా తీసువచ్చి ఎవరికీ అనుమానం రాకుండా రహస్యంగా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించేందుకు కూడా ఆస్కారం ఉంది.

● గతంలో మీర్జాపూర్ పరిధిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఇలాంటి సంఘటన చోటుచేసుకుంది. అప్పటి ఏఎస్సై నర్సిములుగౌడ్ అర్ధరాత్రి వ్యవసాయ క్షేత్రంపై దాడులు చేసి కారకులైన అమ్మాయిలతో పాటు కొందరు యువకులను అదుపులోకి తీసుకుని కేసునమోదు చేశారు. వేడుకలను ప్రశాంతంగా జరిపితే మంచిదే అయినా పోలీసుల కళ్లుగప్పి లేనిపోని పోకడలకు పోతే తగిన మూల్యం చెల్లించుకునేందుకు ఆస్కారం ఉంటుందని పోలీసులు హెచ్చరికలు చేస్తున్నారు.

● కొత్తసంవత్సరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకునేందుకు పోలీసులు పలు ఆంక్షలు విధించారు. ప్రమాదాల నివారణకు జిల్లాలో డిసెంబరు 31న అర్ధరాత్రి వరకు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అన్నపూర్ణ ఇప్పటికే అన్ని పోలీస్ స్టేషన్‌లకు ఆదేశాలు జారీ చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపితే పోలీసులు కఠినంగా వ్యవహరించనున్నారు.

అర్ధరాత్రి వరకు తనిఖీలు: ఆంజనేయులు, ఎస్సై, పూడూరు

నూతన సంవత్సర వేడుకలలో డీజేలకు అనుమతులు లేవు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో తిరిగి సమాచారాన్ని తెలియజేస్తున్నాం.. ఆదివారం అర్ధరాత్రి వరకు ప్రత్యేకంగా వాహనాల తనిఖీలు చేపట్టనున్నాం. మద్యం తాగి రోడ్డుపై కనిపిస్తే తగిన చర్యలు తీసుకుంటాం. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం.. అమ్మాయిలను రప్పించి నృత్యాలు చేయటం కుదరదు. ఎప్పటికప్పుడు దృష్టి సారించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తాం.. అందరు సహకరించి నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా చేసుకోవాలి.

బంట్వారం, న్యూస్‌టుడే: కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని బంట్వారం ఎస్సై శేఖర్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాత్రి పది దాటిన తర్వాత గ్రామాల్లోని ప్రధాన కూడలిల వద్ద డీజే, సౌండ్‌లు ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలంలో ఏ గ్రామంలోనైనా పేకాట ఆడితే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కొత్త సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరపాలని సూచించారు.



వ్యవసాయ క్షేత్రంలో జరిగిన సంఘటనపై ఆరా తీస్తున్న అప్పటి డీఎస్పీ శృతకీర్తి (పాతచిత్రం)

బస్సు చక్రాలు ఊడిపోవడానికి మెకానిక్‌దే తప్పిదం

తాండూరు ఘటనపై నివేదికలో వెల్లడించిన అధికారి



గొట్టిగకుర్దు వద్ద ఆగిపోయిన ఆర్టీసీ బస్సు



కొత్తగా అమర్చిన నట్, బోల్టులు

తాండూరు: ప్రయాణంలో ఆర్టీసి బస్సు వెనుకాల ఉన్న చక్రం ఊడిపోవడానికి ప్రధాన కారణం సామర్థ్యం పనులు సవ్యంగా నిర్వహించని మెకానిక్‌దే తప్పిదమని అధికారులు విచారణానంతరం తేల్చారు. ఈమేరకు సదరు మెకానిక్‌ను ప్రస్తుతం విధుల నుంచి తప్పించారు. తాండూరు ఆర్టీసి డిపోకు చెందిన ఏపీ28 జడ్3531 బస్సు ఈనెల 27న ఉదయం కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ నుంచి 60 మంది ప్రయాణికులతో తాండూరుకు వస్తోంది. ఈ క్రమంలోనే మార్గమధ్యలోని కాగ్నా వంతెనపైకి రాగానే బస్సు వెనుకాల ఎడమ వైపున ఉన్న రెండు చక్రాల్లో ఒక చక్రం ఊడిపోయింది. ప్రయాణికుల అరుపులు, కేకలతో అప్రమత్తమైన కండక్టర్ డ్రైవర్‌నూ అప్రమత్తం చేశారు. దీంతో తేరుకున్న డ్రైవర్ ప్రమాదం జరుగకుండా చూసిన విషయం విదితమే. స్థానికంగా కలకలం రేపిన ఘటనపై జిల్లా ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ విచారణకు ఆదేశించారు. దీంతో మరుసటి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు తాండూరు డిపోలో బస్సుల మరమ్మతు పనులు జరిగే గ్యారేజీలో జిల్లా మెకానిక్ విభాగం పర్యవేక్షకులు రాజేష్ విచారణ జరిపారు. 23వ తేదీన మరమ్మతు పనులు చేసిన బస్సు ప్రయాణంలో ఉన్నపుడు వెనుక చక్రాలు కేవలం నాలుగు రోజుల్లోనే ఊడిపోవడాన్ని తప్పుపట్టారు. చక్రాలు ఊడిపోవడానికి ప్రదాన కారణం నట్‌బోల్టులను సవ్యంగా బిగించలేదని విచారణలో తేల్చారు. జరిగిన ఘటనపై పూర్తి స్థాయిలో జరిపిన విచారణ నివేదికను పర్యవేక్షకులు రాజేష్ డివిజనల్ మేనేజర్‌కు సమర్పించారు. ఈమేరకు ఆయన నివేదిక ఆదారంగా సంబంధిత మెకానిక్‌పై చర్యలు తీసుకోవాలని డివిజనల్ మేనేజర్ భవానీ ప్రసాద్ తాండూరు డిపో మేనేజర్‌ను శుక్రవారమే ఆదేశించారు. దీంతో మెకానిక్‌ను డిపో మేనేజరు ప్రస్తుతానికి విధుల నుంచి తప్పించి రిజర్వులో ఉంచారు.

తప్పిన మరో ప్రమాదం..!

బషీరాబాద్, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సుకు మరో ప్రమాదం తప్పింది. శనివారం మధ్యాహ్నం బషీరాబాద్ మండలం గొట్టిగకుర్దు వద్ద ఈ సంఘటన చోటుచేసుకుంది. బషీరాబాద్ నుంచి తాండూరుకు పల్లె వెలుగు బస్సు వస్తోంది. మార్గమధ్యలోని గొట్టిగకుర్దు దాటిన తరువాత బస్సు చక్రాల వద్ద ఉండే ఎక్సెల్ రాడ్ నట్లు ఊడిపోవడంతో ఎక్కడిక్కడ జాయింట్ తెగిపోయింది. బస్సు వేగం చోదకుడి నుంచి అదుపు తప్పింది. అంతలోనే శబ్ధం రావడంతో ప్రయాణికులు చోదకుడిని అప్రమత్తం చేశారు. ఆయన బస్సును రోడ్డు పక్కకు నిలిపేశారు. దీంతో బస్సులో ఉన్న సుమారు 20 మంది ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. కండక్టరు మరో బస్సులో ప్రయాణికులను తాండూరుకు పంపించారు. రెండు రోజుల క్రితమే తాండూరు కాగ్నానది వద్ద బస్సు చక్రాలు ఊడిపోయి పెను ప్రమాదం తప్పిన విషయం విదితమే. అయినా ఆర్టీసీ మెకానికల్ విభాగం సిబ్బంది మేలుకోలేదని ప్రయాణికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.



అనంతగిరుల్లో భక్తుల సందడి



ఆలయ సన్నిధిలో విద్యార్థులు

అనంతగిరి న్యూస్‌టుడే: అనంతగిరికి భక్తులు, మరో వైపు విద్యార్థులు భారీగా తరలి వచ్చారు. వారాంతం వచ్చిదంటే చాలు పర్యాటకులకు ఠక్కున గుర్తుకు వచ్చే పచ్చని ప్రాంతం అనంతగిరి కొండలు. వికారాబాద్‌కు కూత వేటు దూరంలో ఉన్న అనంతగిరి కొండల్లో దొరికే ఆహ్లాదకర వాతావరణానికి ఎవరైనా ఇట్టే ఆకర్షితులవుతుంటారు. అందులో భాగంగానే తెలంగాణ ఊటీగా వికారాబాద్‌లోని అనంతగిరిని పిలవడం జరుగుతుంది. శనివారం వీకెండ్ కావడంతో ఎక్కడెక్కడి నుంచో పర్యాటకులు, విద్యార్థులు అనంతగిరికి తరలి వచ్చి ఆనందాన్ని పొందారు. ఆడవిలో ఉన్న వ్యూ పాయింట్ల వద్ద సరదాగా గడిపారు. పచ్చని వాతావరణం చాలా బాగా ఉంటువదని పర్యాటకులు, విద్యార్థులు ఒకరికొకరు చెప్పకున్నారు. అనంతరం విద్యార్థులు స్వామి వారిని దర్శించుకొని ఆలయ సన్నిధిలో సేదతీరుతూ ఆలయ పరిసరాల్లో అనందాంగా గడిపారు.

జడ్పీటీసీ, యంగ్ లీడర్స్ నాయకునిపై కేసు



మాట్లాడుతున్న డీఎస్పీ రామచంద్రుడు

తాండూరు పట్టణం: తాండూరు జడ్పీటీసీలు రవిగౌడ్, యంగ్ లీడర్స్ నాయకుడు రోహిత్‌రెడ్డిలపై పోలీసులు అట్రాసిటీ కేసులు నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ రామచంద్రుడు శనివారం వివరించారు. డిసెంబరు 22న రాత్రి పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఇరు వర్గాలు ఘర్షణ పడిన నేపథ్యంలో తమను కులం పేరుతో దూషించారని ఇద్దరు నాయకుల అనుచరులు వేర్వేరుగా ఫిర్యాదులు చేశారు. రెండు ఫిర్యాదులపై కేసులు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. తనను కులం పేరుతో దూషించారని బిజ్వారం సర్పంచు సాయప్ప రోహిత్‌రెడ్డితో పాటు విజయ్ కుమార్, మురళీ కృష్ణగౌడ్, అనిల్, మరో ఇద్దరు భద్రతా సిబ్బంది ఫిర్యాదు చేశారు. ఇదే క్రమంలో తనను కులం పేరుతో దూషించారని జెడ్పీటీసీ రవిగౌడ్, బోయరాజుతో పాటు ఇతరులపై పాత తాండూరుకు చెందిన నర్సింలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు పరస్పర ఫిర్యాదులపై ఇరువర్గాల నాయకులతో పాటు అనుచరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీ చెప్పారు. బాధితుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి విచారణ చేస్తామన్నారు.

ఇబ్బందులు కలిగిస్తే చర్యలే... డిసెంబరు 31న రాత్రి నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు శాంతియుతంగా, ప్రశాంతంగా వేడుక జరపాలని సూచించారు. ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆ రోజు రాత్రి మద్యం తాగి రోడ్ల మీదకు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపేవారిని తనిఖీ చేస్తామని చెప్పారు.

* సబ్ డివిజన్‌లోని తాండూరు,పెద్దేముల్, యాలాల, బషీరాబాద్, కరణ్‌కోట్ పోలీసు స్టేషన్ల పరిధిలో పోలీసులు గస్తీ నిర్వహిస్తారన్నారు. ప్రత్యేకంగా తనిఖీలు చేస్తామని చెప్పారు. డీజేలకు ఎలాంటి అనుమతులు ఇవ్వబోమని తెలిపారు. బాణాసంచా కాల్చారాదని సూచించారు. మద్యం దుకాణాలు రాత్రి 11గంటల తర్వాత తెరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

మున్నూరు కాపులకు ప్రాధాన్యం కల్పించాలి



మాట్లాడుతున్న దేవయ్య

వికారాబాద్, న్యూస్‌టుడే: మున్నూరు కాపులకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యం కల్పించాలని మున్నూరు కాపు రాష్ట్ర ఐకాస వ్యవస్థాపక అధ్యక్షుడు కొండా దేవయ్య కోరారు. శనివారం పట్టణంలోని గంగారం శివారులోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఆయన మాట్లాడారు. తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మున్నూరు కాపులకు తగిన ప్రాధాన్యం లభిస్తుందని ఆశిస్తే ఎలాంటి ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం కార్యదర్శులు మంగళారపు లక్ష్మణ్, నందకిషోర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మహేందర్, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రవీందర్, తాండూరు అధ్యక్ష, కార్యదర్శులు బాల్‌రెడ్డి, నరేందర్, వికారాబాద్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్సై రేణుక బదిలీ

తాండూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తాండూరు మండలం కరణ్‌కోట పోలీస్‌స్టేషన్ ఎస్సై రేణుక బదిలీ అయ్యారు. ఉన్నతాధికారులు ఆమెను యాలాల ఠాణాకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సై రవికుమార్ కరణ్‌కోట ఠాణాలో విధులు నిర్వర్తించనున్నారు. ఇప్పటి వరకు ఆయన నవాబుపేట ఎస్సైగా పనిచేశారు.

ఇళ్ల మధ్యనే మురుగు గుంటలు

అవస్థలు పడుతున్న పట్టణవాసులు



భవానీనగర్‌లో...



సాయిపూరు ప్రాంతంలో ఇలా..

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: తాండూరు పట్టణ ప్రజలు మురుగుతో అవస్థలు పడుతున్నారు. పురపాలక సంఘంలోని 31 వార్డుల్లో 65,556 జనాభా ఉంది. ఆయా వార్డుల్లో సరియైన మురుగు కాలువలు లేకపోవడంతో ఇళ్ల నుంచి వస్తున్న నీరంతా రహదారిపైనే నిలిచిపోతుంది. నిలిచిన నీరుతో దారి మధ్యలో మడుగు కడుతోంది. మురుగు కారణంగా దోమలు, ఈగలు చేరి దుర్గంధభరిత వాతావరణం నెలకొంటుంది. పందులు మురుగులో చేరి పరిసరాలు అపరిశుభ్రం చేస్తున్నాయి. దీంతో అంటు రోగాలు ప్రబలే అవకాశం ఉందని ఆయా ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మురుగు ఇళ్ల పక్కనే ఉండటంతో నిత్యం దుర్వాసనతో భరించలేక పోతున్నామని స్థానికులు వాపోతున్నారు. పట్టణంలోని సాయిపూరు, భవానీనగర్, గొల్లచెరువు, పాత తాండూరు తదితర ప్రాంతాల్లో ఈ సమస్య నెలకొంది. కాలువల వ్యవస్థ పూర్తిస్థాయిలో లేకపోవటమే సమస్యకు ప్రధాన కారణమని ప్రజలు పేర్కొంటున్నారు. దోమల వల్ల రాత్రివేళలో సరిగా నిద్రపోలేక అవస్థలు పడుతున్నామని, డెంగీ, మలేరియా వంటి వ్యాధులకు గురై ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పురపాలక సంఘం అధికారులు స్పందించి ఆయా ప్రాంతాల్లో మురుగు కాల్వలు పూర్తి స్థాయిలో నిర్మించాలని, పాత కాలువల్లో పూడిక తొలగించి ఇళ్ల మధ్యలో మురుగు నిలువ ఉండకుండా చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



తాండూరు	: 8008902815
తాండూరు పట్టణం	: 8008573260
తాండూరు గ్రామీణ	: 8008573261
పెద్దేముల్	: 8008573263
బషీరాబాద్	: 8008611300
యాలాల	: 8008902815

తాండూరు నియోజకవర్గంలో ఏమైనా సమస్యలు ఉంటే పై నెంబర్లకు ఫోన్ చేయవచ్చు.

తాండూరు పట్టణం, పెద్దేముల్, న్యూస్‌టుడే:

సమస్య: తాండూరులోని రహ్మత్‌నగర్ కాలనీలో రాత్రి వేళ వీధి దీపాలు పూర్తి స్థాయిలో వెలగడం లేదు. దీంతో రాత్రిపూట బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి. **– సలీం, తాండూరు**

సమాధానం: రహ్మత్‌నగర్ కాలనీ ప్రాంతంలో రాత్రి వేళ వీధి దీపాలు పూర్తి స్థాయిలో సక్రమంగా వెలగడానికి చర్యలు తీసుకుంటాం. **– శ్రీనివాస్, ఏఈ పురపాలక సంఘం తాండూరు**

సమస్య: తాండూరు పట్టణంలోని ఆదర్శనగర్‌లో మురుగు కాలువలు శుభ్రం చేయటం లేదు. దీంతో మా ప్రాంతం అపరిశుభ్రంగా ఉంటోంది. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి. **– సాయి, ఆదర్శనగర్ కాలనీ తాండూరు**

సమాధానం: ఆదర్శనగర్ ప్రాంతంలో పారిశుద్ధ్య కార్మికులతో మురుగు కాలువలు శుభ్రం చేయించి సమస్య పరిష్కరిస్తాం. **– విక్రమ సింహారెడ్డి, పారిశుద్ధ్య నిర్వాహణాధికారి తాండూరు**

సమస్య: గ్రామంలోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. నెల రోజులు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోడం లేదు. **– వెంకటయ్య, కొండాపూర్**

సమాధానం: గ్రామ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి అవసరమయిన చోట కొత్తగా దీపాలను ఏర్పాటు చేయిస్తాం. **– సుదర్శన్, ఈఓఆర్డీ, పెద్దేముల్**

ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



బోరు మోటారు ప్రారంభిస్తున్న సర్పంచి చంద్రశేఖర్

మైల్వార్, బషీరాబాద్, న్యూస్‌టుడే: ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని బషీరాబాద్ మండలం మైల్వార్ సర్పంచి చంద్రశేఖర్, ఉప ఎంపీపీ ఖలీద్ పేర్కొన్నారు. మంత్రి మహేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు సునీతారెడ్డి సహకారంతో ఆలయాల అభివృద్ధికి నిధులు సేకరిస్తామని ఆయన తెలిపారు. శనివారం గ్రామంలోని మల్లికార్జున దేవాలయం వద్ద భక్తులకు తాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు బోరు వేయించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

తాండూరు పట్టణం: తాండూరు పట్టణంలోని చిల్లర విపణిలో శనివారం పలికిన కూరగాయల ధరలు కిలోకు రూ.లలో టమాటా రూ.10, బెండకాయలు 30, పచ్చిమిర్చి 30, వంకాయలు 20, బంగాళా దుంపలు 20, క్యారెట్ 80, బీరకాయలు 60, ఉల్లిగడ్డలు 40, దొండకాయలు 40, బీన్స్ 60, క్యాప్సికం 40, క్యాబేజీ 40, క్యాలీఫ్లవర్ 40, చిక్కుడు 40.

తెరపై ఈనాడు

శాంత్‌మహల్	: హలో
చంద్ర	: ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయ్)
లక్ష్మిమహల్	: ఒక్క క్షణం
శ్రీనివాస	: 2 కంట్రీస్

– న్యూస్‌టుడే, తాండూరు పట్టణం

అయ్యప్ప భక్తులకు అన్నదానం

తాండూరు గ్రామీణం, న్యూస్‌టుడే: చిన్ముద్ర ఆశ్రమంలోని అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో సోమవారం 108 కలశాలతో అయ్యప్ప ఏడో మహాపడిపూజ చేయనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.05 గంటలకు ప్రారంభమయ్యే పూజలో భజన బృందం, గురుస్వాములు పాల్గొంటారని వెల్లడించారు. ప్రత్యేక పూజల అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.


హనుమాన్ మందిరంలో..

బషీరాబాద్: బషీరాబాద్ మండలంలోని హనుమాన్ దేవాలయంలో శ్రావణ్‌స్వామి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆలయ ఆశ్రమంలో అయ్యప్ప చిత్రపటానికి పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బషీరాబాద్, ఎక్మాయి, కొర్విచేడ్ పరిసర గ్రామాల అయ్యప్ప మాలధారులు, గురుస్వాములు, గ్రామస్థులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న శ్రావణ్‌స్వామి

వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న రవిశంకర్ పటేల్

తాండూరు, న్యూస్‌టుడే: యాలాల మండలం పగిడిపల్లి, జుంటుపల్లి గ్రామాలకు చెందిన యువకులు కొందరు భాజపాలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిశంకర్ పటేల్ పార్టీలో చేరిన యువకులకు కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులయి యువకులు భాజపాలో చేరుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో భాజపా విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేస్తున్నారని చెప్పారు.

చెరువు నిర్మాణానికి నిధులు మంజూరు

పెద్దేముల్, న్యూస్‌టుడే: జైరాంతండాలో చెరువు నిర్మాణానికి రూ.1.20 కోట్లు మంజూరయ్యాయి. నిధులు మంజూరు కావడానికి కృషి చేసిన సునీతారెడ్డిని ఎంపీటీసీ బాల్‌రాజు, జిల్లా గ్రంథాలయ సభ్యుడు మొగులప్ప, మాజీ సర్పంచులు మాన్యనాయక్, సంధ్యానాయక్ శనివారం కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. గత వేసవిలో జిల్లా పరిషత్తు అధ్యక్షురాలు సునీతారెడ్డి జైరాంతండాను సందర్శించారు. తాగునీటి కోసం ప్రజలు పడుతున్న కష్టాలను స్వయంగా చూసి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏటా తమ పరిస్థితి ఈ విధంగానే ఉంటుందని గిరిజనులు ఆమెకు వివరించారు. అనంతరం ఆమె సమస్యపై అధికారులతో సమావేశమై చర్చించారు. తండాలో చెరువు నిర్మిస్తే సమస్య తీరుతుందని అధికారులు ఆమెకు సూచించారు. దీంతో చెరువు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని అధికారులను ఆదేశించారు. అందుకు ప్రభుత్వం స్పందించింది. జైరాంతండాలో కొత్తగా చెరువు నిర్మాణానికి రూ.1.20 కోట్లు మంజూరు చేసింది. జడ్పీ అధ్యక్షురాలు ప్రత్యేక చొరవతో తమ సమస్యను పరిష్కరించారని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



సునీతారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న నాయకులు

ప్రభుత్వ విద్యకు పెద్దపీట

నవాబ్‌పేట, న్యూస్‌టుడే: ప్రభుత్వం విద్యకే పెద్దపీట వేస్తోందని ఎంపీపీ పాండు రంగారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో పీఆర్‌టీయూ డైనందిని, కాలసూచిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు హెచ్.శివకుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రైవేటు విద్యాలయాలకు వెళ్తున్నారన్నారు. వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్యపై నమ్మకం ఏర్పడే విధంగా బోధించాలన్నారు.

తాండూరు

ఉత్సాహంగా మాక్ పార్లమెంట్

కోస్గి, న్యూస్‌టుడే: దేశంలో జరుగుతున్న పరిణామాలపై, రాజకీయాలపై విద్యార్థులు నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమం ఆకట్టుకుంది. స్థానిక వేద ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు వివిధ పార్టీల నాయకులుగా, పార్లమెంట్ స్పీకర్‌గా వ్యవహరించారు.

'స్వచ్ఛంద' భాగస్వామ్యం... నిర్మాణాల్లో వేగం

న్యూస్‌టుడే, తాండూరు గ్రామీణ: బహిరంగ మలవిసర్జన రహిత మండలంగా తాండూరు మండలాన్ని తీర్చిదిద్దేందుకు నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలు చేస్తున్న స్వచ్ఛభారత్ పథకం ద్వారా మండలంలోని 35 గ్రామాల్లో నిర్మాణాలు కొనసాగుతున్నాయి. నిర్మాణాల్లో స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయడంతో ఆయా గ్రామాల్లో పనులు మరింత జోరుగా సాగుతున్నాయి. రెండు నెలల క్రితం అప్పటి జిల్లా పాలనాధికారిణి దివ్య ఆదేశాల మేరకు జనవరి నెల ఆఖరులోగా శతశాతం నిర్మాణాలు పూర్తిచేసే లక్ష్యంతో కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' అందిస్తున్న కథనం...

తాండూరు మండలాన్ని బహిరంగ మలవిసర్జన మండలంగా ప్రకటించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. మండలంలోని 35 గ్రామాల్లో 236 వార్డులు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది నిర్వహించిన సర్వే లెక్కల ప్రకారం 10,745 కుటుంబాలు నివసిస్తుండగా 53వేలకు పైగా జనాభా ఉంది. వీటిలో కేవలం 1,288 కుటుంబాలు మాత్రమే గౌరవగృహాల్ని నిర్మించుకున్నాయి. మిగిలిన కుటుంబాలకు సైతం నిర్మాణాలు పూర్తి చేయించి బహిరంగ మలవిసర్జన రహిత మండలంగా చేసేందుకు నడుం బిగించారు. అందుకు ప్రభుత్వం ఒక్కో నిర్మాణానికి రూ.12వేల చొప్పున రెండు విడతల్లో చెల్లిస్తోంది. మొదట పనులు ప్రారంభించిన వెంటనే రూ.6వేలు, ఆ తర్వాత నిర్మాణం పూర్తయ్యాక మరో రూ.6వేలు అందజేస్తోంది. ఉపాధి హామీ ఆధ్వర్యంలో నిర్మాణాలు చేస్తున్నారు. క్షేత్ర, సాంకేతిక సహాయక సిబ్బంది పనుల వివరాలను, క్షేత్ర స్థాయిలో ఛాయాచిత్రాలను ఎప్పటికప్పుడు విగణితల్లో ఆన్‌లైన్ ద్వారా స్వచ్ఛభారత్ అభియాన్ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తున్నారు. నిర్మాణాల పురోగతిని బట్టి గ్రామ పంచాయతీల్లో సర్పంచి, పంచాయతీ కార్యదర్శి, స్వయం సహాయక సంఘం అధ్యక్షురాలి సంయుక్త ఖాతాల నుంచి నేరుగా లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాల ద్వారా చెల్లింపులు చేస్తున్నారు.


గ్రామస్థులకు అవగాహనలో...


స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చెంగోల్‌లో పూర్తైన గౌరవగృహం

స్వచ్ఛంద సంస్థలదే పూర్తి బాధ్యత


మండలంలోని కొన్ని గ్రామాల్లో నిర్మాణాల్ని పూర్తి చేయించే బాధ్యతలను అప్పటి పాలనాధికారిణి దివ్య స్వచ్ఛంద సంస్థలకు అప్పగించారు. దీంతో ఆయా గ్రామాల్లో నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. తక్కువ సమయంలో నిర్మాణాలు పూర్తి చేయిస్తుండగా లబ్ధిదారులపై ఎలాంటి భారం లేకుండా చేస్తున్నారు. చెంగోల్‌లో నిర్మాణాలను పూర్తి చేయించేందుకు 'అమ్మ ఆదరణ అనాథాశ్రమం' స్వచ్ఛంద సంస్థకు అప్పగించారు. నెలరోజుల వ్యవధిలోనే వంద వరకు నిర్మాణాలు పూర్తి చేయగా, డీఆర్‌డీఏ పీడీ జాన్సన్ మరో గ్రామ పంచాయతీ అంతారంలోనూ నిర్మాణ బాధ్యతల్ని అప్పగించారు. అంతారంలో ఇరవై నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించడంతో వారం రోజులుగా డెబ్బై శాతం పనులు ముగించినట్లు సంస్థ నిర్వాహకురాలు సునీత తెలిపారు. వీరారెడ్డిపల్లిలో డోవ్ స్వచ్ఛంద సంస్థకు నిర్మాణ బాధ్యతల్ని ఇచ్చారు. ఇక్కడి గ్రామంలో 112 కుటుంబాలు ఉండగా... ఒక్క కుటుంబంలోనూ గౌరవగృహం లేదు. దీంతో అన్ని కుటుంబాలకు నిర్మాణాలు పూర్తి చేయించేందుకు పనులు చేపట్టారు. 92 గౌరవగృహాల నిర్మాణాలు చివరి దశలో ఉన్నాయి. వారంలోగా పూర్తి స్థాయిలో నిర్మాణాలు చేయించనున్నట్లు సంస్థ ప్రతినిధి త్యాగరాజు వెల్లడించారు. ఇదే సంస్థ ఆధ్వర్యంలో రాంపూర్‌లోనూ నిర్మాణాలు చేపట్టగా, 59 పూర్తవగా మరో 49 నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. చెంగెష్‌పూర్, చంద్రవంచలో వాసన్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్మాణాలు సాగుతున్నాయి. చెంగెష్‌పూర్‌లో 201 నిర్మాణాలకు 101 నిర్మాణాలు పూర్తవగా, మరో 100 నిర్మాణాలు పురోగతిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. జనవరి ఆఖరిలోగా తమకు కేటాయించిన గ్రామాల్లో శతశాతం నిర్మాణాలు పూర్తి చేయిస్తామని ఆయా సంస్థల ప్రతినిధులు తెలిపారు.

ఊపందుకున్న గౌరవ గృహాల పనులు

మండలంలో నిర్మాణాల వివరాలు...

మంజూరు అయినవి: 8118
పనులు కొనసాగుతున్నవి: 5,926
పూర్తైన నిర్మాణాలు: 1,036
ప్రారంభించాల్సినవి: 1,156

చంద్రగిరిలో కొనసాగిన పూజలు


ఆలయంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు

చంద్రగిరి, తాండూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తాండూరు మండలం చంద్రగిరి(దస్తగిరిపేట)లో శ్రీదేవిభూదేవిసమేత శ్రీవేంకటేశ్వరాలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు శనివారం కూడా కొనసాగాయి. స్వామి వారిని అర్చకులు ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు కుటుంబ సభ్యులతో వచ్చి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

క్రీడల్లో రాణించిన విద్యార్థులు

తాండూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగిన పరుగు పందెం పోటీల్లో రాణించిన విద్యార్థులను చైతన్య జూనియర్ కళాశాల యాజమాన్యం శనివారం అభినందించింది. ఆర్.శ్రీనివాస్ ఈనెల 4న కొత్తగూడెంలో జరిగిన రాష్ట్రస్థాయి ఆరు కిలోమీటర్ల పరుగు పందెంలో అండర్ 19 విభాగంలో పాల్గొన్నారు. అందులో మొదటి స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల హరియాణా రాష్ట్రంలో నిర్వహించిన అయిదు కిలోమీటర్ల పరుగు పందెంలో ఏడో స్థానం కైవసం చేసుకున్నారు. ఇదే కళాశాలకు చెందిన డి.కిషన్, ఇ.రమేష్ వరుసగా ఎనిమిది, తొమ్మిదో స్థానాల్లో నిలిచారు. పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యు.రమేష్ కుమార్, డైరెక్టర్ ప్రశాంత్‌కుమార్, ప్రిన్సిపల్ సోమనాథ్, వ్యాయామ ఉపాధ్యాయులు రాము, అధ్యాపకులు అభినందించారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వం

తాండూరు, న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని రాష్ట్ర భాజపా కార్యవర్గ సభ్యులు నాగారం నర్సింహులు అన్నారు. తాండూరు పట్టణంలోని స్థానిక సమద్ ఫంక్షన్‌హాల్లో శనివారం నిర్వహించిన పట్టణ భాజపా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెరాస ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పట్టణంలో వాయుకాలుష్యాన్ని నివారించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. డిగ్రీ కళాశాల భవనాన్ని వెంటనే పూర్తి చేయడంతోపాటు పాత తాండూరు వాసుల సౌకర్యం కోసం చేపట్టే రైల్వే వంతెన నిర్మాణ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేసే వరకు భాజపా కార్యకర్తలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా భాజపా ప్రధాన కార్యదర్శి యు.రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిశంకర్ పటేల్, ప్యాటబాల్‌రెడ్డి, కృష్ణ, తాండూరు నియోజకవర్గ భాజపా కన్వీనర్ పూజారిపాండు, రాష్ట్ర మహిళామోర్చా నాయకురాలు లలిత, తాండూరు మున్సిపల్ కౌన్సిలర్ బొప్పి అంజలి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగారం నర్సింహులు

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

కోస్గి గ్రామీణం: విద్యార్థులు చేసిన సైన్స్ ప్రయోగాల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. శనివారం పట్టణంలోని బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని ఎస్ఐ కృష్ణయ్య ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమల తయారీ కేంద్రాలు, వ్యవసాయ పొలంలో ఆధునిక యంత్రాలు పనిచేసే తీరు, సౌర విద్యుత్తు తయారీ, హరితహారం, మురుగు శుభ్రపరిచే విధానం వంటి అంశాలను విద్యార్థులు ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు.

కాలనీ కబుర్లు

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: తాండూరు పురపాలక సంఘం పరిధిలో నిషేధిత పాలిథీన్ సంచులు విచ్చలవిడిగా క్రయవిక్రయాలు, వినియోగం యథేచ్ఛగా సాగుతున్నాయి. ప్రభుత్వ ఆదేశాలు అమలు కావటం లేదు. దీంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుంది. అధికారులు స్పందించి నిషేధిత పాలిథీన్ వస్తువులు, సంచుల క్రయవిక్రయాలు జరగకుండా చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

సంఘాలు - కార్యవర్గాలు

పెద్దేముల్, న్యూస్‌టుడే: పెద్దేముల్ గ్రామ మాల మహానాడు నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా బేగరి వెంకటయ్య, ఉపాధ్యక్షుడిగా బేగరి మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా నర్సిములు, కోశాధికారిగా మాణిక్యం, సలహాదారుడిగా మల్లయ్యలను ఎన్నుకున్నారు. ఈ మేరకు వారికి మండల అధ్యక్షుడు రమాకాంత్ ధ్రువపత్రాలను అందజేశారు.

దర్గాలో మంత్రి ప్రార్థనలు

చంద్రవంచ, తాండూరుగ్రామీణ, న్యూస్‌టుడే: తాండూరు మండలం చంద్రవంచ గేటు వద్ద ఉన్న మైబుస్వాన్ల దర్గాను మంత్రి పి.మహేందర్‌రెడ్డి శనివారం రాత్రి సందర్శించారు. రెండు రోజులుగా దర్గాలో జాతర ఉత్సవాలు నిర్వహిస్తుండటంతో మంత్రి ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. జాతరను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. దర్గాను రంగులు, విద్యుత్తు దీపాలతో అలంకరించారు. మంత్రి వెంట జడ్పీటీసీ రవీందర్‌గౌడ్, ఎంపీపీ లక్ష్మమ్మ, ఉప ఎంపీపీ శేఖర్, తెరాస నాయకులు సుదర్శన్‌రెడ్డి, రాంరెడ్డి, రాందాస్, వడ్డె శ్రీనివాస్, రాంలింగారెడ్డి, కుర్వవెంకటయ్య, వసంత్‌కుమార్ ఉన్నారు. జాతర సందర్భంగా పరిసర గ్రామాలు కరణ్‌కోట, ఓగీపూర్, బెల్కటూరు, చిట్టిగణాపూర్, గుంతబాస్పల్లి, మిట్టబాస్పల్లితో పాటు సరిహద్దునున్న కర్ణాటక రాష్ట్రం పరిధి గ్రామాలకు చెందిన ప్రజలు దర్గాలో ప్రార్థనలు చేశారు. దీంతో దర్గా పరిసరాలు మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు సందడిగా మారాయి.


ప్రార్థనలు చేస్తున్న మహేందర్‌రెడ్డి

అంతర్జాల పరికరాలు పంచాయతీలోనే ఏర్పాటు చేయాలి

బషీరాబాద్, న్యూస్‌టుడే: కొర్విచేడ్ పంచాయతీ కార్యాలయంలో అమర్చాల్సిన అంతర్జాల పరికరాలను కొర్విచేడ్ గనిలోని మహిళా సంఘం గదిలో ఏర్పాటు చేయడం ఏమిటని గ్రామస్థులు, యువకులు ప్రశ్నిస్తున్నారు. ఈ పంచాయతీ ఏర్పాటులో భాగంగా మండలంలోని ప్రతి పంచాయతీ కార్యాలయంలో అంతర్జాల పైపులు, యంత్రాలను అమర్చుతున్నారు. కొర్విచేడ్ పంచాయతీలో ఏర్పాటుకు పూనుకున్న సిబ్బందితో కొందరు తమ గ్రామంలోని భవనంలో అమర్చాలని పేర్కొనడంతో మహిళా సంఘం భవనంలో ఏర్పాటు చేశారు. దీంతో పంచాయతీలోనే అమర్చాలని మండల పరిషత్తు కార్యాలయంలో గ్రామ యువకులు ఫిర్యాదు చేశారు. నిబంధనల ప్రకారం పంచాయతీ కార్యాలయంలోనే ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.


మహిళా సంఘం గదిలో ఏర్పాటు చేసిన పరికరం

వికారాబాద్

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



రైతులకు పట్టాలు అందచేస్తున్న తహసీల్దార్

మోమిన్‌పేట, న్యూస్‌టుడే భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా రైతుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తున్నామని తహసీల్దార్ షహదాబేగం అన్నారు. శనివారం మండలంలోని కొత్త కోల్కుంద గ్రామంలో రైతుల భూ సమస్యలను పరిష్కరించి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాలుగా భూ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు ఇప్పుడు సంతోషంగా ఉన్నారన్నారు. కొత్త కోల్కుంద గ్రామంలో 1627 ఎకరాల భూ విస్తీర్ణం ఉండగా 436 ఖాతాలు, 276 సర్వే నెంబర్లు ఉన్నాయన్నారు. 186 మందికి సమస్యలు ఉండగా అన్నింటినీ పరిష్కరించామన్నారు. కోల్కుంద గ్రామాన్ని భూ వివాదరహితంగా ప్రకటిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మేకవనంపల్లి సహకార సంఘం అధ్యక్షుడు కర్ణం లక్ష్మీనారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది నియామకానికి దరఖాస్తులు

మోమిన్‌పేట, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న సిబ్బందిని భర్తీ చేయడానికి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు సీడీపీఓ కాంతారావు తెలిపారు. నాలుగు కార్యకర్తల పోస్టులు, తొమ్మిది ఆయాల పోస్టులు, మూడు మినీ అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. కార్యకర్తల పోస్టులు మోమిన్‌పేట మండలం బూర్గుపల్లి (ఎస్సీ రిజర్వుడు), కోట్‌పల్లి మండలం లింగంపల్లి (ఎస్సీ), బంట్వారం మండలం మాద్వాపూర్ (ఓసీ), మంగ్రాస్‌పల్లి (బీసీ-ఏ) కాగా, ఆయాల పోస్టులు మర్పల్లి మండల కేంద్రంలోని నెం.1,2 కేంద్రాలు (ఓసీ), మోమిన్‌పేట మండల కేంద్రంలోని నెం.2 (బీసీ-ఏ), నెం.4 కేంద్రంలో (ఓసీ), దేవరంపల్లి (ఓసీ), మర్పల్లి మండలం నర్సాపూర్ (ఎస్సీ), బంట్వారం మండలం ఎన్కేపల్లి (ఎస్సీ)లకు కేటాయించినట్లు తెలిపారు. మినీ అంగన్‌వాడీ కేంద్రాలకు ఆయా/కార్యకర్త ఒక్కరే విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. మోమిన్‌పేట మండలం సుద్దోడ్కతండా, కోట్‌పల్లి మండలం బార్వాదితండా, బంట్వారం మండలం నాగసాన్‌పల్లి మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అంతా ఎస్టీలై ఉండాలని తెలిపారు. దరఖాస్తు చేసేవారు గ్రామానికి చెందిన కోడలు అయి, 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని చెప్పారు. వయసు 21 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు ఉండాలని చెప్పారు. ఆసక్తి గల వారు జనవరి 11లోపు ఆన్‌లైన్‌లో అర్జీలు సమర్పించాలని సూచించారు. మరింత సమాచారం కోసం సీడీపీఓ మోమిన్‌పేట ఫోన్ నంబరు 94408 14540ను సంప్రదించాలని సూచించారు.

పల్లె వినతులు

ధారూర్, న్యూస్‌టుడే: ధారూర్ మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో అంతర్గత మురుగు కాలువలు నిర్మించకపోవడంతో మురుగు రోడ్లపై ప్రవహిస్తోందని గ్రామస్థులు తెలిపారు. సీసీ రహదారులు ఎక్కువ ఎత్తులో నిర్మించడం, ప్రక్కనే మురుగు కాలువలు లేకపోవడంతో ఇళ్ల ముందు వాడకం నీరు నిలుస్తోందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గ్రామంలో అంతర్గత మురుగు కాలువలు నిర్మించాలని కోరుతున్నారు.

● ధారూర్ మండల పరిధిలోని హరిదాస్‌పల్లి గ్రామ శివారులో విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని గ్రామస్థులు తెలిపారు. ఎప్పుడు ప్రమాదం చోటుచేసుకుంటుందోనని ఆందోళన చెందుతున్నారు. సమస్యను పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి వేలాడుతున్న విద్యుత్తు తీగలను సరిచేయించాలని కోరుతున్నారు.

నగదు లేదంటూ ఏటీఎం మూత

కుల్కచర్ల, న్యూస్‌టుడే: బ్యాంకులో నగదు కొరతతో పాటు కంప్యూటర్లు పనిచేయక పోవడంతో ఖాతాదారులు ఇబ్బందులకు గురయ్యారు. దీనికి తోడు ఏటీఎం వారం పది రోజులుగా సేవలను అందించడంలేదు. నగదును నిల్వ ఉంచక పోవడంతో అలంకార ప్రాయంగా మారింది. అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

రాకంచర్ల(పూడూరు): గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నామని సర్పంచి పెంటయ్య తెలిపారు. మండల పరిధిలోని రాకంచర్లలో మంచినీటి సరఫరా బోర్లకు మరమ్మతులు చేయించారు. నెలరోజుల్లోనే రెండు బోర్లు పాడయినట్లు చెప్పారు. త్వరితగతిన మరమ్మతులు చేయించి అందుబాటులోకి తెస్తున్నట్లు ఆయన చెప్పారు. నల్లాలకు ఆన్ ఆఫ్ ఏర్పాటు చేసుకుని వృథాను నివారించాలని స్థానికులను కోరారు.

పంచాయతీలకు కొత్త భవనాలు.. పల్లెల్లో రహదారులు

బంట్వారం మండల పరిధిలో పలు అభివృద్ధి పనులు ● స్వచ్ఛతలో కరీంపూర్ ప్రథమం



బంట్వారంలో గ్రామ పంచాయతీ భవనం

న్యూస్‌టుడే, బంట్వారం:

బంట్వారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కోట్ల రూపాయల నిధులతో ఈ ఏడాది పలు అభివృద్ధి పనులు చేపట్టారు. రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాలు, మిషన్ కాకతీయ పథకం కింద చెరువుల పునరుద్ధరణతోపాటు అంగన్‌వాడీ భవనాలు నిర్మించారు. గ్రామాల్లో స్వచ్ఛతకు పెద్దపీట వేశారు. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' కథనం.

మండల పరిధిలోని కరీంపూర్‌లో స్వచ్ఛభారత్ కింద 100 శాతం గౌరవ గృహాలు నిర్మించారు. దీంతో ఆ గ్రామం జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా పేరు తెచ్చుకుంది. మార్చి నెలలో ఉపాధి హామీ నిధులతో బీరోల్, జిన్నారం, నాగ్‌సాన్‌పల్లి, తొర్మామిడి, తదితర గ్రామాల్లో సీసీ రహదారులు నిర్మించారు. బంట్వారం, సల్బత్తాపూర్ గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాలను నిర్మించి ఇటీవలే ప్రారంభించారు. దీంతో ఏళ్లతరబడి సమస్య తొలగిపోయింది. గ్రామ పంచాయతీల కార్యకలాపాలన్నీ ఆయా కార్యాలయంలోనే కొనసాగిస్తున్నారు.

పాఠశాలలకు రంగులు

మండల పరిధిలోని బొపునారం, బస్వాపూర్, ఎన్కెపల్లి, మాలసోమారం గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలకు జిల్లా పాలనాధికారిణి ప్రత్యేక నిధులతో రంగులు వేయించారు. దీంతో పాఠశాలలు ఆకర్షణీయమంగా మారాయి. ఆయా పాఠశాలల ఆవరణలో హరితహారం కింద చెట్లు నాటించడంతో ఆహ్లాదకర వాతావరణం నెలకొందని ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల



బొపునారంలో రంగులు వేసిన పాఠశాల



కరీంపూర్‌లో గౌరవ గృహం

కోట్‌పల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో రెండు అంగన్‌వాడీ భవనాలు నిర్మించారు. ఆయా భవనాల గోడలపై చిన్నారులకు అర్థమయ్యేలా వర్ణమాల రాయించడంతో పాటు వివిధ చిత్రాలు వేయించారు.

మండల కేంద్రంలోనే కొనుగోలు కేంద్రం

గతంలో రైతులు పండించిన పంటను మర్పల్లి లేదా వికారాబాద్ విపణులకు తరలిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ఏడాది మండల కేంద్రంలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో రైతులు పండించిన మక్కలు, కందులు ఇక్కడే విక్రయించారు. దీంతో రైతులకు రవాణా భారం తప్పింది. వచ్చే ఏడాది మండల పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపడతామని అధికారులు పేర్కొంటున్నారు.

శృతి మించితే దండన తప్పదు: డీఎస్పీ



మాట్లాడుతున్న వికారాబాద్ డీఎస్పీ శిరీష

వికారాబాద్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరానికి స్వాగతం పలికే సందర్భంలో శృతి మించితే దండన తప్పదని వికారాబాద్ డీఎస్పీ శిరీష హెచ్చరించారు. శనివారం స్థానిక డీఎస్పీ కార్యాలయ ఆవరణలో ఆమె విలేకరులతో మాట్లాడారు. కొత్త ఏడాదిని స్వాగతించే ఆ మధుర క్షణాలు ఏడాదంతా తీపి గుర్తుగా నిలిచిపోయేలా చేసుకోవాలని చెప్పారు. డీజేలకు అనుమతి లేదని, నిర్ణీత వేళల్లో మద్యం దుకాణాలను మూసివేస్తారని, మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని తెలిపారు. అర్ధరాత్రి దాటాక ద్విచక్ర వాహనాలపై ముగ్గురు కూర్చొని అరుపులు, కేకలతో రహదారిపై సందడి చేసేవారిని ఉపేక్షించేది లేదని అన్నారు. సీసీ కెమెరాల ఆధారంగా నిరంతరం నిఘా పెడతామని, మద్యం తాగి వాహనాలు నడిపేవారిని యంత్రంతో పరీక్షిస్తామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై కన్నేసి ఉంచాలన్నారు. అశ్లీల నృత్యాలు, మహిళలపై వేధింపులకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఒక్కసారి పోలీసు కేసు నమోదైతే ఉద్యోగాలు, విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టులు లభించవన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో వికారాబాద్, మోమిన్‌పేట, ధారూర్ సీఐలు వెంకటరామయ్య, శ్రీనివాస్, ఉపేందర్, ఎస్ఐలు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వాహనాలు నడిపితే చర్యలు

ధారూర్: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ధారూర్ వలయాధికారి ఉపేందర్ తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి ఆవాంఛనీయ ఘనలు చోటుచేసుకోకుండా పలు సూచనలు చేశారు. రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు మద్యం తాగి రోడ్లపై తిరగకూడదని చెప్పారు. ధారూర్ సర్కిల్ పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు ఆదివారం రాత్రి 10 గంటలకు, రెస్టారెంట్లు రాత్రి 11 గంటలకు మూసివేయాలన్నారు. అశ్లీల నృత్యాలను కొత్త సంవత్సర వేడుకల్లో నిషేధించామన్నారు.



ఉపేందర్, ధారూర్

యువతులతో అసభ్యంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రేవ్ పార్టీలు, ఫాంహౌజ్‌లలో పార్టీలు నిషేధించామని, వేడుకల్లో భాగంగా గాలిలోకి కాల్చకూడదన్నారు. పోటీసులు నిరంతరం గస్తీ నిర్వహిస్తారని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ఆకట్టుకున్న మాక్ పార్లమెంట్

కోస్గి, న్యూస్‌టుడే: దేశంలో జరుగుతున్న పరిణామాలపై, రాజకీయాలపై విద్యార్థులు నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమం ఆకట్టుకుంది. స్థానిక వేద ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు వివిధ పార్టీల నాయకులుగా, పార్లమెంట్ స్పీకర్‌గా వ్యవహరించారు. నోట్ల రద్దు, జీఎస్టీ అమలుతో ప్రజలపై పడిన భారం, దేశ సరిహద్దులో శత్రు దేశాల కదలికలు వంటి అంశాలపై ప్రతిపక్షాలు ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించగా... అధికార పక్షానికి చెందిన వారు తగు సమాధానాలు ఇచ్చిన తీరు ఆకట్టుకుంది.

ప్రభుత్వ ం విద్యకు పెద్దపీట



కాలసూచిక ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

నవాబ్‌పేట, న్యూస్‌టుడే: ప్రభుత్వం విద్యకే పెద్దపీట వేస్తోందని ఎంపీపీ పాండు రంగారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో పీఆర్‌టీయూ దైనందిని, కాలసూచిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు హెచ్.శివకుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రైవేటు విద్యాలయాలకు వెళ్తున్నారన్నారు. వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్యపై నమ్మకం ఏర్పడే విధంగా బోధన చేయాలన్నారు. నాణ్యమైన విద్యను అందించి ప్రభుత్వ బడులను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి విద్యాధికారి గోపాల్, సంఘం నాయకులు పి.రామకృష్ణారెడ్డి, గాలి నరహరి, బాలయ్య, సంజీవరావు, వీరేశం, నాగరాణి, నిర్మల, మరియారాణి తదితరులు పాల్గొన్నారు.

యువకేంద్రం సమన్వయకర్త నియామకం

ఎన్కెపల్లి (పూడూరు): నెహ్రూ యువ కేంద్ర వికారాబాద్ తాలూకా సమన్వయకర్తగా పూడూరు మండలం ఎన్కెపల్లికి చెందిన జి, ప్రసాద్‌గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వెంకటేశం చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువజన సంఘాలను బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తామన్నారు. యువత ప్రతిభను వెలికితీసి జాతీయ అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తామన్నారు. యువతలో వృత్తి నైపుణ్యతను పెంచటం వ్యక్తి వికాసం నేర్పటమే కేంద్రం ఉద్దేశమన్నారు.

వికారాబాద్

ఎస్సైలు బదిలీ

తాండూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తాండూరు మండలం కరణ్‌కోట పోలీస్‌స్టేషన్ ఎస్సై రేణుక బదిలీ అయ్యారు. ఉన్నతాధికారులు ఆమెను యాలాల ఠాణాకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సై రవికుమార్ కరణ్‌కోట ఠాణాలో విధులు నిర్వర్తించనున్నారు. ఇప్పటి వరకు ఆయన నవాబుపేట ఎస్సైగా పనిచేశారు.

అంగన్‌వాడీ.. విద్యా ఒడి

- ఆదర్శంగా చంద్రాయన్‌పల్లి కేంద్రం
- నిత్యం హాజరవుతున్న చిన్నారులు



ఏకరూప దుస్తుల్లో విద్యార్థులు

న్యూస్‌టుడే, మోమిన్‌పేట: మండల పరిధిలోని చంద్రాయన్‌పల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రం మిగిలిన కేంద్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఈ అంగన్‌వాడీ కేంద్రంలో మొత్తం 26 మంది చిన్నారులు ఉండగా నిత్యం 24 మందికి తక్కువ కాకుండా విద్యార్థులు హాజరవుతున్నారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయిని నాగలక్ష్మి ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థులను విభిన్న అంశాల్లో తీర్చిదిద్దుతున్నారు. ఎదుటి వారిని చక్కగా పలకరించడం, పాటలు పాడటం, ఆటలు వంటివి నేర్పిస్తూ చిన్నారులను ఆకట్టుకుంటున్నారు. జిల్లాలో ఎక్కడా లేనివిధంగా వారానికోసారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి చిన్నారుల బాగోగులను వారికి తెలియచేస్తుంటారు. ఈ క్రమంలో తల్లిదండ్రులకు నచ్చచెప్పి చిన్నారులకు ఏకరూప దుస్తులను కుట్టించారు. ప్రస్తుతం ఇక్కడ విద్య నేర్చుకుంటున్న విద్యార్థులు ఆంగ్లమాధ్యమం పాఠశాలల విద్యార్థులతో సమానంగా ఏబీసీడీలు చెబుతున్నారు. కొందరు పిల్లలు చిన్న చిన్న ఆంగ్ల పదాలను పలుకుతున్నారు. తమ గ్రామంలోని కేంద్రం ప్రైవేటు పాఠశాలను తలపిస్తోందని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



సేంద్రియ ఎరువులతో పెంచిన కూరగాయలు



తల్లిదండ్రులతో సమావేశం

సేంద్రియ ఎరువులతో కూరగాయలు: కేంద్రానికి వచ్చే చిన్నారులు, గర్భిణులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో కేంద్రం ఆవరణలో సేంద్రియ ఎరువులతో కూరగాయలను విద్యార్థులకు అందించాలనుకున్నారు. గ్రామంలో లభించే పశువుల ఎరువును సేకరించి కేంద్రం పక్కన కొంత స్థలంలో వంకాయ, చిక్కుడు, పాలకూర, తోటకూర, బచ్చలి వంటి కూరగాయలను పండించి విద్యార్థులకు వడ్డిస్తున్నారు. ప్రభుత్వం అందించే గుడ్డు, భోజనంతో పాటు సేంద్రియ ఎరువులను వాడిన కూరగాయలను వడ్డించడంతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులకు కావాల్సిన ఆటవస్తువులను అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.


మూఢ నమ్మకాలను వదిలివేయాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్సై

బంట్వారం, న్యూస్‌టుడే: ప్రజలు మూఢ నమ్మకాలను వదిలివేయాలని ఎస్సై శేఖర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం రాత్రి మద్వాపూర్ గ్రామంలో కళాజాత బృందంతో గ్రామస్థులకు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యలు ఉంటే ఆసుపత్రులను ఆశ్రయించాలని, మంత్రాలను నమ్మి మోసపోవద్దన్నారు. యువత మద్యానికి బానిస కాకుండా లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న రవిశంకర్ పటేల్

తాండూరు, న్యూస్‌టుడే: యాలాల మండలం పగిడిపల్లి, జుంటుపల్లి గ్రామాలకు చెందిన యువకులు కొందరు భాజపాలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిశంకర్ పటేల్ పార్టీలో చేరిన యువకులకు కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులయి యువకులు భాజపాలో చేరుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో భాజపా విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేస్తున్నారని చెప్పారు.

చెరువు నిర్మాణానికి నిధులు మంజూరు

పెద్దేముల్: జైరాంతండాలో చెరువు నిర్మాణానికి రూ. 1.20 కోట్లు మంజూరయ్యాయి. నిధులు మంజూరు కావడానికి కృషి చేసిన సునీతారెడ్డిని ఎంపీటీసీ బాల్‌రాజు, జిల్లా గ్రంథాలయ సభ్యుడు మొగులప్ప, మాజీ సర్పంచులు మాన్యానాయక్, సంధ్యానాయక్ శనివారం కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. గత వేసవిలో జిల్లా పరిషత్తు అధ్యక్షురాలు సునీతారెడ్డి జైరాంతండాను సందర్శించారు. తాగునీటి కోసం ప్రజలు పడుతున్న కష్టాలను స్వయంగా చూసి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏటా తమ పరిస్థితి ఈ విధంగానే ఉంటుందని గిరిజనులు ఆమెకు వివరించారు. అనంతరం ఆమె సమస్యపై అధికారులతో సమావేశమై చర్చించారు. తండాలో చెరువు నిర్మిస్తే సమస్య తీరుతుందని అధికారులు ఆమెకు సూచించారు. దీంతో చెరువు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని అధికారులను ఆదేశించారు. అందుకు ప్రభుత్వం స్పందించింది. జైరాంతండాలో కొత్తగా చెరువు నిర్మాణానికి రూ.1.20 కోట్లు మంజూరు చేసింది.

నిరుపయోగంగా చేతిపంపులు



బీటీఎస్ కాలనీలో..



గంగారంలో..



కొత్తగడిలో..

వికారాబాద్ టౌన్, న్యూస్‌టుడే: పురపాలక సంఘం పరిధిలోని పలు కాలనీల్లో ప్రజల తాగునీటి అవసరాల కోసం గతంలో ఏర్పాటు చేసిన చేతి పంపులు కొన్ని నెలలుగా నిరుపయోగంగా ఉన్నాయి. తాగునీటి అవసరాలకు మున్సిపల్ నల్లా ద్వారా నీరు సరఫరా అవుతున్నా అత్యవసరంగా వాడకానికి నీరు కావాలంటే ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రధానంగా గంగారం, కొత్తగడి, ఆలంపల్లి, వెంకటేశ్వర్‌నగర్, ఎంఐజీ కాలనీల్లోని చేతి పంపులు పనిచేయడం లేదు. చిన్న మరమ్మతులు చేయిస్తే ఇవి అందుబాటులోకి రానున్నాయి. మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



మోటారు ప్రారంభిస్తున్న సర్పంచి చంద్రశేఖర్

మైల్వార్, బషీరాబాద్: ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని బషీరాబాద్ మండలం మైల్వార్ సర్పంచి చంద్రశేఖర్, ఉప ఎంపీపీ ఖలీద్ పేర్కొన్నారు. మంత్రి మహేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు సునీతారెడ్డి సహకారంతో ఆలయాల అభివృద్ధికి నిధులు సేకరిస్తామని ఆయన తెలిపారు. శనివారం గ్రామంలోని మల్లికార్జున దేవాలయం వద్ద భక్తులకు తాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు బోరు వేయించారు.

అదనపు గదుల నిర్మాణం.. తీరనున్న ఇక్కట్లు



కొత్తగడి పాఠశాలలో వరండాల్లోనే కూర్చున్న విద్యార్థులు

వికారాబాద్ టౌన్, న్యూస్‌టుడే: విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వికారాబాద్ పట్టణ పరిధిలోని కొత్తగడి సక్సెస్ పాఠశాలలలో పది తరగతులు నిర్వహిస్తున్నారు. ఆరు నుంచి పదో తరగతి వరకు ఆంగ్లం, తెలుగు మాధ్యమాల్లో మొత్తం 446 మంది విద్యార్థులు ఉన్నారు. సరిపడ తరగతి గదులు లేకపోవడంతో వరండాల్లోనే చదువులు కొనసాగించాల్సి వస్తోంది. ఐదు తరగతులు గదుల్లో నిర్వహిస్తుండగా, మిగిలినవి వరండాల్లో కొనసాగించాల్సిన పరిస్థితి ఉంది. దీంతో వర్షాకాలం, వేసవి ప్రారంభంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. సమస్యను గుర్తించిన నాటి జిల్లా పాలనాధికారిణి దివ్య రూ. 5లక్షలు మంజూరు చేశారు. జడ్పీ ఛైర్‌పర్సన్ సునీతారెడ్డి మరో రూ.5 లక్షలు కేటాయించారు. దీంతో రెండు అదనపు తరగతులు నిర్మాణం కొనసాగుతోంది. దీంతో ఇబ్బందులు తీరనున్నట్లు తెలిపారు.



కొనసాగుతున్న అదనపు తరగతుల నిర్మాణాలు